RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 355 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఏప్రిల్, 2, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

నేడు లోక్ సభ ముందుకు

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు...

- విప్ జారీ చేసిన బిజెపి .. పార్లమెంట్‌లో బలాబలాలు..
- అధికార ఎన్డీయేకే బలం.. బిల్లు సులువుగా పాస్ అయ్యే అవకాశం..!



న్యూఢిల్లీ,ఏప్రిల్,1: పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు పాస్ అవుతుందా..? అనే చర్చ ఇప్పుడు నడుస్తోంది. అయితే, పార్లమెంట్‌లోని రెండు సభల్లో అధికార ఎన్డీయేకే బలం ఉంది. బిల్లు సులువుగా పాస్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభలో వక్ఫ్ బిల్లుకు 298 మంది ఎంపీల మద్దతు ఉంది, వ్యతిరేకంగా 233 మంది ఉన్నారు. తటస్థంగా 11 మంది ఎంపీలు ఉన్నారు. ఇక రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా 122 మంది ఎన్డీయే సభ్యుల మద్దతు ఉండగా, వ్యతిరేకంగా ఇండీ కూటమికి చెందిన 116 మంది ఎంపీలు ఉన్నారు. ఎలా చూసినా, కూడా ప్రతిపక్షాలు వాకౌట్ చేయడం తప్పితే, బిల్లును అడ్డుకునే అవకాశమే కనిపించడం లేదు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు బుధవారం లోక్‌సభ ముందుకు రాబోతోంది.

తెలంగాణలో ఐదు రోజుల పాటు

## తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు..!



ఉత్తర, పశ్చిమ తెలంగాణల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడి...!

హైదరాబాద్,ఏప్రిల్,1,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. భూఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపటి నుంచి రెండు రోజుల పాటు ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు.

హెచ్‌సీయూలో మరోసారి..

# ఉద్రిక్తత..

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి





- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం,హెచ్‌సీయూ మధ్య వివాదం
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి
- 400 ఎకరాల భూమిని కాపాడాలంటూ నిరసన
- కంచ గచ్చిబౌలిలోని భూమిని కాపాడాలంటూ విద్యార్థుల ధర్నా...


హైదరాబాద్,ఏప్రిల్,1,తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా,కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

హైదరా బాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్నితెలంగాణ బీజేపీఎంపీలు పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తారు. కేంద్ర మంత్రికిషన్ రెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశారు. ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసిన వారిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, గోడం నగేశ్ ఉన్నారు.

## హరీశ్‌రావు, కేటీఆర్ ఇళ్ల వద్ద భారీగా పోలీసుల మోహరింపు



హైదరాబాద్,ఏప్రిల్,1,తెలంగాణ పత్రిక : గచ్చిబౌలి భూముల వ్యవహారంపై వివాదం నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ఇళ్ల వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసాల వద్దకు భారీగా పో లీసులు చేరుకున్నారు. వారిని ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు.మరోవైపు హెచ్‌సీయూ వద్ద కూడా భారీగా పోలీసులు మోహరించారు. అక్కడ నిరసనకు దిగిన సీపీఎం, . సీపీఐ, బీజేవైఎం నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో చికోటి ప్రవీణ్ కూడా ఉన్నారు.



## బ్యాంకాక్ లో కూలిన 30 అంతస్తుల బిల్డింగ్

- శిథిలాల నుంచి డాక్యుమెంట్లు ఎత్తుకెళుతూ పట్టుబడిన చైనా పౌరులు
- బిల్డింగ్ నిర్మించింది చైనా కంపెనీయే.. తాజా అరెస్టులతో నాణ్యతపై సందేహాలు
- విచారణకు ఆదేశించిన ప్రధాని షినవత్ర - నాసిరకం స్టీల్ తో నిర్మాణం - పరీక్షల్లో వెల్లడి..

**న్యూఢిల్లీ,ఏప్రిల్,1:**మయన్మార్,థాయ్ లాండ్ లను ఇటీవల పెను భూకంపం వణికించిన విషయం తెలిసిందే. ఈ భూకంపం ధాటికి బ్యాంకాక్ లో నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. చుట్టుపక్కల భవనాలకు పెద్దగా నష్టం వాటిల్లకపోయినా ఈ భవనం మాత్రం శిథిలాల దిబ్బగా మారిపోయింది. ఈ భారీ టవర్ ను చైనా కంపెనీ నిర్మిస్తోంది. సదరు కంపెనీలో చైనా రైల్వే గ్రూప్‌కు వాటా ఉండడం గమ నార్హం. కాగా, బిల్డింగ్ కూలిన ప్రాంతం నుంచి డాక్యుమెంట్లు తీసుకెళుతున్న నలుగురు చైనా పౌరులను బ్యాంకాక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడానికి అవసరమైన పత్రాలు తీసుకెళుతున్నామని వారు చెబుతున్నారని తెలిపారు. అయితే, కూలిన బిల్డింగ్ ను నిర్మించింది చైనా కంపెనీ కావడంతో ఈ డాక్యుమెం ట్ల తరలింపుపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, భారీ భవనం కూలిన ఘటనపై థాయ్ లాండ్ ప్రధాని షినవత్ర స్పందించారు.

## హైదరాబాద్‌లో దారుణం..

జర్మనీ యువతిపై సామూహిక అత్యాచారం

లిఫ్ట్ ఇస్తామని బాధితురాలిని కారులోకి ఎక్కించుకున్న ముగ్గురు యువకులు

కారులో తిప్పుతూ ఒకరి తర్వాత మరొకరు అత్యాచారం

హైదరాబాద్,ఏప్రిల్,1,తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. విదేశీ యువతిపై ముగ్గురు యువకులు అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికిపాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే నిన్న రాత్రి మీర్ పేట ప్రాంతంలో జర్మనీకి చెందిన యువతి నడుచుకుంటూ వెళుతోంది. ఆమెపై కన్నేసిన ముగ్గురు యువకులు లిఫ్ట్ ఇస్తామని నమ్మించి ఆమెను మీర్ పేట మందమల్లమ్మ సెంటర్ లో కారులోకి ఎక్కించుకున్నారు. ఆ తర్వాత కారులో తిప్పుతూ ఆమెపైఒకరి తర్వాత మరొకరు అత్యాచారం చేశారు.అనంతరం ఆమెను అక్కడి నిర్మానుష్య ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. జరిగిన ఘటనపై బాధితు



రాలు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది.

## గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబంలో ఏడుగురి మృత్యువాత

పథార్ ప్రతిమా: పశ్చిమ బెంగాల్‌లో విషాదం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని పథార్ ప్రతిమా గ్రామంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పేలుడు సంభవించిన ఇంటిని కొందరు బాణసంచా తయారీ కేంద్రంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో గత రాత్రి భారీ శబ్దంతో ఇంట్లో పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. పేలుడు సంభవించిన సమయంలో ఇంట్లో 11 మంది ఉన్నారు. వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన నలుగురి ఆచూకీ గల్లంతైంది. వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ప్రమాదంలో మరికొందరు గాయపడ్డారు. సిలిండర్ పేలుడు కారణంగా మంటలు వ్యాపించినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ఢిల్లీ వెళ్లిన పీసీసీ చీఫ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక): పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, వాకిటి శ్రీహరి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకరయ్య తదితర నేతలు మంగళవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభలో చేసిన చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదించాలని బుధవారం ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నాకు సమాయత్తం అయ్యారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం జరిగే బీసీ సంఘాల మహా ధర్నాలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేల బృందం ఆది శ్రీనివాస్ బీర్ల ఐలయ్య వాకాటి శ్రీహరి ముదిరాజ్ మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రకాష్ గౌడ్ వీర్లపల్లి శంకరయ్యలు పాల్గొననున్నారు. మహాధర్నా అనంతరం కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి తెలంగాణ మంత్రుల బృందం మద్దతు తెలపనుంది.

బీజాపూర్, దంతెవాడ

## సరిహద్దులో ఎన్‌కౌంటర్

- ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు శాఖమూరి అప్పారావు భార్య మృతి
- రేణుక తలపై రూ. 20 లక్షలు, ఛత్తీస్‌గఢ్‌లో రూ. 25 లక్షల రివార్డులు
- ఎన్‌కౌంటర్ స్థలం నుంచి రైఫిల్, పేలుడు పదార్థాలు, ల్యాప్‌టాప్ స్వాధీనం



**బీజాపూర్,ఏప్రిల్,1:** ఛత్తీస్‌గఢ్‌లో నిన్న ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన మహిళామావోయిస్టు,దివంగత కేంద్రకమిటీ సభ్యుడు శాఖమూరి అప్పారావు భార్య, మావోయిస్టు పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్‌సభ్యురాలైన గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను అలి యాస్ చైతే అలియాస్ సరస్వతి అలియాస్ దమయంతి మృతి చెందింది. రేణుకపై తెలంగాణలో రూ. 20 లక్షలు, ఛత్తీస్‌గఢ్‌లో రూ.25 లక్షల రివార్డులున్నాయి. బీజాపూర్, దంతెవాడ సరిహద్దులోని ఇకేలీ బెలినార్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందుకున్న బలగాలు నిన్న కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

గుండెపోటు ముప్పును 94 శాతం తగ్గించే..

## సరికొత్త మందు..!?

అమెరికా మందుల కంపెనీలో తయారీ..!



న్యూఢిల్లీ,ఏప్రిల్,1: జన్యుపరమైన కారణాలతో గుండెపోటుకు గురయ్యే ప్రమాదాన్ని దాదాపు పూర్తిగా నివారించే సరికొత్త ఔషధాన్ని అమెరికా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. లెపాడిజిరాన్ అనే ఈ మందును టీకా రూపంలో ఏడాదికి ఒకసారి తీసుకుంటే గుండె జబ్బులు దరిచేరవని వారు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ మందు వినియోగం ఎంతవరకు సురక్షితమనే దానిపై తుది పరీక్షలు జరుగుతున్నాయని, దీనివల్ల పెద్దగా దుష్ప్రభావాలు కూడా లేవని తేలిందని వారు వివరించారు. వంశపారంపర్యంగా వచ్చే గుండె జబ్బులముప్పు ఈ ఔషధం ద్వారా 94 శాతం తగ్గుతుందని, అదేవిధంగా పక్షవాతం ముప్పు కూడా గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ మల్టీనేషనల్ ఫార్మా కంపెనీ ఎలి లిల్లీ ఈ మందును తయారు చేస్తోంది. త్వరలోనే దీనిని మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఇటీవల షికాగో యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో లెపాడిజిరాన్ ఔషధం పనితీరును శాస్త్రవేత్తలు వివరించారు. ఈ పరిశోధనకు సంబంధించిన వివరాలు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ లో ప్రచురితమయ్యాయి.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





చేర్యాల, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియాం పథకాన్ని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అనుముల రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటికొండ రాములు, జంబుల వెంకట్ రెడ్డి, వెలుగల రఘువీర్ రెడ్డి, రణం శ్రీకాంత్ , శిగుళ్ల బాలరాజు,మెంటే ఉపేందర్ ,తోళ్ల వేణు, ప్రారంభించారు. పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



చేర్యాల ,ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక):చేర్యాల మండలం రాంపురం గ్రామంలో జనగామ డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన %దీ.=.వా%. నాయకులు ,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపినారు. చేరికలోభాగంగా దొడ్డి వెంకటేష్ ,బండారి కనకయ్య, బండ రాజు, తదితరులు పార్టీలో చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, రాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి, మండల నాయకులు రంగు శంకర్ గౌడ్, శవాల రాజయ్య ,మార్కెట్ డైరెక్టర్ కనకయ్య ,చేర్యాల మండల యూత్ అధ్యక్షులు భూమని బాలరాజు, వెంకటేష్, రాజు, సురేష్ ,కొమరయ్య,శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీచక్ర అకార దేవలయ పనులు పరిశీలించిన ఎమెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్, 01తెలంగాణ పత్రిక :సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాది గ్రామ శివారులో గల శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ చక్ర అకార దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించిన పటాన్ చెరువు ఎమెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు శ్రీ మహేశ్వర సిద్ధాంతి గారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జిఎంఆర్ దేవాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఎమెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పురాతన పద్ధతులతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం.. సన్న బియ్యం పంపిణీ..

### - గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరప్రసాదమని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రజలకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం గజ్వేల్ పట్టణంలోని క్యాసారం రెండో వార్డులో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగంగౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు శంకరయ్య, పాపిరెడ్డి, మద్దూరి శేఖర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## తెల్ల రేషన్ కార్డు ఉన్న

# ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ





రాయికోడ్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 01 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించుకుందని రాయికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప దేవాలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ అన్నారు మండలంలోని పేదలకు ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ మండలలో చౌక ధరల దుకాణాల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సన్నబియ పథకం ప్రారంభించారు. పేదవాళ్లు, ధనికులు తినే సన్నబియ్యాన్ని ప్రభుత్వం పేదవాళ్లకు పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఈ నెల నుంచే సన్న బియ్యం పథకం లో భాగంగా సన్నబియ్యాన్ని తీసుకోవాలని ఆయన కోరారు. రాయికోడ్ లో పంపిణీ చేసిన అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల కోసం పనిచేయలేదని అన్నారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప దేవాలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ (సతీష్ )నాయకులు వెంకట్ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు గౌడ్ జ్ఞానేశ్వర్ మైనార్టీ సోదరులు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# హైనా దాడి - లేగ దూడల మృతి ...

### వారం రోజుల వ్యవధిలో రెండో సారి భయాందోళనల్లో రైతులు

నంగునూరు, ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామ శివారులో హైనా దాడిలో రెండు లేగ దూడలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రైతు బొంగు మల్లేశం తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు లేగ దూడలను కట్టేసి వెళ్ళాడు. రాత్రి సమయంలో హైనా లేగ దూడలపై దాడి చేసింది. మంగళవారం ఉదయం మల్లేశం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా లేగ దూడలు మృతి చెంది ఉన్నాయి. లేగ దూడల శరీరంపై గాయాలు అయ్యాయి వీటిని పరిశీలించగా హైనా దాడి చేసినట్లు గుర్తించి వెంటనే గ్రామస్థుల ద్వారా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకు న్నారు. కిందట ఇదే గ్రామంలో బొంగు కనకయ్య అనే రైతు వ్యవసాయ వద్ద ఒక లేగదూడపై హైనా దాడి చేసి చంపి వేసింది. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు హైనా దాడి చేసి లేక దూడలు చంపివేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బావుల వద్ద లేగ దూడలపై వరుస దాడులు చేసి చంపి వేస్తున్న హైనాను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.



## సన్నబియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు

కొండపాక, ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ గ్రామపంచాయతీ లో మంగళ వారం తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ,ప్రతి ఒక కుటుంబానికి ఉచిత విద్యుత్తు,ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా, సన్నబియ్యం,తెల్ల రేషన్ కార్డులు, పేద కుటుంబాలు బాగుపడాలని వారికి విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని ధైర్యం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయలు మాఫీ విడుతల వారీగా కాకుండా ఒకే ఒకేసారిగా రుణమాఫీ చేసి వారికి మళ్ళీ రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్ని సంవత్సరాలు ఉన్నత చదువులు చదువుకునే నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు డీఎస్సీ వేసి వారికి న్యాయం చేయగలిగారన్నారు. త్వరలో ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇల్లులు కూడా అందించి ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి రాష్ట్రంలో అప్పుల్లో కురుకుపోయి,ఇంకా మున్ముందు



రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలు ఆశ్చర్యం అయ్యే విధంగా ప్రతి పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు ఆయన పట్టువీడని విక్రమార్కుడు అని వాసవి లింగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్,గ్రామ మాజీ సర్పంచి ఆరేపల్లి మహాదేవ్ గౌడ్,కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్ మాదిగ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంజా చిరంజీవి,కోఆపరేట్ డైరెక్టర్ బూరుగుల సురేందర్ రావు, ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్,బాకీ రాజశేఖర్, జికూరి యాదగిరి,దయ్యాల యాదగిరి,దుద్దెడ గ్రామ కార్యదర్శి చక్రపాణి, రేషన్ డీలర్ బుస జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ తెలంగాణ కంప్యూటర్ ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేత ..

మెదక్ జిల్లా ప్రతినిధి,, ఏప్రిల్ 1,,, (తెలంగాణ పత్రిక):: మెదక్ జిల్లా చిలిపిచెడు మండలంలోజరిగినటువంటి కార్యక్రమంలో భాగంగా చండూరు గ్రామంలో ఆరు నెలల క్రిందట కుట్టు మిషన్ మరియు మగ్గం వర్క్ నేర్పించారు టి సి ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మహేష్ మరియు ఇన్స్ట్రక్టర్ మానసఈ కార్యక్రమాన్ని నిర్వహించారు చండూరు గ్రామానికి చెందిన 30 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మగ్గం మరియు కుట్టు మిషన్ మహిళలకు నేర్పించారు. సోమవారం ఉదయం 27 మందికి సర్టిఫికెట్లుమహిళలకు టీసీఈఎస్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కుట్టు మిషన్ కు సంబంధించిన మరియు మగ్గం కు సంబంధించిన పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో



మహేష్ ఇన్స్ట్రక్టర్ మానస సహాయకుడు లక్ష్మణ్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడి

# యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు



### -గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక):ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడవద్దని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి అన్నారు.వర్గల్ మండలం మైలారం గ్రామంలో కనువిప్పు కార్యక్రమంలో పాల్గొని,ఆయన మాట్లాడారు.ఆశ, భయం అనే పేరుతో సైబర్ నేరస్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని,బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు,అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని,ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దన్నారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని,ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగములో ల్ ముంచవద్దన్నారు.స్కూల్,కాలేజీకి %శ్రీ%వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసి బాధ్యత తల్లిదండ్రులదన్నారు.మూఢనమ్ కాలు,రోడ్డు ప్రమాదాలు,గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు,సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు,తిరుమల,తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్,కనకయ్య, బిక్షపతి,నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్..



మెదక్ జిల్లా ప్రతినిధి.. ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక)::మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని కట్టెల నాగమణి అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒకలక్ష రూపాయల ఎల్వోసీ పత్రాన్ని భాదిత కుటుంబ సభ్యులకు హైద్రాబాద్ మాదాపూర్ ఆమె నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు వారికి ఎటువంటి అనారోగ్యం కలిగినా వైద్యం చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని అన్నారు...ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



సదాశివపేట, ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక ) ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, పిల్లోడి విశ్వనాథం, గుండు రవికుమార్, కోవూరు శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిరు, శరత్, బిట్ల ప్రేమ్ కుమార్, క్రాంతి కుమార్, తుకారం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి శివపార్వతుల 40 వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైన శ్రీ వెంకటేశ్వర దేవాలయం



వెల్దుర్తి మండలం ఏప్రిల్ 01తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి, శివపార్వతుల దేవాలయం 40వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం నిర్వహిస్తామని ఆలయ పూజారి గిరీశ్వర శర్మ తెలిపారు. ఉదయం గణపతి పూజ, పుణ్యా వచనం, అక్కడ దీపారాధన, దేవతామూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు సుదర్శన హెూమం , వెంకటేశ్వర స్వామికి కళ్యాణ మహెూత్సవం, శివ పార్వతుల కళ్యాణమ హెూత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కొమిశెట్టి కృష్ణమూర్తి గుప్తా, సురేష్ గుప్తా, కొమిటి శెట్టి నరేందర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాకులు జగ్గ అశోక్ గౌడ్, పొన్నం రవీందర్ గౌడ్, జగ్గ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గడ్డమీది శ్రీనివాస్

తెలంగాణ పత్రిక/కొల్చారం/పోతంశెట్టిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మంగళవారం రోజు పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా గడ్డం మీది శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బోలో స్వామి కోశాధికారి గుండు శ్రీహరి కార్యదర్శి రాగి కిష్టయ్య సలహాదారులు గడ్డమీది రాములు ఏకగ్రీవ ముదిరాజ్ సంఘం నాయకులు వీరిని ఎన్నుకున్నారు అలాగే డైరెక్టర్లు బోల రాజు పులబోయిన స్వామి సదల ఎల్లం సురేష్ లక్ష్మ సదల శ్రవణ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందంటూ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సింలు గాండ్ల యాదగిరి గడ్డమీది రాజు బోల పెంటయ్య బోల కిష్టయ్య చిన్న పోచయ్య మహేష్ నర్సింలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## సంపాదకీయం

### విదేశీ దిగుమతులు నష్టాల్లో కోకో రైతులు

మన రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కోకో తోటల సాగు ఉంది. ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో కోకో అంతర పంటగా ఉంది. మన దేశ అవసరాలకు తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తి లేదు. 80 శాతం కోకో ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం. కోకో ను చాక్లెట్లు, కేకులు, వివిధ ఆహార పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్నారు.కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ ధర మరింత తగ్గిస్తామని కంపెనీలు రైతులను బెదిరిస్తున్నాయి. అన్‌సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240కు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ కొనుగోలు కూడా నామ మాత్రమే. అక్కడక్కడ కొనుగోలు చేసినా చాలా తక్కువ ధర ఇస్తున్నాయి. రైతులు గత్యంతరం లేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల ఎరువులు, పురుగు మందులు ధరలు పెరిగాయి. కోకో గింజల ధర పెరిగిన తర్వాత కౌలు రేట్లు పెరిగాయి. ప్రస్తుతం ఎకరా కోకో తోటలకు రూ. లక్ష నుండి రూ.లక్ష 50 వేల వరకు కౌలు ఉంది. ఎకరాకు ఎరువులు, పురుగు మందులు, కూలీ ఖర్చులు రూ. 60 వేల వరకు ఖర్చు అవుతున్నాయి. కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం తగినంతగా జోక్యం చేసుకోకపోతే కోకో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతారు.ఎగుమతులు దిగుమతులు విధానం వలన కోకో రైతులు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వైపు నుండి తగిన జోక్యం లేదు. విదేశీ కోకో గింజల దిగుమతుల నిలుపుదలకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా దేశీయంగా రైతు నష్టపోవాల్సి వస్తోంది. ధర గురించి అడిగితే అధికారులు సప్లై–డిమాండ్ సూత్రం చెబుతున్నారు. 80 శాతం కోకోను దిగుమతి చేసుకుంటున్న మనదేశంలో సప్లై ఉన్నట్లా లేనట్లా? డిమాండ్ ఉన్నది గానీ సప్లై లేదు. మరి ఈ పరిస్థితుల్లో కోకో రైతుకు మెరుగైన ధర రావాల్సిన అవసరం ఉంది. ఎందుకు రావడం లేదో సమాధానం లేదు. మన రాష్ట్రంలో మోండలీజ్ (క్యాడ్బరీ) ప్రధాన కొనుగోలు కంపెనీగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి. గత సంవత్సరం కంపెనీలు పోటీ పడి అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కిలో గింజలను రూ.1040 వరకు కొనుగోలు చేశారు. గత సంవత్సరం రైతుకు కిలో కోకో గింజలకు సరాసరి ధర రూ.749 వచ్చింది. రాష్ట్రంలో 1992 నుండి కోకో తోటల సాగు ఉన్నా ఈ విధంగా ధర వచ్చిన సందర్భాలు లేవు. ఎన్నో కష్టనష్టాలకోర్చి రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ సంవత్సరం కంపెనీలు సిండికేట్‌గా మారి అంతర్జాతీయ ధర ఇవ్వడం లేదు. పైగా అన్‌సీజన్ (వర్షాకాలపు) గింజలు కొనుగోలు చేయడం లేదు. సీజన్ కోకో గింజలు ధర రోజురోజుకీ తగ్గించి వేస్తున్నారు. కంపెనీలు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది. కంపెనీలను ఏమీ చేయలేం అన్నట్లుగా ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతున్నారు.కంపెనీలు రైతులను ఇబ్బందులు పెట్టే ధోరణితోనే ఉన్నాయి. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదు. కంపెనీలు మాత్రం అన్‌సీజన్ గింజలు కొనలేమని, నాణ్యత లేదని బుకాయిస్తూ రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయి. అధికారులు, ప్రభుత్వం కూడా కంపెనీలు కొనాలని గట్టిగా చెప్పే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ చెప్పినా కంపెనీలు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇంతక ముందు లేని గ్రేడింగ్ విధానాన్ని ముందుకు తీసుకువచ్చారు. నాణ్యతా ప్రమాణాలు గురించి మాట్లాడుతున్నారు. కంపెనీలు కొత్త గింజలు కొంటామని పాత గింజలు కొనలేమని చెప్పడం అన్యాయం. కొత్త గింజలు రూ.650 నుండి రూ.600కు ఇప్పుడు రూ.550కు, రూ.500కు ధర తగ్గించారు. ఈ ధర మరింత తగ్గిస్తామని కంపెనీలు రైతులను బెదిరిస్తున్నాయి. అన్‌సీజన్ గింజలను రూ.200 నుండి రూ.240కు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ కొనుగోలు కూడా నామ మాత్రమే. అక్కడక్కడ కొనుగోలు చేసినా చాలా తక్కువ ధర ఇస్తున్నాయి. రైతులు గత్యంతరం లేక అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఇటీవల ఎరువులు, పురుగు మందులు ధరలు పెరిగాయి. కోకో గింజల ధర పెరిగిన తర్వాత కౌలు రేట్లు పెరిగాయి. ప్రస్తుతం ఎకరా కోకో తోటలకు రూ. లక్ష నుండి రూ.లక్ష 50 వేల వరకు కౌలు ఉంది. ఎకరాకు ఎరువులు, పురుగు మందులు, కూలీ ఖర్చులు రూ. 60 వేల వరకు ఖర్చు అవుతున్నాయి. కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం తగినంతగా జోక్యం చేసుకోకపోతే కోకో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతారు.ఎగుమతులు దిగుమతులు విధానం వలన కోకో రైతులు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వైపు నుండి తగిన జోక్యం లేదు. విదేశీ కోకో గింజల దిగుమతుల నిలుపుదలకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా దేశీయంగా రైతు నష్టపోవాల్సి వస్తోంది. ధర గురించి అడిగితే అధికారులు సప్లై–డిమాండ్ సూత్రం చెబుతున్నారు. 80 శాతం కోకోను దిగుమతి చేసుకుంటున్న మనదేశంలో సప్లై ఉన్నట్లా లేనట్లా? డిమాండ్ ఉన్నది గానీ సప్లై లేదు. మరి ఈ పరిస్థితుల్లో కోకో రైతుకు మెరుగైన ధర రావాల్సిన అవసరం ఉంది. ఎందుకు రావడం లేదో సమాధానం లేదు. గత సంవత్సరం ఘనాలో పంట దెబ్బతిని దిగుబడులు లేవు కాబట్టి అంతర్జాతీయంగా కోకోకు డిమాండ్ పెరిగింది. ఈ సంవత్సరం ఆఫ్రికన్ దేశాల్లో దిగుబడులు పెరిగాయి కాబట్టి ధర తగ్గిందని చెప్తున్నారు. అయినా ప్రస్తుతం కిలో కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర రూ.700 వరకు ఉంది. ఈ ధర రైతుకు రావడం లేదు. పైగా కంపెనీలు రైతుల నుండి గింజలు కొనుగోలు చేయడం లేదు. తమ దగ్గరున్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయకపోతే కోకో రైతులు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. ఇప్పటికే రైతుల ఆత్మహత్యలలో మన రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో ఉంది. కోకో రైతులను ఈ సంక్షోభం నుండి బయటపడేలా ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టకపోతే కోకో గింజల కొనుగోలు సమస్య మరింత తీవ్రమవుతుంది. సీజన్ గింజలు రైతు చేతికి వస్తున్నాయి. రైతు వద్ద మరింత నిల్వలు పెరిగితే కంపెనీలు కొనుగోలు చేయకపోతే మరింత నష్టపోతారు.ధరల స్థిరీకరణ నిధి పథకం గురించి ప్రభుత్వాలు గొప్పగా చెబుతున్నాయి. ఆచరణలో అమలు లేదు. ప్రస్తుతం కంపెనీలు ఇస్తున్న ధర వల్ల రైతులు నష్టపోతున్నారు కాబట్టి వ్యత్యాసపు ధరను ప్రభుత్వాలు చెల్లించాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత. విదేశీ కోకో గింజల దిగుమతుల నిలుపుదలకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి. రాష్ట్రంలో ఎక్కడా కోకో ప్రాసెసింగ్ యూనిట్లు లేవు. వీటిని ఏర్పాటుచేసి రైతుకు మంచి ధర వచ్చేలా ప్రభుత్వాలు శాశ్వత చర్యలు చేపట్టాలి.రాష్ట్రంలో కొబ్బరి పంటలోనే కాకుండా ఆయిల్ పామ్ అంతర పంటగా కోకోని అభివృద్ధి చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న కోకో పంట సాగు విస్తీర్ణం పెంచడమే కాకుండా మంచి దిగుబడి, ధర వచ్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

# నిరుపేద కుటుంబం... "డాక్టరేటు పట్టా"..!

## నిరుపేద కుటుంబం నేపథ్యం...ఆర్థిక విశ్లేషణపై ఆధిపత్యం...

### - సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలపై ఆర్థిక విశ్లేషణకు డాక్టరేటు పట్టా.

### - తల్లిదండ్రుల శ్రమను పూర్తి చేసుకుని.. చదువును ఇష్టంగా మార్చుకున్న యువకుడు



చదువుకు పేదరికం అడ్డంకి కాదు.. సంకల్పానికి చిత్తశుద్ధి తోడైతే అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత స్థానానికి ఎదగవచ్చు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి పరశు రాములు దీనికి నిదర్శనం. తనను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తు చేసుకుంటూ పరశురాములు చదువును ఇష్టంగా మార్చుకున్నాడు. సంకల్పం ఉంటే ఉన్నత స్థానానికి ఎదగడం సులభమని నిరూపించాడు. కష్టాలకు ఎదురీదిహా చదువుకుని, రెండు బ్యాచిలర్ డిగ్రీలను రెండు పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను పొందాడు. రెండు ఉద్యోగాలకు అర్హత సాధించాడు. దీనిలో తనకి ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిలో చేరి, ఉద్యోగం చేస్తూనే తాజాగా అర్థశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని అందుకున్నాడు.

**ప్రభుత్వ హాస్టల్ లో చదివి..**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి లక్ష్మి, కనకయ్యలది నిరుపేద కూలీ కుటుంబం. వ్యవసాయ కూలీలు అయిన ఈ దంపతులు తమకున్న రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ మిగతా సమయంలో కూలీ పనికి వెళుతుంటారు. వీరికి ఐదుగురు సంతానం. వీరి మూడో కుమారుడైన దేవులపల్లి పరశురాములు. ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నప్పుడు ఉపాధ్యాయుల సహాయంతో పరశు రాములును స్వగ్రామమైన నంగునూరులోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతి గృహంలో చేరారు. పరశురాములు అక్కడే ఉంటూ 2004లో పదవ తరగతి పూర్తి చేశారు. నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004 – 06లో ఇంటర్మీడియట్ చదివారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2006– 09లో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ వరకు సిద్దిపేటలోని ప్రభుత్వ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్(ఎస్ ఎం హెచ్) లో ఉండి చదువుకున్నారు.

**ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరి..**

ఉన్నత చదువుల కొరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ ఎకనామిక్స్ ఎంట్రెన్స్ రాసి 2009లో రాష్ట్రస్థాయిలో 13వ ర్యాంకు సాధించారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ.(ఆర్థిక శాస్త్రం)లో చేరారు. ఎమ్మే మొదటి సంవత్సరం పరీక్షలు 2010లో రాశారు. అదే సంవత్సరం జరిగిన బీ.ఈడీ ప్రవేశ పరీక్షలో ర్యాంక్ రావడంతో బీ.ఈడీ చదివారు. 2011లో బీ.ఈడీ పూర్తి చేశారు. తిరిగి ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో ఎమ్మే రెండో సంవత్సరంలో చేరి 2012లో ఎం.ఏ. (ఆర్థిక శాస్త్రం) పూర్తి చేశారు. వెంటనే 2013లో డిగ్రీ కళాశాల ఉపన్యాస కుల ఎంపికలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వేతన స్కేల్ కోసం నిర్వహించే రాష్ట్ర అర్హత పరీక్ష(సెట్)లో అర్హత సాధించారు. అదే సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎం.ఏ.(చరిత్ర) ప్రవేశ పరీక్షలో 33 వ ర్యాంక్ సాధించారు.ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల లోఎం.ఏ.(చరిత్ర) చదివి 2015లో ఉత్తీర్ణులయ్యారు. తర్వాత న్యాయవిద్య ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎల్.ఎల్.బి.లో చేరి న్యాయ విద్యను అభ్యసిస్తూ పీహెచ్. డి. ప్రవేశ పరీక్ష రాశారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో న్యాయవిద్యను మొదటి సంవత్సరంతో మధ్యలో ఆపి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోపీ హెచ్.డి లో చేరారు.

**పోటీ పరీక్షల్లోనెగ్గి.. ఉద్యోగం సాధించి...**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డైసీ ఆధ్వర్యంలో అర్థశాస్త్రంలో పీహెచ్.డిచదువుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యారు. గ్రామపం చాయతీ కార్యదర్శులు నియామకం కోసం నిర్వహించిన పోటీ పరీక్షలో 90 మార్కులు సాధించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి కొలువు దక్కించుకున్నారు. అదే సమయంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టీఆర్టీ) రాశాడు. టీఆర్టి ఫలితా ల్లో స్కూల్ అసిస్టెంట్(సాంఘిక శాస్త్రం)గా ఎంపికయ్యారు.పరశు రాములు ప్రస్తుతం సిద్దిపేట జిల్లా, ములుగు మండలంలోని సింగన్న గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం)గా విధులు నిర్వహిస్తున్నాడు.



**పరిశోధన పూర్తిచేసి..**

ఒకవైపు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డైసీ ఆధ్వర్యంలో అర్థశాస్త్రంలో పీహెచ్.డిలో భాగంగా అన్ ఎకనామిక్ అనాలసిస్ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఇ(మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) ఇన్ తెలంగాణ స్టేట్(తెలంగాణ రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఆర్థిక విశ్లేషణ) అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధన అనంతరం పరశురాములు సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్.డి అవార్డును ప్రకటించింది. త్వరలో జరిగే విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్.డి పట్టాను అందుకోనున్నారు. ఈసందర్భంగా పరశురాములు మాట్లాడుతూ చిత్తశుద్ధితో కృషి చేస్తే ఏదైనా సాధ్యమేనని తన లక్ష్యం గ్రూప్ – 1, సివిల్స్ సాధించడమే తన ముందున్న లక్ష్యం అని అన్నారు. అమ్మానాన్న రెక్కల కష్టమే తన విజయమని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు.

(కత్తుల లక్ష్మారెడ్డి) – సిద్దన్నపేట, నంగునూరు మండలం, సిద్దిపేట జిల్లా

## ఘనంగా అత్తెల్లి లక్ష్మయ్య పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య సీనియర్ నాయకులు, గజ్వేల్ మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సీ సంతోష్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి మంగళవారం నాడు పులిహోర పంపిణీ కార్యక్రమం హనుమాన్ భక్త బృందం నోముల మహేందర్ ఆధ్వర్యంలో దాతల సహకారం తో నిర్విరామంగా కొనసాగడం అభినందనీయమని, ఈ రోజు అత్తెల్లి లక్ష్మయ్య పద్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పులిహోర పంపిణీ కార్యమానికి సహరించిన ప్రతి ఒక్కరికీ దేవి దేవుళ్ళ అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, అత్తెల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శేఖర్, అయిత సత్యనారాయణ, గంగిశెట్టి వెంకటేశం, ఉత్తునూరి సంపత్, కొమరవెల్లి ప్రవీణ్, సిరిపురం సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, బాలేష్, వెంకటేష్, ఉమేష్, లక్ష్మణ్, విష్ణు, ఆర్యవైశ్య నాయకులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, అత్తెల్లి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆరూరు గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది



సదాశివపేట,ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక) ఈ సందర్భంగా నిర్మల జగ్గా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, తాసిల్దార్ సరస్వతి, ఉప తాసిల్దార్ వీరేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్ మండల అధ్యక్షులు సిద్ధన్న, తాజా మాజీ సర్పంచ్ మధు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - సన్నబియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



చిన్నకోడూరు, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేదలపై చిత్తశుద్ధితో ప్రతి పేద వాడు పేదవాడిగానే మరణించద్దని, ప్రతి పేదవాడి కనీస అవసరమైన తినే తిండి విషయంలో పేద వాడి కలగా మిగిలిపోయిన సన్నబియ్యం తినాలనే కోరిక దశాబ్దాల కళ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ రేషన్ షాప్ లో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీకృష్ణ, చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆదేశాలమేరకు చిన్నకోడూరు మండలం నాయకులు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంధబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉ డుత ప్రశాంత్, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, గొట్టపర్తి చంద్, మేడిపల్లి శ్రీకాంత్, అనిల్, ఇరుమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక):సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని, తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలుస్తారని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రజలకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఆరవ వార్డులో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు మామిడి కృష్ణ స్వామి, సయ్యద్ బాబా, బుచ్చిరెడ్డి, రాజలింగంగౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు శంకరయ్య, పాపిరెడ్డి, మద్దూరి శేఖర్, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పట్ల

### మెదక్ జిల్లా అధికారుల నిర్లక్ష్యం-వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహం

వెల్దుర్తి మండలం ఏప్రిల్ 01తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పట్ల మెదక్ జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రమంతా ఏప్రిల్ ఒకటో తేదీన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ మెదక్ జిల్లాలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేడు బియ్యం పంపిణీ జరగడంలేదని, అధికారులు రేషన్ బియ్యం పంపిణీ రేపటికి వాయిదా వేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్ మాన్ కార్యదర్శి తలారి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, వెల్దుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్, సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్, సుదర్శన్, సింహం, గణేష్, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులా.? సిపిఎం

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 1: హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మడంపై ప్రశ్నిస్తే అరెస్టులేంటని సిపిఎం కన్నెర్ర చేసింది.రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి వెళుతున్న తమను స్థానిక పోలీసులు ముందస్తుగా మంగళవారం అరెస్టు చేయడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదుల, సీనియర్ నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో అణచివేతలు ఉండవంటూ అరెస్టులు చేయడం తగదన్నారు. ప్రభుత్వ భూములను గత పాలకుల తరహాలోనే ప్రస్తుత ప్రభుత్వం అమ్మకానికి ప్రయత్నించడం దారుణమన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు.....!

### -ఎన్ సి సి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిస్టర్ అనంతోజు రక్షిత



పాలకుర్తి,ఏప్రిల్01 (తెలంగాణ పత్రిక):ప్రవీణ్ పగడాలని ప్రీ ప్లాన్ గా హత్య చేసి ఆక్సిడెంట్ గా చిత్రీకరిస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తూ ఉన్నాం. మంచి ఇంటలెక్చువల్ పర్సన్ ని తత్వ జ్ఞాని ప్రజాస్వామిక వాది అన్ని మత గ్రంథాలలో చక్కని ప్రావీణ్యం కలిగిన వ్యక్తి క్రైస్తవ సమాజానికి ఒక బలమైన టువంటి ఆయుధం. మతోన్మాదుల చేతుల్లో హత్యకు గావించబడిన ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ సమాజానికి ఎంతో తీరని లోటు. మతోన్మాద శక్తులను విద్రోహశక్తులను వారి ఆగడాలను అరికట్టుటకు తెలంగాణ ఆంధ్ర ప్రభుత్వాలు కఠినమైనటువంటి చట్టాలను తీసుకొని రావాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో యు ఈ పి ఎఫ్ పాస్టర్ ఎం. జాన్ పాల్ మరియు పాస్టర్ పి. ప్రభాకర్, పాస్టర్ యాకోబ్ ఇశ్రాయేల్ జి. మత్తయి పాస్టర్ లాజరస్ పాస్టర్ ఆశీర్వాదం మహేష్ మమత పాల్ బన్నీ యవనస్తులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాజకీయ నీబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి**
**-మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు**
**-పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి**

నర్సంపేట (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు పొగాకు వెంకన్న కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నలుగురు పేర్లను అధిష్టానం ఖరారు చేసినట్లు ఇంకో ఇద్దరి పేర్లను ఖరారు చెయబోతున్నట్లు తెలిసింది ఆ ఇద్దరిలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి అవకాశం కల్పించాలని. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేస్తున్నాను. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ మెంబర్గా పదవులు చేపట్టి నిబద్ధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి .కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలా నిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో కిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు

2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి అని కొనియాడారు. 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు

2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి



45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపో గా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి న కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టా నం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలి..

## దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది

### -పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం -భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,1 (తెలంగాణ పత్రిక): దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పని చేస్తుందని, ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రేషన్ షాప్-1 నందు ఏర్పాటుచేసిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నిరుపేద కుటుంబానికి ఉగాది రోజు నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ..సంవత్సరంన్నర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. గతంలో రేషన్ బియ్యం మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని సన్నబియ్యం పంపిణీతో శాశ్వతంగా నిర్మూలించామన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ 63 మంది లబ్ధిదారులకు



రూ.17,63,500 చెక్కులను పంపిణీ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని డబ్బులు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు, తక్కల్లపల్లి రాజు, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే సంక్షేమ పథకాలు

### -సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పాలకుర్తి ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని తెలిపారు.. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు.అనంతరం, ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడిఎస్యు నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**- రేవంత్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నాడు. హామీలు తుంగలో తొక్కి భూములు హరిస్తున్న అరాచక పాలన.- రేవంత్ రెడ్డి పాలన అనిచివేత అక్రమ అరెస్టులు విద్యార్థులపై దాడులు...- ఎన్నికల హామీలను మరిచిపోయిన రేవంత్ రెడ్డి. ఇప్పుడు విద్యార్థుల భూముల మీద దండయాత్ర... - పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**




డోర్నకల్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జిని, క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా నిలిచిన పిడిఎఫ్ రాష్ట్ర కార్యవర్గమును అదేవిధంగా, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి సాంబ అన్న ను ఇల్లందులో రాత్రిపూట తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యమని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుంది. ఇది ముమ్మాటికి అప్రజాస్వామ్యమైన చర్య. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుంది. దీని మూలం గా భవిష్యత్ లో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీని ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధం లేని పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి క్యాంపస్ భూముల సంరక్షణకై శాంతియుతంగా జెసిబి లను అడ్డుకుంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జిని ప్రయోగించారు ,హాస్టల్ గదిల్లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ,విద్యార్థులతో దుర్భాషలాడుతూ అత్యంత పాషవికంగా నెట్టుకుంటూ భయానక వాతావరణాన్ని సృష్టించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులందరినీ తక్షణమే విడుదల చేయాలని,తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా మరియు యూనివర్సిటీలో మోహరించిన పోలీసు బలగాలను వెనక్కి పంపాలని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములను వెంటనే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రకాష్, భాస్కర్, మహేందర్, సిద్దు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

### -అబ్బాయి పాలెం లో మగ్గాలను పరిశీలినలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

డోర్నకల్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక) చేనేత కార్మికులను ఆదుకోని వారికి ఆర్థిక సాయం అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో దుస్స బాబు తయారు చేస్తున్న నేత బట్టలను, చేనేత మగ్గాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ చేతివృత్తులు పడిపోవడంతో చేనేత కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి, సూరతు, భీమండి ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని తెలిపారు. మండలంలోని గుండెపుడి, అబ్బాయిపాలెం, బావోజి గూడెం, తదితర ప్రాంతాలలో ఉన్నారని వివరించారు. కులవృత్తిని కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రభుత్వాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, వయోపరిమితి చెందిన వారికి వృధా పెన్షన్స్ అందించాలన్నారు. మగ్గాలున్న రాజీవ్ యువ వికాస



పథకంలో వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, బాణాల రాజన్న,అబ్బాయి పాలెం శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు జిన్నా లచ్చయ్య, నందిపాటి వెంకన్న, తాదూరి వీరింకులు, ఎర్ర వెంకన్న, తదితరులు ఉన్నారు.

## సిఎం తో సహా పేదలకు ఒకే భోజనం.. అందుకే సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం..

### ఎమ్మెల్యే మురళి నాయక్.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 1: ముఖ్యమంత్రితో సహా పేదలందరూ ఒకే రకం భోజనం చేయడానికే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని ఆలేరులో ఎమ్మెల్యే మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఏ ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు పంపిణీ చేయలేదని ఆహార భద్రత వ్యవస్థను చక్కదిద్ది పేదలు కడుపునిండా అన్నం తినడానికి సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టామ న్నారు.దీంతో రేషన్ బియ్యం దందా కు స్వస్తి పలికినట్లయి పేదలకు మేలు చేకూరుతుందన్నారు.కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి పట్టణ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు,డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు మల్లేశం,నరేందర్ డిసిసి,మండల నాయకులు సత్యపాల్ రెడ్డి,ప్రభాకర్ గౌడ్ బాలాజీ నాయక్ వెంకటేష్ నాగరాజు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

### భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో.. జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

డోర్నకల్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక) లేబర్ కార్డులు ఉన్న కార్మికులు ఐదు సంవత్సరాల కాలపరిమితి అయిపోతున్న సందర్భంగా వారం రోజుల ముందు ప్రతి కార్మికుడు రెన్యువల్స్ చేయించుకోవాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం కామెండ్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. కార్డుల కాలపరిమితి అయిపోయిన 11 లక్షల కార్డులు రెన్యువల్స్ ఆగిపోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ కార్డులన్నిటిని రెన్యువల్స్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చిన నిధులను కార్మికులకే ఖర్చు పెట్టాలని, కార్డులను రెన్యువల్ చేయకుండా ప్రభుత్వం మభ్యపెడుతుందని అట్టి నిధులను వేరే శాఖకు తరలించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల కార్డులు అన్ని రెన్యువల్ చేసి ఆదుకోవాలని కోరారు.



## - కొత్తపల్లిగోరి, కనిపర్తి గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్ ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,1 (తెలంగాణ పత్రిక) ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు లిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులితెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు రేగొండ మండలంలోని కనిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 13 మంది



కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.13,01,508 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం కనిపర్తి గ్రామంలో రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఎమ్మెల్యే స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## పాస్టర్ ప్రవీణ్ మృతికి కారణమైన

# దోషులను వెంటనే శిక్షించాలి

### -జిల్లా క్రిస్టియన్ అసోసియేషన్

### ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ, కొవ్వొత్తులతో నివాళి..









క్రైస్తవ పోరాట యోధుడు, సువార్తికులు, దైవజనులు పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి సంతాపంగా మంగళవారం జగిత్యాల జిల్లా క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి తహసీల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్దకు శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొతులతో నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా క్రైస్తవులు అందరూ భారతీయులేనని, క్రైస్తవులపై దాడులు ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేవుని సేవకులు, అపొస్తలులు, క్రైస్తవ పోరాట యోధుడు పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి యావత్ క్రైస్తవ ప్రపంచానికి తీరని లోటని, అది సాధారణ మరణం కాదని, వారి మృతి పలు అనుమానాలకు తావిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణను వేగవంతం చేసి దోషులను త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి క్రైస్తవులపై దాడులు చేస్తున్న మతోన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇక ముందు ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని ఈ సందర్బంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్





కుమార్ సతీమణి కాంత కుమారి, వివిధ మండలాల అసోసియేషన్ పాస్టర్స్ మహేష్, శ్రీనివాస్, శాంతి కుమార్, సమూయేలు, దేవయ్య, దులూరి ప్రసాద్, నిగ హనోక్, గిద్యోను, చంద్రనీలయ్య, తిమోతి జయశీలమ్మ, రాజ్ కుమార్, క్రిస్టియన్ యూత్ నాయకులు పవన్, ప్రవీణ్, ఆదిత్య, సురేష్, చార్లెస్, యిర్మీయా, వివిధ సంఘాల పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు..

# రేణుకకు "రెడ్ ఫ్లాగ్" నివాళి



పాలకుర్తి/కడవెండి, ఏప్రిల్01(తెలంగాణ పత్రిక):భారత సైన్యం ఏకపక్ష యుద్ధంలో నేలకొరిగిన అమరురాలు, మావోయిస్టు అగ్రనేత రేణుక అక్కకు ఎంఎల్ పిఐ(రెడ్ ఫ్లాగ్) ఘన నివాళిలర్పిస్తుంది. వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుంది. విద్యార్థి దశలోనే విప్లవాల బాటపట్టిన రేణుక తిరుపతి యూనివర్సిటీలో న్యాయ శాస్త్రం చదువుకుంది.

విప్లవాల పురిటి గడ్డ కడివెండిలో పుట్టింది. భూస్వామ్య అణచివేతకు గురైంది. విప్లవోద్యమంలో అంచలంచెలుగా ఎదిగింది. నల్లమల్లలో ప్రస్థానం ప్రారంభించి, దండకారణ్యం వరకు ఎగబాకింది. ఉన్నత విద్యావంతురాలు, కడు పేదరికం, గ్రామీణ ప్రాంత మహిళగా సమాజంలోని అష్ట కష్టాలను అర్థం చేసుకొని విప్లవద్యంలో చివరి శ్వాస వరకు నిలబడింది. అనేక పత్రికలకు సంపాదక వర్గంగా నిలిచింది. విప్లవ సాహితోద్యమంలో కథలు, కవితలు, విమర్శలు, వ్యాసాలు ఎన్నో రచించింది. విప్లవమే జీవితంగా కడవరకు పయనించింది. జీవితంలో ఎక్కడా రాజీధోరణీ వ్యవహరించలేదు. అసమానతలు పోవాలని, కులాలు,

మతాలను నిర్మూలన సాగాలని, భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థ నశించాలని ఎన్నో కలలు కంది. ఆ విప్లవ స్వప్నం కోసం తన జీవితాన్ని త్యాగం చేసింది. భారత సైన్యం తన ప్రజల మీద యుద్ధం చేస్తుంటే ఆ యుద్ధంలో హత్య గావించబడింది. ఆ యుద్ధ వీరురాలికి రెడ్ ఫ్లాగ్ ఘనంగా నివాళులర్పిస్తుంది. ఆమె లక్ష్యం, ఆశయం, ఆశయాలు నెరవేరే వరకు పోరాడుతామని, అదే ఆమెకి ఇచ్చే నిజమైన నివ్వాలని రెడ్ ఫ్లాగ్ భావిస్తుంది.

## బానోత్ బిచ్చు నాయక్ భూగర్భ శాస్త్రంలో కొత్త శిఖరాలను అధిరోహించిన భారతీయుడు!

డోర్నకల్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక):భూగర్భ శాస్త్ర పరిశోధనలో అద్భుత కృషితో, చమురు -సహజ వాయువు పరిశ్రమ అభివృద్ధికి తన మేధస్సు, పరిశోధనతో విశేష సేవలందించిన బానోత్ బిచ్చు నాయక్ తాజాగా ప్రధాన భూగర్భ భౌతిక శాస్త్రవేత్త (చీఫ్ జియోఫిజిసిస్ట్) గా పదోన్నతి పొంది మరిన్ని కీలక బాధ్యతలు స్వీకరించారు. భారతదేశ భూగర్భ వనరుల అభివృద్ధిలో అతని పాత్ర మరింత గణనీయంగా మారింది.

భూగర్భ పరిశోధనలో ప్రతిభకు గౌరవం-
పదోన్నతి పొందిన బిచ్చు నాయక్.

తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, బంచరాయితండ గ్రామానికి చెందిన బానోత్ బిచ్చు నాయక్, భారతదేశంలోని అగ్రశ్రేణి సంస్థ చమురు %ం% సహజ వాయువు సంస్థ (ఓ.ఎన్.జి.సి - ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్) లో భూగర్భ భౌతిక శాస్త్రవేత్తగా పని చేస్తున్నారు. భూగర్భ శాస్త్ర పరిశోధనలో తన సుదీర్ఘ అనుభవంతో దేశ చమురు రంగానికి అనేక మార్గదర్శకాలుగా నిలిచే విధంగా పరిశోధనలు చేశారు. ఆయన చేసిన పరిశోధనల వల్ల భూగర్భంలో దాగి ఉన్న సహజ వనరులను (నేచురల్ రిసోర్సెస్) మరింత సమర్థంగా కనుగొనే అవకాశాలు పెరిగాయి. ఆయన తన ఉద్యోగ జీవనాన్ని 2010లో ప్రారంభించి, గత 15 సంవత్సరాలుగా భారత దేశానికి, చమురు పరిశ్రమకు విశేష సేవలందిస్తున్నారు. ఆయన్ని ప్రధాన భూగర్భ భౌతిక శాస్త్రవేత్తగా (చీఫ్ జియోఫిజిసిస్ట్) పదోన్నతి చేయడం పరిశ్రమలో ఉన్నత నిపుణులందరికీ గర్వకారణంగా మారింది.

భూగర్భ శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే సంకల్పం.
బిచ్చు నాయక్ తాను సుదీర్ఘంగా చేసిన పరిశోధనల ద్వారా భారతదేశంలో చమురు %ం% సహజ వాయువు పరిశ్రమను కొత్త దిశగా తీసుకెళ్లే విధంగా తన కృషిని కొనసాగిస్తున్నారు. భూగర్భ అన్వేషణలో (జియోఫిజికల్ ఎక్స్‌ప్లోరేషన్) కొత్త సాంకేతికతను ఉపయోగించి, భూమి లోపల దాగి ఉన్న వనరులను (సబ్సర్ఫేస్ రిసోర్సెస్) సరిగ్గా గుర్తించే కొత్త పద్ధతులను అభివృద్ధి చేయడం ఆయన ప్రధాన లక్ష్యం. ఆయన తన పరిశోధనల ద్వారా భారతదేశ చమురు ఉత్పత్తిని మరింత పెంచేందుకు కొత్త మార్గాలను కనుగొనాలని కృషి చేస్తున్నారు. ఈ పదోన్నతితో మరింత శక్తి, అధికారంతో భూగర్భ పరిశోధనలను సమర్థంగా నిర్వహించి, దేశ ఆర్థిక వ్యవస్థ (ఎకనామీ) లో కీలక మార్పులను తీసుకురావడానికి సిద్ధమయ్యారు.

పదోన్నతి తరువాత కొత్త బాధ్యతలు -మరింత ప్రగతిశీల మార్గం.
ఈ పదోన్నతితో బిచ్చు నాయక్ మరింత కీలకమైన ప్రాజెక్టుల (ప్రణాళికలు) బాధ్యతలను స్వీకరించనున్నారు. ముఖ్యంగా, భారతదేశంలో చమురు ఉత్పత్తిని మెరుగుపరిచేందుకు, భూగర్భ వనరుల అన్వేషణను విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణం -యువతకు ఆదర్శం.
బిచ్చు నాయక్ జీవిత ప్రయాణం పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో ఎవరైనా ఉన్నత స్థాయికి చేరగలరని నిరూపిస్తోంది. సాధారణ విద్యార్థిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, భారతదేశ ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్తగా ఎదిగి, నేడు దేశానికి సేవ చేయడం నిజంగా గర్వించదగిన విషయం. ఈ పదోన్నతితో, ఆయన ఇంకా గొప్ప కృషి చేయడానికి సిద్ధమవుతున్నారు.



భారతదేశ భూగర్భ పరిశోధన (జియోలాజికల్ ఎక్స్‌ప్లోరేషన్) రంగంలో కొత్త ఒరవడులు తీసుకురావడానికి, దేశ చమురు వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా కొత్త మార్గాలను అన్వేషించేందుకు పూర్తిగా సమాయత్తమయ్యారు. భూగర్భ పరిశోధనలో ఆయన చేసే ప్రతి కొత్త ఆవిష్కరణ (ఇన్నోవేషన్) భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు విశ్వసిస్తున్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టులు



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూములని అమ్మడాని వ్యతిరేకిస్తూ భారీగా బీజేవైఎం నాయకులు కార్యకర్తలతో చలో హెచ్ సి యు కార్యక్రమాన్ని మంగళవారంచేపట్టగా అందులో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం నాయకులు ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. దానిలో భాగంగా బీజేవైఎం నాయకులు చేస్తున్న పోరాటానికి గుంపు మేస్త్రి బయపడి బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చేయించడం జరిగింది యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైన చేయడనికి సిద్ధమే. మీ రాష్ట్ర ప్రభుత్వ ఉడుత ఊపులకు భయపడే కార్యకర్తలు లేరు రేవంత్ రెడ్డి మీకు మీ ప్రభుత్వనికి ఖబర్దార్ ఖబర్దార్ సదా భరతమాత సేవలోబీజేవైఎం దోమకొండ మండల మండల కార్యకర్తలందరి నీ అరెస్టు చేయడం జరిగినది కంది మనోజ్ కుమార్ బీజేవైఎం మండల అధ్యక్షుడు, శ్యామల శ్రీనాథ్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు, నీతుల హరీష్ బీజేవైఎం మండల కార్యదర్శి, నేతుల రంజిత్ బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు, కిషోర్, భాస్కర్, దీపక్, కార్యకర్తలందరిని అరెస్టు చేశారు.

## సహసటానికే తూట్లు పొడుస్తున్న ముదిగొండ రెవెన్యూ వ్యవస్థ


# కోట్లాది రూపాయల విలువైన భూముల వివరాలు" మాయం"

**- 103 సర్వే నెంబర్లను గోప్యంగా ఉంచుతున్న ముదిగొండ రెవెన్యూ అధికారులు - 54 ఎకరాల నాలుగు కుంటల భూమి అసైన్మెంట్గా నిర్ధారణ- 333 సర్వే నెంబర్ పై రెవెన్యూ అధికారుల దాగుడుమూతలు - సమాచార హక్కు ద్వారా వివరాలు బట్టబయలు - అడిగిన సమాచారం ఇచ్చేందుకు నిరాకరిస్తున్న రెవెన్యూ అధికారులు -చేతులు మారిన లక్షలాది రూపాయల సొమ్ము**

ముదిగొండ తెలంగాణ పత్రిక ప్రతినిధి: శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అనేది నానుడి మాత్రమే.. రెవెన్యూ అధికారుల కరుణాకటాక్షం లేనిదే భూముల రికార్డుల మార్పులు చేర్పులు లేనివారికి ఉన్నట్లుగా హక్కులు దృ వీకరణలు పట్టాలు అనే హక్కులను కల్పించడం తలుచుకుంటే సాధ్యమవుతుంది.. కానీ ఎటువంటి హక్కులు లేని వారికి కూడా ఉన్నట్లుగా నమోదు చేసేందుకు సాక్షాత్తు సర్వే నెంబర్లను మాయం చేస్తున్న దుస్థితి రెవిన్యూ శాఖలో కలకలం సృష్టిస్తుందని తెలుస్తోంది. నేషనల్ హైవే రోడ్డు పక్కన ముదిగొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 333 నందు సుమారు మూడు ఎకరాల అసైన్మెంట్ భూమి రికార్డులలో కలిగి ఉన్నదని కానీ భూములకు రేట్లు పెరగటం నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉండటంతో బడాబాబులు ఆక్రమణదారుల కన్ను ఈ సర్వే నెంబర్ లోని భూముల పై పడిందని దీంతో సమాచారం అడిగినా గానీ సమాచార చట్టం హక్కు ద్వారా దరఖాస్తు చేసిన గాని వివరాలు మాత్రం ఇవ్వర ని ఓ దరఖాస్తు దారుడు బహిరంగంగా విమర్శిస్తున్న నేపథ్యం ఉన్నది. ఈ ఏడాది జనవరిలో 333 సర్వే నెంబర్ లోని వివరాలు హద్దులు అడంగల్ పహనీల వివరాల కోసం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన దరఖాస్తుదారుడు దరఖాస్తు చేయగా స్పందించిన రెవెన్యూ అధికారులు ఆ సర్వే నెంబరును తొలగించి ఆ సర్వే నెంబరులతో పాటు మరో 103 సర్వే నెంబర్లను తొలగించు మరి వివరాలు లేకుండా అరకొర గా సమాచారం ఇచ్చినట్లు దరఖాస్తు దారుడు ఆరోపిస్తుండగా మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం ముదిగొండ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 333 నందు ఓ అసైన్మెంట్ భూమి సుమారు మూడు ఎకరాలు పైగా బడా బాబులు ఆక్రమించి దర్జాగా భూమి అభివృద్ధి పనులు చేసినట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఈ అసైన్మెంట్ భూమి ఉన్నట్లు తెలుస్తోంది. నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ భూమి సుమారు రెండు కోట్లకు పైగా ఉంటుందని స్థానిక రైతులు అంటున్నారు. ఆ విలువైన భూములపై బడాబాబులు కన్ను పడటంతో సందట్లో సడేమియా అన్నట్లుగా ముదిగొండ మండల రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రశ్నించే గొంతుకలు ప్రశ్నిస్తాయని కొంతకాలం అర్ధరాత్రి అపరాత్రి చూడకుండా భూమి అభివృద్ధి పనులు గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించి భూమిని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది.

ఖరీదైన భూములపై హైదరాబాదుకు చెందిన ఓ ప్రముఖుడు తో పాటు ముదిగొండ మండలానికి చెందిన ఓ నాయకుడి హస్తం ప్రధానంగా ఉన్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న ఖరీదైన భూమిపై ప్రైవేటు వ్యక్తులు బడా బాబులు తమ స్వాధీనంలోకి తీసుకొని వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రస్తుతం తీసుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విధానాలు మారిన ధరణి భూమాత లాంటి రెవెన్యూ చట్టాలు తీసుకొచ్చినప్పటికీ రెవిన్యూ శాఖలో అవినీతి నిర్లక్ష్యం ఉన్నవాటిని లేనట్లుగా లేని వాటిని ఉన్నట్లుగా ఒకరి భూమికి బదులు మరొకరి భూమి ఒకరి సర్వే నెంబర్ కు మరొక సర్వేనెంబర్ ఇలా రకరకాల తప్పు ఒప్పుల పరంపర ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం వరకు కొనసాగుతూనే ఉన్నది ప్రభుత్వాలు మారిన ఆక్రమణలు కబ్జాలు లాంటి చర్యలు నానాటికి పెరుగుతూ విలువైన ప్రభుత్వ భూములను హస్తగతం చేసుకుంటూ కోట్లాది రూపాయల భూములను తమ ఖజానాలలో భద్రపరుచుకుంటున్న సంబంధిత రెవెన్యూ అధికారులు రెవెన్యూ రికార్డులను అనుసరించి విలువైన భూములను కాపాడడంలో పరిరక్షించడంలో విఫలం అయ్యారని ఆరోపణలు వె ల్లువెత్తుతున్నాయి.

అభివృద్ధి పేరుతో మూడు చోట్ల నాలాల ఆక్రమణ అసైన్మెంట్ భూములను అభివృద్ధి చేయటం లాంటి చర్యలు ముదిగొండ మండల కేంద్రంలో జరిగినట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు. పట్టా భూముల పక్కన అసైన్మెంట్ భూములు ఉంటే నేషనల్ హైవే నిర్మాణ సంస్థలోని ఓ శాఖ అనుమతులు ఉన్న అనుమతులు లేకపోయినా పట్టా భూమి అయిన అసైన్మెంట్ ఎస్సీ మాన్యాలు దేవాలయ భూములు భూములు ఏమైనా అంతిమ లక్ష్యం మట్టి సేకరణ కంకర లాంటి అవసరాల కోసం ఆయా గ్రామాలలోని పలుకుబడి పరపతి కలిగిన నేతలను ప్రసన్నం చేసుకొని తమ కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించుకున్నట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా మట్టిని రాళ్ళను పగలగొట్టి తరలించినట్లు ముదిగొండ మండలంలో అభివృద్ధి పేరుతో జరిగిన విధ్వంసం చాలా భారీ ఎత్తున ఉన్నదని విలువైన భూములు కూడా హైవే నిర్మాణ సంస్థలో ని కొందరు సిబ్బంది భరోసాతో అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోయినట్లు నాడు అంతగా ఆర్థికంగా లేని వారు కూడా నేడు హైవే పూర్తయ్యే నాటికి లక్షలాది రూపాయలు వెనకేసుకున్నట్లు అవసరాల కోసం సదరు నిర్మాణ సంస్థ కొండలు



గుట్టలు అసైన్మెంట్ భూములు లాంటివి అక్రమార్కులు కొల్లగొడుతున్న పెద్దగా పట్టించుకోకపోగా అభివృద్ధి పేరుతో రెవెన్యూ పంచాయతీ రాజ్ ఇతర శాఖల అధికారులు కూడా మౌనం వహించినట్లు దీంతో అక్రమార్కులు చెలరేగిపోయి అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ఆక్రమణలను మూడు పూలు ఆరు కాయలుగా విస్తరించుకున్నట్లు నాటి బలంతో నేడు ఆ ప్రభుత్వ భూములను తమ స్వాధీనంలో ఉంచుకొని అడ్డదారుల్లో అక్రమంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ విలువైన భూములను కబంధహస్తాలలో బందీ చేసినట్లు ఆరోపణలు ముదిగొండ మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కాగా ఇటీవల ముదిగొండ రెవెన్యూ పరిధిలోని ఓ కంకర మిల్లు సమీపంలో అనుమతులు లేకుండా అసైన్మెంట్ గుట్టను గుల్ల చేసి చదును చేసిన వ్యవహారంలో కొద్ది రోజుల క్రితం ఓ ప్రతినిధి రెవెన్యూ అధికారులకు పదే పదే సమాచారం ఇవ్వగా వెళ్లి అక్రమ పనులు ఆపినట్లు సమాచారం ఉంది. మరి సర్వేనెంబర్ 333 విషయానికొస్తే రికార్డులు ఏం చెప్తున్నాయి.? వివరాలు ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారో సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసి ఉండాలని ముదిగొండ మండల వాసులు ఆరోపిస్తుండగా విలువైన భూములు అక్రమార్కుల చేతుల్లో చేరి ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ 103 సర్వే నెంబర్లలో చిదంబర రహస్యం ఏంటి..? ప్రతిష్టాత్మకమైన సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచే చర్యలకు దిగాల్సిన అవసరమేంటని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఆసర్వే నెంబర్లు ఉన్న అంశాలేంటి..? గోప్యత పాటించే అవసరమేంటి.. మరికొన్ని అంశాలతో తరువాయి భాగంలో వేచి చూడండి..!

## తాగునీటి శుద్ధి ప్లాంట్ ప్రారంభం



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం యాడారం గ్రామపంచాయతీ పరిధిలోని శివ రామిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీటి శుద్ధి ప్లాంటును ఐదు లక్షలతో ఏర్పాటుచేసి ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ పారిశ్రామికవేత్తతిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు నీటి శుద్ధి ప్లాంట్ తమ గ్రామంలో కావాలని తనను కోరినందున ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు నిరుపేదలకు ప్రజలకు వారి అత్యవసర సమస్యలు పరిష్కరించడం తనవక్షంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని పొందు శన ఆధ్వర్యంలో ఇంకా ముందు ముందు మంచి మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి పల్లి గ్రామస్తులు ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అశోక్ గౌడ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం..అరగంట పాటు కారులోనే బాలుడు బందీ

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కారుఆటోమేటిక్ లాక్ అవ్వడంతో చిన్నారి అరగంట పాటు కారులోనే బందీ అయ్యాడు. తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్‌కు చెందిన విష్ణు అనే వ్యక్తి సమీపంలో కారు నిలిపి పాల ప్యాకెట్లు కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో విష్ణు కొడుకు కారులోనే ఉన్నాడు. కొద్దిసేపటికి కారు ఆటోమేటిక్ కి లాక్ అవడంతో చిన్నారి కారులోనే అరగంట పాటు ఉండిపోయాడు.

## కాట్నపల్లిలో సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన నాయకులు



చొప్పదండి, తెలంగాణ పత్రిక,ఏప్రిల్ 01.మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి సూచనలతో గ్రామ శాఖ అధ్యక్షులు గన్ను సంతోష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాప్ నం. 719 లో ఆహార భద్రత కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ లు కట్టెకోల తార లక్ష్మణ్, గ్యాజంగి రాములు హాజరై మాట్లాడాతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు పోషకాలతో కూడిన సన్న బియ్యం పంపిణి చేయడం శుభ పరిణామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండారి అంజనేయులు, గన్ను రాజేందర్ రెడ్డి, గుర్రాల రాజశేఖర్ రెడ్డి. అనిల్, శైలందర్, సంపత్,నవీన్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి కట్టెకోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘ అధ్యక్ష కార్యవర్గాన్ని సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరంచంద్



మెటుపల్లి, ఏప్రిల్ , 01 ( తెలంగాణ పత్రిక )ఇటీవల మెటుపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, డైరెక్టర్ను ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాల శాలువులతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుండావేని ప్రణయ్ గౌడ్ ,పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్ ,బక్కూరి రమేష్ ,పుల్లచిన్నయ్య గౌడ్, ముంజ సత్య నారాయణ గౌడ్ చిన్న అంజా గౌడ్ సుద్దాల వెంకటి జోగినిపల్లి రాజేశ్వర్ వన్నెల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ యమ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు,గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మీటింగ్ కు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో రైతు సంఘం తరపున నిర్వహించిన మీటింగ్ కి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పోతారం గ్రామ రైతు సంఘానికి పోతారం గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మీనారాయణ వారు వారి యొక్క 2 గుంటల భూమిని వాళ్ళ అమ్మానాన్న పేరు మీద రైతు సంఘానికి ఇవ్వడం జరిగింది ఇది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి సమక్షంలో జక్కుల లక్ష్మీనారాయణ రైతులకు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటుందని తెలుపడం జరిగింది రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తనకు తెలియజేయాలని తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతులు మరియు రైతు నాయకులు ఘనంగా సన్మానించారు రైతులు అడిగిన హామీలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య ,మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బైరదేవ్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య, రైతు సంఘం అధ్యక్షుడు పెంటల చిన్న కొమురయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, శ్రీధర్, దేవయ్య, నరసయ్య, గ్రామ రైతులు తది తరులు పాల్గొన్నారు

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**- అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**
**- సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించిన మంత్రి**





సిరిసిల్ల, ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక)రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్తబస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి

**- సింథటిక్ ట్రాక్ లను ఏర్పాటు చేయండి**
**- ఓపెన్ గ్యాలరీలకు రక్షణ ఏర్పాట్లు కల్పించండి**
**- కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయకు బండి సంజయ్ విజప్తి**
**- మాజీ మేయర్ సునీల్ రావు, శాతవాహన వర్శిటీ వీసీతో కలిసి కేంద్ర మంత్రిని కలిసిన సంజయ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:ఖేలో ఇండియా పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, శాతవాహన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లతో కలిసి కేంద్ర కార్మిక, ఉపాధి, క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ "తెలంగాణలోని అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన కరీంనగర్ విద్య, క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. అందులో భాగంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలతోపాటు ఇతర విద్యాసంస్థలున్నాయి. ముఖ్యంగా క్రీడల్లో కరీంనగర్ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అర్జున అవార్డు గ్రహీత మడాసు శ్రీనివాసరావు కరీంనగర్‌కు చెందినవారే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఖేలో ఇండియా లేదా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాల ద్వారా కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలి."అని కోరారు. ఈ సందర్భంగా సునీల్ రావుతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని క్రీడా సదుపాయాలను వివరించారు. "1986లో 22.20 ఎకరాల భూమి బహుళ ప్రయోజన ఈ క్రీడా స్టేడియం కోసం కేటాయించారు.1998-2000 మధ్య ఎంపీ లాడ్స్, సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఇతర ప్రైవేట్ సంస్థల సహకారంతో లెవెలింగ్, గ్యాలరీలు, 8-లేన్ 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అయితే రోజురోజుకూ అథ్లెట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మట్టి ట్రాక్ కారణంగా అనేక మంది గాయాల బారిన పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధిలో



భాగంగా " 8-లేన్ మట్టి ట్రాక్ స్థానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండి. అట్లాగే అథ్లెట్లు రాత్రి వేళల్లో కూడా సాధన చేసేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు పోటీలు జరుగుతున్నప్పుడు ప్రస్తుత ఓపెన్ గ్యాలరీ(10)ల్లో క్రీడాకారులు, ప్రేక్షకులకు రక్షణ లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నందున గ్యాలరీలపై తగిన (కెనోపీ) ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలి."అని కోరారు. తద్వారా కరీంనగర్ అథ్లెట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసి దేశానికి గౌరవం తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# దమ్మున్నంటే రేషన్ బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలి

**- కేంద్ర ప్రభుత్వం కిలోబియ్యం కోసం రూ. 40 ఖర్చు పెడుతుంది..**
**- రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దాచి ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది..**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:రేషన్ పంపిణీ విషయంలో వాస్తవాలను దాచిపెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ,కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే , రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు కలిపి , తామే సన్న బియ్యం అందిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, నేతలకు సిగ్గుండాలని , రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్మున్నంటే రేషన్ బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే బియ్యం రూ.10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవేనన్నారు. రైతుల నుండి సేకరించే బియ్యానికి, సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుందన్నారు.అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్టు సోకులు పడుతు, ఏదో ఉద్ధరించినట్టు , సాధించినట్టు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. కరోనాకాలం నుండి నేటి వరకు ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందించి అండగా



నిలుస్తుందన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించేది కేంద్రం అయితే, రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రత్మకం...

## కాంగ్రెస్ ప్రభుత్వంతో పేద కళ్ళలో ఆనందం..

**- జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 1.ప్రజా పంపిణీ సన్నబియ్యం పథకం వీణవంక గ్రామంలో రెండు షాపులలో ప్రజలకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ప్రజలు అందరూ సమానత్వంగా ఉండాలని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని ఒక మహత్తర కార్యక్రమం చేపట్టారు.ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలని ఆలోచన వారి ఆరోగ్యాల పట్ల తీసుకునే శ్రద్ధ ఒక గొప్ప కార్యక్రమాన్ని చెప్పచ్చు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కి వీణవంక మండల ప్రజలు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని రేవంత్ రెడ్డి కోరికను మనమందరం ముందుకు తీసుకెళ్లి ఇంకా మరెన్నో మంచి పనులు చేయాలని కోరుకుంటున్నామని,సన్నబియమే కాక సన్న వడ్లకు కూడా బోనస్ ఇవ్వడం రైతుల కళ్ళల్లో ఆనందం ఇది కూడా కంటిన్యూ కావాలని ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలలో ప్రజలందరూ భాగం కావాలని, రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీలో కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి సునీల్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య,మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వోరం అఖిల్, కాంగ్రెస్ పార్టీ విణవంక పట్టణ ఉపాధ్యక్షులు మోటం శ్రీనివాస్, కార్యకర్తలు దాసారపు రమేష్,వోరం భాస్కర్, ప్రశాంత్, దాసారపు సమ్మయ్య,లింగయ్య, హరిష్,రజని చంద్రకాంత్



పాల్గొన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీలో రేషన్ షాప్ డీలర్లు రామిడి శ్రీధర్, ఎండి ముక్రం ఖాన్, కాంగ్రెస్ నాయకులు, రేషన్ లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన యువకుడు జగిత్యాల లోని హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీకి రక్తం అవసరం ఉందని తెలియగానే వెళ్లిఅత్యవసర సమయంలో గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన పోతారం గ్రామ యువకుడు పిట్టల రాజేందర్ అత్యవసర సమయంలో వచ్చి రక్తదానం చేసినందుకు ఆ మహిళ కుటుంబ సభ్యు లు రాజేందర్ కి ధన్యవాదాలు తెలిపారు

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చేసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1కరీంనగర్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపిందని దాన్ని కేంద్రం షెడ్యూల్ 9 లో పెట్టి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు బలహీన వర్గాలకు న్యాయం చేయమని తెలంగాణ కు సంబంధించిన అన్ని బలహీన వర్గాల సంఘాలు ఢిల్లి కేంద్రంగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తేవడానికి ధర్నా కార్యక్రమం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో పాటు వివిధ పార్టీల అధ్యక్షులు జాతీయ పార్టీలకు సంబంధించిన ముఖ్య నేతలు పాల్గొంటున్నారు.తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్టీల ఎంపీలు,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,నేను మంత్రి కొండా సురేఖ ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాం ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రివర్గం ,అన్ని పార్టీల నాయకులను కలుస్తాం అన్నారు.బలహీన వర్గాలకు సంబంధించిన కేంద్రంలో అధికారంలో ఉన్న బండి సంజయ్,ఈటెల రాజేందర్ లక్ష్మణ్ లాంటి నాయకులను కలిసి తెలంగాణ తరుపున కలిసి సహకరించాలని అడుగుతాం.ఇది దేశానికి దిక్సూచి..తమిళనాడు మాదిరి తెలంగాణ లో కలిసికట్టుగా ఈ చట్టాన్ని అమలు చేసుకునే కార్యక్రమాన్ని కొనసాగించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా విజ్ఞప్తి చేస్తున్నఅన్నారు.ప్రజా ప్రతినిదులు ఈ చట్టాన్ని అమలు చేసి వెనుకబడిన బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచే చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాఫిబ్రవరి 4 సామాజిక దినం గా జరుపుకుంటున్నాం.ఏప్రిల్ లో బాబు జగ్జీవన్ రాం ,అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే లాంటి మహానుభావుల



జన్మదినాలు ఉన్నాయిఅటువంటి ఏప్రిల్ నెల సామాజిక ఉద్యమాలకు అంకురార్పణ జరుగుతుందికేంద్రం కూడా సానుకూలంగా వ్యవహరించాలని కోరుతున్నమన్నారు

# వైద్యం, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన పల్లె దావకాన



సుల్తానాబాద్, ఏప్రిల్01, (తెలంగాణ పత్రిక) – ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వైద్య సిబ్బంది సుల్తానాబాద్ పల్లె దావకాన డాక్టర్ దివ్య మాట్లాడుతూ. వేసవి కాలంలో మధ్యాహ్నం ఎండల్లో ఎక్కువగా పని చేసే వాళ్లకు సన్ స్ట్రోక్ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు తెలిపారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ముదిరే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ మధ్యాహ్నం 12 గంటల్లోపే పనులు పూర్తి చేసుకోవాలని, 12 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగవద్దని, అత్యవసరమైతే గొడుగు వాడాలని పండ్లు రసాలు, పానీయాలు, ఎక్కువగా తీసుకోవాలని చిన్నపిల్లలు ఎండల్లో తిరగకుండా జాగ్రత్త పడాలని ఐస్ క్రీమ్, కూల్డ్రింక్స్ లాంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ దివ్య, ఆశా వర్కర్లు సుజాత, సుగుణ, స్వరూప, కోమల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

**- పేదవాడి కడుపు నింపడానికె సన్నబియ్యం పథకం**

**- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్**

హుజురాబాద్ ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక)వరి వేస్తే ఉరి అని చెప్పిన మాటల నుండి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తీసుకువచ్చామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు ఇళ్ళందకుంట మండల పరిధిలోని టేకుర్తి,రాచపల్లి,సిరిసేడు గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని,ధనిక,పేద తేడాలేకుండా ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు.పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.సన్న బియ్యం లాంటి పథకాన్ని అమలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యకర్త కుటుంబానికి పరామర్శ..ఇళ్ళందకుంట మండల పరిధిలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మర్రి తిరుపతి రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబానికి భరోసా కల్పించి అండగా ఉంటామని అన్నారు.

# 4 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ 4వ వార్డ్ లో 57 లక్షల 50 వేలతో జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కరెంటు స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన వర్శిటీకి 'లా కాలేజీ'ని మంజూరు చేయండి


**- కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ కు బండి సంజయ్ వినతి**

**- వర్శిటీ వీసీ, మాజీ మేయర్ లతో కలిసి అరగంటకుపైగా న్యాయశాఖ మంత్రితో భేటీ**

**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

**- చ్చే విద్యా సంవత్సరం నుండే కోర్సులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) అనుమతి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కోరారు. శాతవాహన వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావులతో కలిసి బండి సంజయ్ ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అరగంటకుపైగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. శాతవాహన వర్శిటీ పరిధిలో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా



Prof. U. UMESH KUMAR
VICE-CHANCELLOR

SATAVAHANA UNIVERSITY
KARIMNAGAR - 505 002 (T.G.)
Email: vcsuknr@gmail.com, utkoor@gmail.com
Website: www.satavahana.ac.in
Mobile: 9491809900 (O), 9440567567 (P), 7995227689 (P)

D.O. Lr.No.SU/KNR/VCP/2024-25/BCI/1289 Date: 29-03-2025

Dear Sri Arjun Ram Meghwal Ji,

Sub:- Satavahana University, Karimnagar – Permission by the Bar Council of India to start University College of Law, Satavahana University, Karimnagar from the academic year 2025-26 – Request – Reg.

Ref:- G.O.MS.No.19, Higher Education (UE) Department, Dated: 24-03-2025.

*****

This is to submit that the Government of Telangana vide G.O.MS.No.19, Higher Education (UE) Department, Dated: 24-03-2025 has granted approval for establishment of University College of Law at Satavahana University, Karimnagar from the academic year 2025-26 by starting LL.B. (3-YDC) programme with two sections with an intake of 60 students (i.e. 2X60=120).

A virtual inspection by the Bar Council of India was conducted on 18-02-2025 and the Bar Council of India has also forwarded its inspection report to the Registrar, Satavahana University vide letter BCI:D:169:2025(LE-Adverse Report), Date: 27.02.2025 which was received by the University on 20.03.2025.

The Bar Council India has sought some comments and explanation from the University within a period of Six weeks from the receipt of the communication. As per the instruction from the Bar Council of India, University has submitted its comments and detailed explanation to all the queries posed by the esteemed Bar Council of India.

Keeping above facts into consideration, I request you to use your good offices to ensure that the Bar Council of India accord approval for affiliation for Satavahana University, Karimnagar to impart three-year degree Law course from the Academic year 2025-26 by Satavahana University, Karimnagar.

With, warm regards,

Yours sincerely

(Prof. U. Umesh Kumar)

To
Sri. Arjun Ram Meghwal Garu
Hon'ble Minister for Minister of Law and Justice
Government of India, New Delhi.

కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి



గతంలో విజప్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్చువల్ ద్వారా తనిఖీ నిర్వహించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివరణలతో కూడిన నివేదిక కోరిందని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపామని తెలిపారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మూడేళ్ల లా కోర్సుకు అనుమతి ఇవ్వాలని విజప్తి చేశారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అందుకు అనుగుణంగా శాతవాహన వర్శిటీకి అనుబంధంగా సాధ్యమైనంత తొందర్లో లా కాలేజీకి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే రాబోయే విద్యా సంవత్సరం(2025-26) నుండే లా కాలేజీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు.

# నీరు అందక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది

**- పంటలు కోతకు వచ్చేచివరి దశల్లో ఉన్నాయి. రైతుల పంటలను కాపాడండి.... సాగునీటిని అందించండి...**

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లి లో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండలం, కొత్త పల్లి లో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్లు లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా , కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు , నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త పల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి



నరసింహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్కూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ ల తో పాటురైతులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎంఎల్ఏ



ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణం 8 వ వార్డు బుడగ జంగాల కాలనీలో సన్న బియ్యం పథకం ప్రారంభించారు ఎంఎల్ఏ సంజయ్. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ మధుసూదన్ సివిల్ సప్లై డిఎం జితేంద్ర ప్రసాద్ కమిషనర్ స్పందన మాజీ వార్డు కౌన్సిలర్స్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గర్శకుర్తి లో అర్హులైన పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆహార భద్రత కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు పోషకాలతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషకర విషయం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండా రాజేశం చిప్ప చక్రపాణి, అన్నల్ దాస్ శ్రీనివాస్, అలువాల తిరుపతి, కొండవెని మల్లికార్జున్, కొలిపాక రాజు, చిందం గణేష్, మెరుగు నారాయణ, మామిడిపల్లి సుధాకర్, చిందము శ్రీధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దేశంలోనే ప్రథమంగా రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 01.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పేదలకు సన్నం బియ్యం అందించే మహత్తర కార్యక్రమం నేటి నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం కేంద్రంలో స్థానిక నాయకులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురుగట్టలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మరొక్కమారు రుజువైందనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి



పద్మాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ఓల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రాజేందర్ రెడ్డి,తొడేటి డేవిడ్, మారం శ్రీనివాస్,చిలుక సంజీవ్, మవురాపు రాములు, దుస కైలాషపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు

**- అనునిత్యం ప్రజలు కోసం పనిచేసే మా నాయకుడు .శైలందర్ రెడ్డి**

వెల్గటూర్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి బాణాసంచా పెల్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక–జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సర్పంచ్ లు,మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, బీసీ, ఎస్సి సెల్



అధ్యక్షులు, మండల కాంగ్రెస్ గ్రామా అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సన్న బియ్యం పంపిణీ

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి.**

హుజురాబాద్ ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మంగళవారం రోజున అర్హులైన పేదలకు రేషన్ చౌక దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు ఉగాది రోజున తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యాన్ని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండుగ రోజున ప్రారంభం చేయడం



జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పేది లేదని ఈ సందర్భంగా దేశిని కోటి విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

వెల్గటూర్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం స్తంభంపెల్లిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీదర్, హరి ప్రశాంత్,ఎఎంసి డైరక్టర్ సప్పా లింగయ్య, మున్నూరుకాపు ప్రెసిడెంట్ పాదం దుబ్బ స్వామి,దేవాలయ చైర్మన్ రాజయ్య, ధర్మ కర్తలు మహేష్, గుజ్జం రాజారెడ్డి,పాదం రవి,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





**- పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.**

వేములవాడ,ఏప్రిల్,1, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి ఎప్రిల్ 01(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రెవెల్ల సత్యనారాయణ గౌడ్, కాసారపు అరవింద్ గౌడ్,



శనిగారపు మల్లేశం, మాజీ ఉప సర్పంచులు కొండ వెంకటేష్ గౌడ్, హరి కిరణ్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ బీసీ వెల్ అధ్యక్షులు కాశ గంగాధర్, నాయకులు రాపల్లి గంగన్న కోంద్ర గంగారెడ్డి తిరుపతి రెడ్డి , జేరిపోతుల కొమురయ్య , కంది వెంకటేష్, ఓరగంటి జాన్ యూత్ అధ్యక్షులు పురంషెట్టి గౌతం, యూత్ ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్, నాయకులు నల్ల విక్రమ్ రెడ్డి రామడుగు తిరుపతి నవీన్ దాసరి వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చొరవతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు**

మల్లాపూర్ ఏప్రిల్ 1 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం లోని మొగిలిపేట గ్రామానికి చెందిన దండ్ల శ్రీనివాస్ గత కొద్దీ రోజుల క్రితం దుబాయ్ లో ఆత్మహత్య చేసుకోగ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గల్ఫ్ బోర్డు ద్వారా దండ్ల శ్రీనివాస్ భార్య అనితకు అధికారులను మరియు కలెక్టర్, ఆర్డీవో ప్రతేకంగా చొరవ తీసుకుని తొందరగా చేయావలసిందిగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు చెప్పడం తో దాని ద్వారా 5లక్ష ల రూపాయలను వారి అకౌంట్ లో వేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ ఎన్నెడ్ల రాములు,మండల మాజీ ఉప అధ్యక్షులు ఏలేటి జలపతి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గోల్కొండ రమేష్, వీడీసీ చైర్మన్ మెహబూబ్ ఖాన్, మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు వరద సురేష్, ఏఎంసి డైరెక్టర్ నైనేని రాజేందర్, ప్యాక్స్



డైరెక్టర్ మసుల చిన్నయ్య,మిట్టపెల్లి మహేష్, మసుల బుచ్చి రెడ్డి, గంధం రాజేందర్,దండవేణి రాజేందర్ తదితరులు ఉన్నారు

# ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం..



మల్లాపూర్ ఏప్రిల్ 1 2025 (తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి కళ్యాణ మహోత్సవానికి జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే డాక్టర్ రేగొండ రాజేష్, ఏడి మనోహర్, గోపిడి శ్రీనివాస్ , పుంద్రా



శ్రీను, బాపు రెడ్డి పాల్గొన్నారు వీరిని ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య మరియు విడిసి సభ్యులు శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో గ్రామ భక్తులు వీడీసీ సభ్యులు సతీష్ రెడ్డి , విజయ్ , అంజయ్య, సాయి రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, భూమారెడ్డి ,రాజమల్లయ్య, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, దేవయ్య, బుచ్చిరెడ్డి ,కొమురయ్య, రాజ తిరుపతి,సాగర్,మోహన్, గంగాధర్, వివిధ గ్రామాల భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు

# అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



వెల్గటూర్ ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఎండపల్లి మండలం మారేడుపల్లె గ్రామంలో అనాధ పిల్లలైనా బిట్టుకు వర్షిత ,అశ్విత్ నిరుపేద కుటుంబానికి చెందిన వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు కలిసి 25000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆ ఇద్దరు పిల్లలకి ఉచిత హాస్టల్ విద్య



ఇప్పిస్తానని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్,మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్ ,యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ ,సందీప్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్ ,సంజీవ్ ,మన్నె జితేందర్ ,శ్రవణ్ రెడ్డి ,గెల్లు శ్రీనివాస్ ,వాడకాపురం రవి ,మహేందర్ ,శ్రీనివాస్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్లో డీకే అరుణను కలిసిన ప్రవసా భారతీయులు

వేములవాడ,ఏప్రిల్,1, తెలంగాణ పత్రిక.భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మూడు రోజుల పర్యటనలో భాగం గా సింగపూర్ వెళ్లారు. సింగపూర్ లో నివసిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన ప్రవసా భారతీయులు



మంగళవారం డీకే అరుణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ప్రవసా భారతీయులు శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల కు చెందిన భైరి రవి మాట్లాడుతూ, పలు అభివృద్ధి విషయాలపై చర్చించమని, సింగపూర్ ప్రవాసియులు 100 మందికి పైగా కలిశామని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్– జగిత్యాల నాలుగులైన్ల రోడ్డు పూర్తి




చేయించాలని కోరినట్లు తెలిపారు. కొండగట్టు మరియు వేములవాడ ఆలయలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్టీఎస్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ప్రెజిడెంట్ కోటీరెడ్డి, ఎన్నారైలు భైరి రవి, జితేందర్ రెడ్డి, సమ్మయ్య, విక్రం, విజయ్, మహేష్, శ్రీనివాస్, సురేష్, కిరణ్, ప్రసాద్, భూమేష్, సాయి ఉన్నారు.

# ఘనంగా ఉమా మహేశ్వర కళ్యాణం...

**- గంభీరావుపేట విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర కళ్యాణం ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలు నుండి వైభవో పేతంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ, సాయంకాలం సమయంలో ఉమామహేశ్వరులను గ్రామ పురవీధుల గుండా గరుడ వాహనం పై ఊరేగింపుగా తరలి భక్తులకు దర్శనమిస్తూ వారి కోరిన కోరికలను నెరవేరుస్తూ కొలిచిన వారికి కొంగు బంగారమై



వేలుస్తారని తెలియజేశారుఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కుల బాంధవుల తోపాటు ఇతర కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి అమ్మవారి అనుగ్రహం కోసం ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రతీ నెల 8248 మెట్రిక్ టన్నుల పైచిలుకు సన్న బియ్యం పంపిణీ



- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-1నిరుపేద కుటుంబాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. జిల్లాలో ఆహార భద్రత, అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మందికి ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో 3,80,222 కుటుంబాలు



ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి పరిధిలోని 12,50,996 మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 7505.856 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంత్యోదయ కార్డులు 20,916 ఉండగా, వాటి పరిధిలోని 57,997 మందికి 732.060 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. అన్నపూర్ణ కార్డులు 1016 ఉండగా, 1039 మందికి 10.160 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతీ నెల పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల 759 ప్రజా పంపిణీ కేంద్రాల (రేషన్ దుకాణాల) ద్వారా కార్డుదారులందరికీ నిర్దేశిత కోటా మేరకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం. కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు.



నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి లాంచనంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగరంలోని దుబ్బ, కోటగల్లి, అహ్మద్ పురా కాలనీ లలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాలపల్లి లో వేట కొడవలితో యువకుడి హల్చల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-1 నిజామాబాద్ నగరంలో రంజాన్ పండుగ వరకు శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసులు అహర్నిశలు కష్టపడ్డారు. ప్రధానంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్య నగరంలో పండుగలు వాతావరణంలో జరిగేలా శాంతియుత చేసిన సేవలు అమోఘం. పండగ రోజు సోమవారం సాయంత్రం మాలపల్లి లో ఒక యువకుడు వేట కొడవలితో హల్చల్ చేశాడు. తనను ఒక వ్యక్తి వేధిస్తుండడంతో బెదిరించేందుకు కత్తిని తీసుకొని సోమవారం సాయంత్రం మాలపల్లి రహదారిలో వేచి ఉన్నాడు. బైక్ పై వచ్చిన వేధింపులకు పాల్పడిన యువకుడిని ఉద్దేశించి మరో యువకుడు గొడవ పడేందుకు యత్నించాడు. అయితే కొందరు వారించడంతో అక్కడ ఎలాంటి గొడవ జరగలేదు. అదే సమయంలో కొందరు సంబంధిత కత్తులకు సంబంధించిన వీడియో ను తీసి సోషల్ మీడియాలో వదలడంతో హల్చల్ చేస్తుంది. ఈ విషయంపై నగర వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతిని వివరణ కోరగా.... ఫిర్యాదు స్వీకరిస్తున్నామని తెలిపారు... తీసుకుంటామన్నారు. విచారించి చర్యలుతీసుకుంటామన్నారు.

## సొమ్మేమో కేంద్రా ప్రభుత్వానిది, సోకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిది

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 1:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం విషయమై "సొమ్మేమో మోడీ గారి కేంద్రా ప్రభుత్వానిది, సోకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిది!"అని ఒక పత్రికా ప్రకటన ద్వారా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సన్న వడ్లు, దొడ్డు వడ్లకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొనుగోలు చేస్తుంది. ఈ కొనుగోలు సమయంలో రైతులకు ఎలాంటి ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో మోడీ గారి ప్రభుత్వం గోనె సంచులు, కుట్లే తాడు, సుత్తిలు, రవాణా చార్జీలు, హామాలీ చార్జీలు, మిల్లింగ్ చార్జీలను కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది, ఈ కొనుగోలు ప్రక్రియ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పుపై వడ్డీ సహా మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతా కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే 6 కిలోల సన్న బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కిలో మాత్రమే అదనంగా అందిస్తోంది అన్నారు.పేదలకు ఇచ్చే 6 కిలోల సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ₹10 మాత్రమే చెల్లిస్తుంది, మిగితా 740 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అన్నారు.ప్రతి ఏటా తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు ఇచ్చే బియ్యానికి కేంద్ర ప్రభుత్వం ₹10,000 కోట్ల వ్యయం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ₹2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోంది అన్నారు.సొమ్ము కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానిది, కానీ క్రెడిట్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది అన్నారు.నిరుపేదలకు మూడుపూటలా ఆహారం అందించాలన్న సంకల్పంతో కరోనా నుండి కేంద్రం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోచన పథకం కింద ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోంది అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను తుంగలో తొక్కి అమలు చేయకుండా విస్మరించి, ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, కేంద్రం అందిస్తున్న బియ్యాన్ని తాము ఇస్తున్నట్లు, ఈ ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తూ, రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తుంటే, రేషన్ కోసం వచ్చే ప్రజలు "సొమ్ము కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానిది, కానీ క్రెడిట్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది" అని నవ్వుకుంటున్నారు అన్నారు.కరోనా సమయంలోనుంచి నేటి వరకు ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేసినప్పటికీ, భారతీయ జనతా పార్టీ నాయకులు ఎప్పుడూ రేషన్ షాపుల వద్ద



నరేంద్ర మోడీ గారి ఫోటో ఏర్పాటు చేయడం గానీ, పాలాభిషేకం చేయడం గానీ చేయలేదు. నిరుపేదలకు మూడుపూటలా ఆహారం అందించాలన్న సంకల్పంతో ఉచితంగా అందిస్తున్న నరేంద్ర మోడీ ఫోటోను కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే రేషన్ షాపుల వద్ద పెట్టాలి అన్నారు.ఈ రాష్ట్రంలో, డ్రామా ముఖ్యమంత్రి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగినప్పుడల్లా, ప్రజల దృష్టి మళ్లించేందుకు కొత్త డ్రామాలు సృష్టిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ఫోకస్ లేకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు ఈ డ్రామా ముఖ్యమంత్రి అని దినేష్ పటేల్ కులాచారి అన్నారు.

## బాన్సువాడలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన పోచారం



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న రేషన్ షాప్ లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ సలహా దారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సబ్ కలెక్టర్ కిరణ్మయి కలిసి మంగళవారం సన్న బియ్యం పథకా న్ని ప్రారంభించారు.కామారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో అన్న బియ్యం పంపిణీ లో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వివరించారు ఇయాన్ తింటున్నారు అలాగే పేదోళ్లు తినాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు మంజూరైన వారితో పాటు మూడు కోట్ల 12 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నప్పుడు తెలిపారు దేశం షాపు డీలర్లు కానీ సహకార సంఘాలు గాని సకాలంలో బియ్యం పంపిణీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు హత్య కేసును చేదించిన పోలీసులు

### -హత్యకు పాల్పడిన తల్లి కొడుకుల అరెస్ట్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-1నిజామాబాద్ నగరంలో ఈ నెల 27 వ తేదీన 14 నెలల బాలుడి హత్య కేసును పోలీసులు చేదించారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్లో బిక్షటన చేసిన అనంతరం స్టేషన్ ఆవరణలో నిద్రస్తుండగా బాలున్ని కిడ్నాప్ చేసి బండరాయితో దారుణంగా చంపి పాలిటెక్నిక్ ప్రహరీ గోడ వద్ద పడివేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిపి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి ఫుటేజ్ ల ఆధారంగా మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకాకు చెందిన బోస్లే మాలాబాయి, ఆమె కుమారుడు గోపాల్ బోస్లే లుగా గుర్తించారు. వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించాగా హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. భిక్షాటన విషయంలో ఇరువురి మధ్య చేసుకోవడంతో పలుమార్లు ఘర్షణలు చోటు చేసుకోవడంతో పాటు చిన్న బాబుని



అడ్డం పెట్టుకొని బిక్షాటనలో ఎక్కువ డబ్బులు సంపాదిస్తుందని కక్ష పెంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఎలాగైనా బాబు అడ్డు తొలగించాలన్న ఉద్దేశంతో రైల్వే స్టేషన్లో నిద్రిస్తున్న కాశీనాథ్ కమల భాయ్ వద్ద ఉన్న బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసినట్లు తేలిందన్నారు. రైల్వే స్టేషన్లో లభించిన సిసి ఫుటేజ్ ల ఆధారంగా



నిందితులను గుర్తించారు. తల్లి కమబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ప్రత్యేక బిందెల ద్వారా గాలింపు చర్యలు చేపట్టగా మాల పల్లి వద్ద అరెస్టు చేసినట్లు సిపి సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిపి వెల్లడించారు.,

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిది ఉందని కాంగ్రెస్ పార్టీ పెద్ద కొడప్ గల్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు.ఆయన మంగళవారం కాటేపల్లి తండా కు చెందిన రాంసింగ్ కు 60వేల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిది చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వాడైన రాంసింగ్ అనారోగ్యంతో ఆసుపత్రి పాలై లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేసుకున్నాడని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావ్ కు వివరించగా సిఎం ఆర్ ఎఫ్ నుండి 60వేల రూపాయలు మంజూరు చేయించాడని తెలిపారు..ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గంగాగౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప పటేల్,శ్యామప్ప పటేల్ ,చిప్ప మోహన్, అహ్మద్, మొగులా గౌడ్, బస్వరాజ్ దేశాయ్, నాగరాజ్,ఇస్మాయిల్ పటేల్,రియాజ్ పటేల్,హాజీ పటేల్,యూసఫ్ పటేల్,చౌటకూరి శంకర్,రాంచందర్,హన్మాండ్లు, రాంచందర్, రవి,అశోక్,బాల్ రాజ్,పాండు నాయక్ ,బార్థ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## "ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం...



### - పండగల ఊరురా సన్నబియ్యం పంపిణీ

ఎల్లారెడ్డి, ఏప్రిల్1(తెలంగాణ పత్రిక):ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సదాశివనగర్ మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం



అందాలని,పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అన్నారు.పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.రైతు సంక్షేమ కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహించి రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం 1 అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని రెడ్డి సంఘము నం.1 నూతన కమిటీ ఎన్నికలలో అధ్యక్షులుగా మన్నె సాయిరెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిట్యాల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి సందర్భంగా వారి మిత్రులు నూతనంగా ఎన్నికైన ఇరువురిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో కడారి రమేష్, పాలకుర్తి శేఖర్,బోరెడ్డి కిషన్ రెడ్డి, బొమ్మెర శ్రీనివాస్,బోరెడ్డి నాగరాజు రెడ్డి,చెన్నుగారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక జీ, స్కూటీ ఎక్కడ ?"...

**- కాంగ్రెస్ హామీల అమలుపై కవిత వినూత్న నిరసనలి**



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 1:కాంగ్రెస్ ఇచ్చిన హామీల ఊసేలేదంటూ ఎత్తి చూపేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వినూత్నంగా నిరసన తెలిపారు.కాంగ్రెస్ హామీల అమలుపై వినూత్న రూపంలో కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. తెలంగాణాలో కాంగ్రెస్ హామీలలో ఒకటైన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వడంపై ఘిబ్లీ ఇమేజ్ తో ఇంస్టాగ్రామ్ లో ప్రియాంక గాంధీని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు."ప్రియాంక జీ, స్కూటీ ఎక్కడ ?" అంటూ ఇంస్టాగ్రామ్ లో తాను స్కూటీ మీనియేచర్ ని పట్టుకున్న ఘిబ్లీ ఇమేజ్ ను ఎమ్మెల్సీ కవిత పోస్ట్ చేశారు.

# ప్రజా పాలనా...! నియంత పాలనా....!

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్: -1కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టాదాన్ని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పాయల్ శంకర్ హెచ్ సి యు పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వం కెసిఆర్ కొకపేట ఆస్తుల తాకట్టు పెడితే రేవంత్ కెసిఆర్ జుట్లే నుండి ఎల్లిండని ఏద్దేవా చేసారు. ఏకంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెట్టడాన్ని చుస్తే గత ప్రభుత్వంనికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాత్రికి రాత్రే వందల జెసిబి లతో చెట్ల కూల్చివేతలు చేస్తుంటే అక్కడ ఉన్న మూగజీవుల ఆర్తనాథాలు





ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదా అని ప్రశ్నించారు.ప్రశ్నించే గొంతుకులపై నిర్భందాలు విధిస్తూ హౌస్ అరెస్ట్ లు చేస్తూ విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తూ ఒక నియంతల రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని ప్రజా అవసరాలకు లైబ్రరిలు, హాస్పిటల్, స్కూల్, పార్కులు కట్టాలన్నా కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే విలువైన హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న భూములపై కన్నేసి గుంట నక్క మాదిరి వ్యవహారిస్తున్నారు.గుంట నక్కల వ్యవహారిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఈ రోజు సెంట్రల్ యూనివర్సిటీ భూములు రేపు తెలంగాణను తాకట్టు పెట్టి ఇటలీకి పారిపోయిన ఆశ్చర్యం లేదు అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సెంటు అమ్మిన ఊరుకునేది లేదని ప్రజా ఉద్యమంగా మార్చి సెక్రటేరియట్ ముట్టడిస్తాం అని హచ్చరించారు.సెంట్రల్ యూనివర్సిటీ భూములు సందర్శిస్తాం అంటే ఎమ్మెల్యేల పై నిర్భందాలు విధిస్తూ అరెస్ట్ చేయడం చుస్తే ఇది ప్రజాస్వామ్యమా, నియంత పాలనా%ౌ%! అర్థం కావట్లేదు అన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తులు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 1:నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పొందేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో నేరుగా దరఖాస్తులు అందించవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను అన్ని ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఫోన్ నెంబర్ ను జత చేసి ప్రజా పాలన సేవా కేంద్రాలలో అందించాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం ఆఫ్ లైన్ విధానంలోనూ నేరుగా దరఖాస్తులు అందించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అన్నారు. అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, సరైన విధంగా దరఖాస్తులు చేసుకునేలా సిబ్బంది సహకారం అందిస్తారని అన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఇప్పటికే ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.

# స్వగ్రామంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ముప్ప గంగారెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:- 1నిజామాబాద్ మార్కెట్ కమిటీచైర్మన్ ముప్ప గంగారెడ్డి తన స్వగ్రామమైన మోపాల్ మండలం ముదక్ పల్లిలో సన్నబియ్యం పంపిణీని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ సన్న బియ్యం పంపిణీ చేపడుతూ పేదల పక్షాన నిలిచారన్నారు.



# హెగ్డోలిలో ఆకట్టుకున్న కుస్తీ పోటీలు..

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1.పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. తరతరాల నుంచి వస్తున్న సాంప్రదాయాని గ్రామ పెద్దలు కుస్తీలను నిర్వహించారు. వివిధ గ్రామాలనుండి వచ్చి ప్రజలు వచ్చి తిలకించారు. మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన మల్లయోధులు కుస్తీల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన మల్లయోధులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పుప్పాల శంకర్, ఉమాకాంత్ దేశాయ్, నాగం సాయిలు, రాంబాబు, సంగమేశ్వర్ గ్రామ ప్రజలు వివిధ గ్రామాల కుస్తీ పోటీల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా స్థానికసంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యాచరణ...





నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 1:ఈరోజు నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన తరువాత మొదటిసరి నూతన కార్యవర్గ సమావేశం కాంగ్రెస్ భవన్ లో నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంఛార్జ్ లు రంగనాథ్ మరియు వెంకట రామారావు హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువజన కాంగ్రెస్ పార్టీ లో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతి కార్యక్రమంలో ముందుండాలని అన్నారు .వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని తీర్మానం చేసారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేస్తున్న అభివృద్ధి పనులను అమలు చేస్తున్న పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకొరకు కృషిచేయాలని వారు తెలిపారు.పార్టీ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని అన్నారు .కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శులు విక్కీ యాదవ్ , నరాల నీహార్ ,జిల్లా ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్ , ప్రధానకార్యదర్శులు నరేందర్ గౌడ్,ఆదిత్య పాటిల్ ,ఇర్ఫాన్ ,రాజు గౌడ్ , రాషేద్ ,ముద్దసిర్ మరియు నియోజికవర్గ అధ్యక్షులు,మండల అధ్యక్షులు , కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్**



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, ఏప్రిల్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండమండల కేంద్రం లోని 19వ రేషన్ దుకాణంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షబ్బీర్ అలీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ పేదవాడి కడుపునింపడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఖజానా దివాలా తీసినప్పటికీ ఇచ్చిన హామీ లన్నింటిని ఒక్కోటిగా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారామ మధు నాయకులు శంకర్ రెడ్డి నర్సారెడ్డి శ్రీకాంత్ కోపరేటివ్ చైర్మన్ నాగరాజు రెడ్డి రామస్వామి గౌడ్ నల్ల శ్రీనివాస్ గోపాల్ రెడ్డి సిద్ధారెడ్డి కొండ అంజయ్య శమీ నాగవరపు రాములు పులబోయిన రమేష్ మరి శేఖర్ రాజేందర్ రాజు బాల్రాజ్ నర్సింలు నరేష్ నహీం కలీం తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో కొత్త మోసం..!?

## వారు ఉపయోగిస్తున్న కొత్త ట్రిక్ ఇదే - జంప్ ట్రిక్ అంటే ఏమిటి? - ఇది ఎలా జరుగుతుంది..?




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్01

పెట్రోల్ బంక్ వద్ద డిస్పెన్సర్ మీటర్ '0' చూపిస్తే, మీరు చెల్లించినంత ఇంధనం వస్తుందని అనుకుంటే జాగ్రత్త! 'జంప్ ట్రిక్' అనే కొత్త పద్ధతితో కస్టమర్లు మోసపోతున్నారు. ఈట్రిక్ ద్వారా చెల్లించినదాని కంటే తక్కువ ఇంధనం వినియోగదారులకు అందిస్తున్నారు. గతంలో కొందరు బంక్ యజమానులు ఈ స్కామ్ కు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. అయినా కొందరు తెలివిగా మళ్లీ మళ్లీ ఇదే మోసానికి పాల్పడుతున్నారు. దీని గురించి తెలియక చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. అసలు జంప్ ట్రిక్ అంటే ఏమిటి? దీంతో మీ జేబుకు చిల్లు ఎలా పడుతుంది అనే విషయాలు ఇక్కడ తెలుసుకోండి.

**జంప్ ట్రిక్ అంటే ఏమిటి..?**

ఇది పెట్రోల్ బంకుల్లో వినియోగదారులను ఏమార్చే ఓ సరికొత్త టెక్నిక్. చెల్లించిన డబ్బుకు తగ్గట్టుగా కాకుండా తక్కువ ఇంధనం అందించి కస్టమర్లను బురిడీ కొట్టించడమే వీరి లక్ష్యం. దీనిపై అప్రమత్తంగా ఉంటే ఈ మోసాల నుంచి బయటపడొచ్చు.

**ఇది ఎలా జరుగుతుంది..?**

ఇంధనం నింపేటప్పుడు మీటర్ సాధారణంగా నెమ్మదిగా పెరగాలి. కానీ ఈ ట్రిక్‌లో, ప్రారంభంలోనే మీటర్ 0 నుంచి ఒక్కసారిగా 10, 20 వంటి సంఖ్యలకు చేరుతుంది. దీంతో కస్టమర్లు పూర్తి ఇంధనం పొందుతున్నామని గుడ్డిగా నమ్ముతారు. దీనికి మెషిన్‌లో మార్పులు చేసి, రీడింగ్‌ను అధికంగా చూపేలా సర్దుబాటు చేస్తారు.

**ఈ చిట్కాలు పాటించండి**

**మీటర్‌పై నిఘా ఉంచండి:** ఇంధనం నింపే సమయంలో మీటర్‌ను గమనిస్తూ ఉండండి. రీడింగ్ అసాధారణంగా అనిపిస్తే వెంటనే సిబ్బందిని అడగండి.

**క్యాష్ ను ఇలా ఎంచుకోండి:** రూ. 500, రూ. 1000 కాకుండా రూ. 620, రూ. 1480 వంటి రేట్లు ఎంచుకోండి.

**5-లీటర్ పరీక్ష:** అనుమానం వస్తే,5-లీటర్ కొలత పరీక్ష అడగండి. ఇది ప్రతి బంక్‌లో ఉండే సర్టిఫైడ్ కొలత సాధనం.

**రసీదు తీసుకోండి:** ఎలక్ట్రానిక్ రసీదు తీసుకుంటే, ఇంధన మొత్తం, ధరను ధృవీకరించవచ్చు. విశ్వసనీయ బంకులు ఎంచుకోండి: పేరున్న పెట్రోల్ బంకులను ఎంపిక చేయడం సురక్షితం





# అసలు మనం ఎక్కడున్నాం?



కేరళలో తోటి విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై సినీ సెలబ్రిటీలు కూడా స్పందిస్తున్నారు. తాజాగా సమంత ఈ విషాదంపై తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి బయటకు వెల్లడిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోననే భయంతో చాలామంది మౌనంగానే బాధపడుతున్నారు.నిజానికి మనం అక్కడే విఫలం అవుతున్నాం. బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే, వాటి గురించిబయటకు వెల్లడించాలి. అప్పుడే సమాజం అండ లభిస్తుంది. అప్పుడే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిని మనం ఎదుర్కోగలం. అసలు మనం ఎక్కడున్నాం!?సమాజం మానసికంగా ఎంతో ఎదుగుతున్నా కూడా కొందరు మాత్రం మనసుల్లో ద్వేషమనే విషాన్ని నింపుకొని బతుకుతున్నారు. అలాంటి వ్యక్తుల కారణంగా ఓబాలుడు తన జీవితాన్ని అంతం చేసుకున్నాడు.సాటి మనిషిని హేళనగా చూడటం.. ర్యాగింగ్‌లకు తెగబడటం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన చెబుతున్నది. మన దగ్గర కఠినమైన చట్టాలున్నాయి. వాటిని మరింత కఠినతరం చేయాలి. ఘటనపై క్షుణ్ణంగా పరిశీలించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజానికి నేను చెప్పేదొక్కటే.. దయచేసి ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి..ప్లీజ్..' అంటూ ఉద్వేగంగా స్పందించారు సమంత.

# ప్రళయకాల రుద్రుడిగా ప్రభాస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకుతీసుకురాబోతున్నారు మేకర్స్. ఈసందర్భంగా మూవీ నుంచి సాలిడ్‌అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈచిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకు డు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది.హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే.



# మల్టీస్టారర్ కుదిరేనా?



ప్రస్తుతం మల్టీస్టారర్ ట్రెండ్ నడుస్తుంది. ఒకప్పుడు ఇద్దరు హీరోలు కలిసి నటించడం అంటే పెద్ద ప్రహసనం. ఇప్పుడైతే పరిస్థితులు అలాలేవు. స్టార్లు కలిసి స్క్రీన్‌షేర్ చేసుకునేందుకు ఓ రేంజ్‌లో ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ విషయంలో వెంకటేష్ అందరికంటే కాస్త ముందున్నారనే చెప్పాలి. ఆయన ఇప్పటికే మహేష్‌తో 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు', పవన్‌కల్యాణ్‌తో 'గోపాలా గోపాలా', రామ్‌తో 'మసాలా' సినిమాలు చేసేశారు. ఇక ఎన్టీఆర్, రామ్‌చరణ్ 'ఆర్ఆర్ఆర్' గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం హృతిక్ రోషన్‌తో మల్టీస్టారర్ 'వార్2' చేస్తూ తారక్ బిజీగా ఉన్నారు. రీసెంట్‌గా 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంలో బాలకృష్ణ కూడా చిరంజీవితో నటించేందుకు సై అనేశారు. ఇక దమ్మున్న కథలు తయారవ్వడమే తరువాయి. అలాంటి ఓ దమ్మున్న కథనే దర్శకుడు చందూ మొండేటి సిద్ధం చేసుకు న్నారట. అదొక కాప్‌స్టోరీ. నాగార్జున, వెంకటేష్‌ల కోసం ఆయన ఈ కథను రాసుకున్నారట. వారితో ఆ కథను తెరకెక్కించడం జీవితాశయంగా చందూ భావిస్తున్నట్టు సమా చారం. మరి చందూ మొండేటి లక్ష్యం ఎప్పుడు నెరవేరు తుందో.. తెరపై నాగ్, వెంకీలను ఒకేసారి చూసే భాగ్యం ఆడియన్స్‌కి ఎప్పుడు కలుగుతుందో చూడాలి.

# ట్రాన్సాక్షన్స్ చేసేటప్పుడు ఈ తప్పులు చేస్తే ఐటీ రైడ్ ఖాయం!



## లావాదేవీలు చేసేటప్పుడు కొన్ని విషయాలు పట్టించుకోం... అదే మన కొంప ముంచుతుంది...





తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 01:

మనం రెగ్యులర్ గా ట్రాన్సాక్షన్స్ చేస్తాం కదా, అయితే లావాదేవీలు చేసేటప్పుడు కొన్ని విషయాలు పట్టించుకోం.అదే మన కొంప ముంచుతుంది.మీరు చేసే చిన్న తప్పుల వల్ల ఐటీ రైడ్స్ లేదా నోటీసులు అందుకొనే ఛాన్స్ కూడా ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ఈ డిజిటల్ లావాదేవీల కాలంలో కూడా చాలామంది నగదును ఇష్టపడతారు. ఇలా నగదు మెయింటైన్ చేసేవాళ్లు తెలిసో తెలియకో కొన్ని తప్పులుచేస్తారు. వాటి వల్ల ఆదాయపు పన్ను శాఖ మీపై దృష్టి పెడుతుంది. డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చేస్తే ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టాలని కొంతమంది ఆదాయపు పన్ను శాఖ కన్నుగప్పడానికి నగదు లావాదేవీలు చేస్తారు. చిన్న మొత్తంలో కొనుగోళ్లు చేస్తే పెద్ద సమస్య కాదు. కానీ కొన్ని ఎక్కువ విలువైన లావాదేవీలు ఐటీ శాఖ నుంచి నోటీసులు అందుకొనేలా చేస్తాయి.

సాధారణంగా చాలా మంది ఈ పని చేస్తారు. బ్యాంకు ఖాతాలో పెద్ద మొత్తంలో డబ్బు డిపాజిట్ చేస్తారు. ఒక వ్యక్తి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే బ్యాంకు ఐటీ తెలియజేయాలి. అలా చేయకపోతే ఫైన్ పడుతుంది. ఇది సింగిల్, మల్టిపుల్ ఖాతాలకు కూడా వర్తిస్తుంది.

ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు సాధారణంగా మీరు రూ.30 లక్షలు




లేదా అంతకంటే ఎక్కువ నగదు చెల్లిస్తే, రిజిస్ట్రార్ ట్యాక్స్ అధికారులకు తెలియజేయాలి.లేకపోతే మీకు ఆదాయపు పన్ను శాఖ అధికారుల నుంచి నోటీసులు అందుతాయి.

మీరు సక్రమమైన మార్గంలోనే ఆ ఆస్తిని సంపాదించామని ఆధారాలు చూపకపోతే మీరు చట్టపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో బ్లాక్ మనీ వాడకుండా చూడటానికే అధికారులు ఈ క్రాస్ చెకింగ్ చేస్తుంటారు.

చివరగా క్రెడిట్ కార్డ్ బిల్లులు లేదా పెట్టుబడులకు పెద్ద మొత్తంలో నగదు చెల్లించడం కూడా ఆదాయపు పన్ను శాఖ పరిశీలనకు వస్తుంది. అంటే ప్రస్తుత రోజుల్లో అంతా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి కదా.. వాటిని చేస్తే ఎలాంటి సమస్యలు రావు.

కాని భారీ మొత్తంలో నగదు లావాదేవీలు చేస్తే అధికారుల నుంచి నోటీసులు అందుకోక తప్పదు. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే బ్యాంకు ద్వారా లావాదేవీలు చేయడం మంచిది.

# అడవి బిడ్డల కష్టం తీరేదెన్నడు?

పల్లె ప్రాంతాల్లోని జనాల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదు. నిధులతో కూడిన అనుమతుల్లో జాప్యం కారణంగా అటవీప్రాంత వాసులకు వైద్యం గాల్లో దీపంలా మారింది. తొమ్మిదేళ్ల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయడమే తప్ప భవన నిర్మాణానికి అడుగులు పడకపోవడం ఈ ప్రాంతవాసులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. గతేడాది స్థల సేకరణతో గ్రహణం వీడిందనుకున్నప్పటికీ ఎన్నికల కోడ్ రూపంలో అడ్డంకులు ఎదురయ్యాయి. వీర్నపల్లి మండలంలో 17 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 20 వేలకు పైగా జనాభా ఉన్నారు. అన్నీ అటవీ గ్రామాలే కావడంతో ఇక్కడ గిరిజన జనాభా అధికంగా ఉంది. ప్రస్తుతం రెండు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా జనాలకు వైద్య సేవలు అందుతున్నాయి. అప్పటి ఎంపీ బి.వినోద్‌కుమార్ వీర్నపల్లిని దత్తత తీసుకున్నారు. అటవీ గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 2015 సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించారు. ప్రభుత్వ భూములు అందుబాటులో లేకపోవడంతో ఏళ్ల తరబడి నిర్మాణానికి అడ్డంకులు ఎదురయ్యాయి. దీంతో భవన నిర్మాణానికి నిధుల కేటాయింపు జరగలేదు. కలెక్టర్ అనుమతితో గతేడాది అటవీశాఖకు చెందిన రెండెకరాల స్థలాన్ని భవన నిర్మాణానికి అప్పగించారు. రూ. 1.7 కోట్లు భవన నిర్మాణానికి అవసరమవుతా యని వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. తర్వాత ఎన్నికల కోడ్ కారణంగా నిధుల కేటాయింపు, నిర్మాణానికి అనుమతులు లభించలేదు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసింది. ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు నిర్మాణంపై దృష్టి సారిస్తే ఇక్కడి జనాలకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఉంది. ఇక్కడి ప్రాంతవాసులు వాతావరణ మార్పుల కారణంగా వచ్చే కాలానుగుణ వ్యాధులు సంక్రమిస్తే మెరుగైన వైద్యం పొందడంలో కొంత ఆలస్యమవుతుంది. గర్భిణులు నెల వారి తనిఖీలకు ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పురిటి నొప్పులతో బాధ పడే క్రమంలో ఆసుపత్రి దగ్గర్లో లేక మధ్యలోనే ప్రసవం జరిగిన ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## మాటిచ్చి మోసం చేయడం
# ముఖ్యమంత్రికి అలవాటుగా మారింది...

### - తన్నీరు హరీశ్ రావు, మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే.



నంగునూరు, ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక):ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రైతు భరోసా పై ప్రభుత్వ వైఖరిని ఎక్స్ వేదికగా మంగళ వారం ఎండగట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయా తేదీల్లో మాట్లాడిన వీడియోలను ట్యాగ్ చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురు చూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది.రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. "దసరాకు ఇస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు. కొత్త సంవత్సరం రైతులకు చేదు అనుభవాన్ని మిగుల్చింది ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం" అని విమర్శించారు. "కేసీఆర్ గారు నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు. డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు"అని దుయ్యబట్టారు. "ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అంటూ కడిగిపారేశారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైనది

### - దేశంలో ఎక్కడా లేనటువంటి ఒక బృహత్ కార్యక్రమం.
### - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక): రేషన్ షాప్ లలో సన్న బియ్యం పంపిణీ అనే ప్రక్రియ ఒక చారిత్రాత్మకమైనది. ఇది మన దేశంలో ఎక్కడా లేనటువంటి ఒక బృహత్ కార్యక్రమం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని బేడ బుడగ జంగాల 18వ వార్డులో గల రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం17263 చౌక ధరల దుకాణాలలో 2 లక్షల 91 వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది రోజున ప్రారంభించామని చెప్పారు. నిరుపేద ప్రజలు ఆరోగ్యంగా ఉంచడం కోసం మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుపేదల సైతం సన్న బియ్యం తింటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా సంఘాలకు సంబంధించి కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.500 రూపాయలకే గ్యాస్ అందజేస్తున్నాం... ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం అందజేస్తున్నాం.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం చెప్పామో.. అదేవిధంగా పనిచేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున రైతులకు రైతు రుణమాఫీ చేశామని, నిరుపేద ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో కెళ్ళి అన్ని రకాల పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ సన్న బియ్యం తీసుకుంటున్న ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలో 686 రేషన్ షాప్ లు సన్న బియ్యం అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని... నాణ్యతతో కూడిన సన్న బియ్యం అందించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇదివరకే పాఠశాలల్లో, గురుకులాల్లో సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రైతుల వద్ద సన్న బియ్యం కొనుగోలు చేసి మిల్లర్లకు పంపించి సన్న బియ్యం తయారు చేసి వాటిని రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. ఎక్కడ ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా చూసుకోవడానికి అన్ని రకాలుగా పని చేస్తున్నామని, మన రాష్ట్రంలో గల సన్న బియ్యం నాణ్యత బాగా ఉంటుంది... అందుకే వివిధ దేశాలు సైతం అడుగుతున్నాయన్నారు. కొత్త రేషన్ కార్డులు అందించడం... పాత రేషన్ కార్డులలో సభ్యులను చేర్చడం మార్పిడి చెయ్యడం వంటి ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తుదారులకు ఇపుడు సన్న బియ్యం తీసుకోబోతున్నారని అన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్నా అప్లికేషన్లు సైతం అన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ ప్రజాపాలన సేవ కేంద్రాలను ఉపయోగిఎంచుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పతకం కింది 50 వేలు నుండి 4 లక్షల వరకూ సబ్సిడీ రుణాలు అందించబోతున్నట్లు చెప్పారు. బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ వారికి సువర్ణ అవకాశం అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.లింగ మూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, డీసీ ఎస్ ఓ తనూజ, డి సి ఎస్ డి ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని
# తొలగించే ప్రయత్నాలు మానుకోవాలి....



నంగునూరు, ఏప్రిల్ 01(తెలంగాణ పత్రిక):రోడ్డుకు అడ్డుగా ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలను విరమించుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవిలయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్, మరియన్న లు హెచ్చరించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామములో నిరసన వ్యక్తం చేసి, అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముండ్రాయి గ్రామంలో సిద్దిపేట హనుమకొండ రహదారిపై ఐదు గ్రామాల కూడలిలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం గత 16 సంవత్సరాల కిందట వేలాది ప్రజల ఆమోదంతో ఆవిష్కరించారని చెప్పారు. అంబేద్కర్ విగ్రహంతో ఈ రహదారిపై ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. కొందరు అగ్రకులాల వారు విగ్రహాన్ని తొలగించాలని ప్రయత్నాలు చేయడం జరుగుతోందని చెప్పారు. సిద్దిపేట హన్మకొండ రహదారి విస్తరణ పేరిట విగ్రహాన్ని తీసివేయాలనే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. విగ్రహం ఉన్న చోట రహదారిపై అన్ని రకాల వాహనాలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా వెళుతున్నాయని తెలిపారు. రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేదన్నారు. విగ్రహాన్ని తొలగించకుండా విగ్రహం చుట్టూ సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన స్థానిక శాసన సభ్యులు హరీశ్ రావు, ఇతర ప్రజాప్రతినిధులపై అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా చూసుకొవాల్సిన పూర్తి బాధ్యత ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కందికట్ల రాజు, నాయకులు సంజీవ్, దేవులపల్లి బాలరాజు, ఆరెపల్లి కనకయ్య, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల సన్నబియ్యం

### - 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మెర్గు రాజు



సిద్దిపేట, ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యమాన్ని సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డి పల్లిలో 1 వ వార్డు మాజీ వార్డు సభ్యులు, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మెర్గు రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. సంపన్నులు తినే బియ్యాన్ని నేడు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఒక్కొకరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుంది అన్నారు. రేషన్ డీలర్ లు సమయ పాలనతో ప్రజలకు అందించాలని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుంది అని,ఇట్టి అవకాశాన్ని వార్డ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్న బియ్యంతో ప్రతి పేద వారి కలని సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్ల పద్మాకర్ రెడ్డి, పినింటి రాజిరెడ్డి,రాంరెడ్డి,మెరుగు హరికృష్ణ, బండి బాబు, కోటగిరి రాజు,తటికొండ రాజు,రేషన్ డీలర్ బండారుపల్లి భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ తదతరులు పాల్గోన్నారు.

# బార్ అసోసియేషన్ లో షీర్ ఖుర్మా ఏర్పాటు

### - బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి, న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01, (తెలంగాణ పత్రిక): సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ న్యాయవాదుల కొరకు రంజాన్ పండగ సందర్భంగా మంగళవారం షీర్ ఖుర్మా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది జి హన్మంతరెడ్డి, వినీలరెడ్డిలు నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రంథాలయ కార్యదర్శి మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ ను, జెయింట్ సెక్రటరీ ఫర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ టి శ్రీనివాస్ ను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, డి నారాయణ, దేవిదాస్ నాయక్, ఆర్ శ్రీనివాస్, జి నరసింహ, సుభాష్ చందర్, నర్సింలు, శ్రీకాంత్, రవి కుమార్, కె రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం.....

### - కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు బాసిత్ పటేల్



రాయికోడ్, ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా సుమారు 2.85 కోట్ల పేదలకు సన్న బియ్యం అందించడం చారిత్రత్మకం అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు బాసిత్ పటేల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరూర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం తెలుగు సంవత్సరం ఉగాది రోజున ప్రారంభించడము గొప్ప నిర్ణయం అన్నారు. ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నారని చెప్పారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85 శాతానికి పైగా దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ.10 నుంచి రూ.13లకు విక్రయించడమో లేక డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొతం తీసుకుని వెళడం జరిగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించిందని చెప్పారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిందన్నారు. ప్రజలు తినని దొడ్డు బియ్యాన్ని రూ.10,665 కోట్లు వెచ్చించి పంపిణీ చేయడం కంటే అదనంగా మరో రూ.2,800 కోట్లు వెచ్చించి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ఉచిత బియ్యం పథకం సద్వినియోగం అవుతుందని అధ్యయనంలో తేలిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 8న" బందారం కథలు "పుస్తకావిష్కరణ సభ.!

### - హాజరకానున్న ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్.




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక) ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన కథా సంపుటి "బందారం కథలు" పుస్తకం ఆవిష్కరణ సభ ఈ నెల 8 న సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ప్రముఖ రచయిత పప్పుల రాజిరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, గౌరవ అధ్యక్షుడు తోట అశోక్, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, కవి గంభీర్ రావుపేట యాదగిరి, మరసం ఉపాధ్య క్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్, కవి మధుసూదన్ రెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రఖ్యాత రచయిత, కవి డాక్టర్ నందిని సిధారెడ్డి కవిగా సాహిత్య ప్రపంచం లో తనదైన చెరగని ముద్ర వేశాడని అన్నారు. ఆయన స్వగ్రామమైన బందారంలో తన జీవిత అనుభవ సారాన్ని కథలుగా మలిచి "బందారం కథలు" పేరిట విలువరించారని తెలిపారు. ఈ కథా సంపుటి ఆవిష్కరణ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రముఖ గాయకుడు, కవి, శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా హాజరావుతారని తెలిపారు. రచయిత వి.శంకర్ పుస్తక పరిచయం చేస్తారని తెలిపారు. సభలో ప్రముఖ రచయితలు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో సాయంత్రం 4:30 కి ఈ సాహిత్య సభ ప్రారంభం అవుతుందని కవులు, రచయిత లు, సాహిత్య కారులు, గాయకులు, కళాకారులు సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### . సన్న బియ్యం పంపిణీ చేసిన మండల, రామంచ కాంగ్రెస్ నాయకులు



చిన్నకోడూర్, ఏప్రిల్ 01,( తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేదలపై చిత్తశుద్ధితో ప్రతి పేదవాడు పేదవాడిగానే మర నించొద్దని, ప్రతి పేదవాడి కనీస అవసరమైన తినే తిండి విషయంలో పేదవాడి కలగా మిగిలిపోయిన సన్న బియ్యం తినాలని కోరిక దశాబ్దాల కళా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారని చిన్నకోడూరు మండల, రామంచ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండలంలోని, రామంచ గ్రామపంచాయతీ రేషన్ షాపులో నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరి కృష్ణ, చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండలం, రామంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య, ఎడ్ల రాజా వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతల దత్తు, దూది ఎల్లారెడ్డి, పేర బోయిన కనకరాజు యాదవ్, నర్సింలు, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజమైన కార్యకర్తలే నా బలగం.. గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బండారి కొమురయ్యను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం రోజున అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. కార్యకర్తలు నా బలం బలగమని మొగుళ్ళ పల్లి కి చెందిన బండారి కొమరన్న గత 15 సంవత్సరాలుగా నా వెంటే ఉంటూ నిజమైన విశ్వాసం విధేయతతో పార్టీలో పనిచేస్తూ తన మృదుస్వభావంతో. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తు మంచి వ్యక్తిత్వం కల కార్యకర్త బండారి కొమరన్న అని ఎమ్మెల్యే బండారి కొమురయ్యను భుజం తట్టి అభినందించారు ప్రతి కార్యకర్త విజయంలో నన్ను ముందుంచి నా వెనకాలే ఉంటూ నాకోసం పార్టీ కోసం విధేయులుగా పనిచేస్తున్న కార్యకర్తలను ఎన్నడూ మర్చిపోనని కార్యకర్తలందరూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి సమిష్టిగా పని చేయాలని సూచించారు.

# నేటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01 తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ యాదాద్రి భువనగిరి విద్యా విభాగం తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి దశలవారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి, 23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని,లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ప్రభుత్వం స్పందించకపోవడంతో పరీక్షల బహిష్కరణ ప్రభుత్వం,అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు గత నాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయానికి యాజమాన్యాలు సిద్ధమైనట్లు వెల్లడించారు.విద్యార్థుల నుంచి ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా నాలుగేళ్లుగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. దీంతో అధ్యాపకుల జీతాలు, భవనాల రెట్లు,కరెంట్ బిల్లులు, మున్సిపల్ ట్యాక్స్‌లు,యూనివర్సిటీ వివిధ ఫీజులను అప్పులు చేసి చెల్లించినట్లు తెలిపారు.ఇప్పటికే లక్షల రూపాయల అప్పులు అయ్యాయని, ఇక అప్పుచేసి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతోనే చేసేదేమి లేక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.ఆరు నెలలుగా వేతనాలు లేవు యాదాద్రి భువనగిరి జిల్లా మరియు ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంజీయూ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, మాజీ ఓఎస్డీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని



కలిసి అధ్యాపకులు తమ గోడు వెలిబుచ్చారు. వేతనాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమల కృష్ణయ్య మరియు యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు యాకుబ్ బాబా తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను, అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అధ్యాపకులు ఉన్నారు. రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ అని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడిగా నిర్ణయం తీసుకొని తెలియజేశారు.

# పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలి

## వలిగొండ మండలం మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 1: వలిగొండ మండల కేంద్రంలో వాకిటి పద్మ అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహయంలో పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నారని తెలిపారు, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బడ్జెట్రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని మీడియాతో మాట్లాడినారు .

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించినజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ ఒకటి (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్. ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు.ని ఎస్పీ. ఘనంగా సత్కరించడం జరిగింది.పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు గారి సేవలు మరువలేనివని అన్నారు.అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ ని మరియు అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వజ్జ రామయ్య.ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని




అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ.కి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలానికి నిరసనగా రేపు జిల్లా వ్యాప్త నిరసనలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 1( తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కేంద్ర విద్యాలయమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 400 ఎకరాల భూమిని ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిలో అత్యంత విలువైన అటవీ సంపద, ఖనిజ సంపద, వందల సంఖ్యల్లో జంతు జాతులు, పక్షులు ఉన్నాయని, ఈ భూముల్లో పదుల సంఖ్యలో జెసిబి లతో , బుల్డోజర్లతో మొక్కలను తీసేసి భూమిని చదును చేస్తున్నారని దీనితో యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బ తినే ప్రమాదం ఉందని, జీవవైవిధ్యం దెబ్బతిని అనేక పక్షి,జంతు జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పగించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రజేస్తుందన్నారు. యూనివర్సిటీ భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ప్రవేశించి రాత్రికు ళ్ళ జెసిబి లతో అడవిని చదును చేయడాన్ని ఖండించిన విద్యార్థులను




అక్రమంగా లాకెళ్లి అరెస్టులు చేయడం, నిర్బంధించడం ఎలా ప్రజాపాలన అవుతుంది అని ప్రశ్నించారు?. విద్యార్థులపై లాఠీ జార్జి చేశారని, విద్యార్థినిల జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్ళారని అన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి రాష్ట్ర పిలుపు లేకున్నా విద్యార్థులను ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అక్రమ అరెస్టులు నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్టు తెలిపారు.

# సన్న బియ్యం ఇచ్చేది కేంద్రమే

## బిజెపి మాజీ మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయ్ కుమార్

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:సన్న బియ్యం పంపిణీలో కేంద్రానికి సంబంధమే లేనట్టుగా రాష్ట్ర ప్రభుత్వం మోడీ ఫోటోను ముద్రించకపోవడాన్ని బిజెపి నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షులు విజయకుమార్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం, రూ 10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవి. రైతుల వద్దనుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది, ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది. పేదలకు ఇచ్చే సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ?10 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది, మిగితా ?40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అన్నారు, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడుస్తున్న ఇంతవరకు కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు గాని కేంద్రం ఇచ్చే సన్న బియ్యాన్ని మేము ఇస్తున్నాం అని చెప్పుకోవడాన్ని ఏమనాలో ఈ రాష్ట్ర ప్రభుత్వం



చెప్పాలన్నారు. రాష్ట్రం ఇచ్చే పథకాల్లో అన్నింటిలో కేంద్రం వాటా ఉంటుందని ప్రజలందరికీ తెలుసని వారి మాయ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని స్థానిక ఎన్నికల కోసమే మీరు చేస్తున్న డ్రామాలు అని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్తారన్నారు.

# ప్రభుత్వం అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలి

## విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీ చార్జిని ఖండిస్తున్న ఎం సి పి ఐ (యు) పార్టీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మా ఏప్రిల్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) కు సంబంధించిన, 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న, హెచ్ సి యు. విద్యార్థి సంఘాల నాయకులపై లాటి చార్జి చేసి, అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎం సిపిఐ(యు) పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎం సి పి ఐ. (యు) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. భవిష్యత్ తరాల విద్యార్థుల అవసరాల కోసం ఉపయోగపడే, హెచ్ సి యు భూములను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. అర్ధరాత్రి దొంగ చాటుగా జెసిబి, డోజర్లు ఉపయోగించి చదును చేస్తుంటే, దానిని అడ్డగిస్తున్న విద్యార్థులను అరెస్టు చేసి, భయభ్రా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించి, నేడు అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాలయాల భూముల ను వేలం వేయడం అంటే, రెండు పార్టీలు కూడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసే విధానాన్ని అవలంబిస్తున్నాయని, గత ప్రభుత్వం నేటి ప్రభుత్వ పాలకులకు ఎలాంటి తేడా లేదని, దొందు దొందేనని అర్థమవుతుందని తెలియజేస్తూ, రాష్ట్రంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు ఆలోచించి ప్రజల ఆస్తులను




కాపాడుకొనుటకు ప్రజా ఆందోళన నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష కమ్యూనిస్టు ప్రజా సంఘాలు, సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) విద్యార్థుల ఆందోళనకు అండగా ఉన్నందుకు, వామపక్ష కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని, అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ( ఐక్య) ఎం సి పి ఐ (యు) మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ హెచ్చరించారు.

# అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ల ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01 యువతీ యువకులు డ్రగ్స్ కు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. రాజారాం తెలిపారు.కళాశాలలో తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను శనివారం ఉదయం ఆవిష్కరించారు.యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము చేపట్టారు.యువత మత్తులో చిత్తు కావొద్దని పేర్కొన్నారు.విద్యార్థులు తెలిసి తెలియక మత్తు పదార్థాలు / డ్రగ్స్ బారిన పడి ఆరోగ్యాన్ని,భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ సందర్భంగా %యవశ్రీఖఅస్త్రుఖుఖు ాాత్అ చీఖుతీఎశీఅఎం దీబతీముబ (ు+ూాచీదీ%) రూపొందించిన పోస్టర్లను ప్రిన్సిపాల్ ,ఆంటి నార్కోటిక్స్ బ్యూరో కోఆర్డినేటర్ ,అధ్యాపకులు ఆఫీస్ సిబ్బంది తో కలిసి విద్యార్థుల సమక్షంలో కళాశాలలో ఆవిష్కరించారు.తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియచేసి షెడ్యూల్ ప్రకారం వాటిని నిర్వహిస్తామని యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.రాజారాం,యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మల్లేశం,డాక్టర్ సి హెచ్ జానయ్య, డాక్టర్ బి. రవిందర్,ఎస్.నాగమణి, డాక్టర్ జ్యోతి,డాక్టర్ జె.భారతి ఎమ్. విద్యాసాగర్,డాక్టర్ ఎన్.ముత్యాలు, పి.సహజ,జి.నర్సయ్య,ఎం.బాలరాజు,విదార్దులు ఇందు,ఉష,అపూర్వ,చైతన్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి పరీక్షల మెగా వైద్య శిబిరం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1గత రెండురోజులుగా నేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత షుగర్, బీపీ వ్యాధుల పరీక్షల శిబిరాల సందర్భంగా సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఉరుకుల పరుగుల దైనందిన జీవితం, మారుతున్నజీవనశైలితో గణనీయసంఖ్యలో షుగర్, బిపి వ్యాధుల బారిన పడుతున్నారని ఇది ఆందోళన కరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం హెచ్చరించిందని కాబట్టి సమస్త మానవాళి ఇట్టి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన పెంచుకోవాలని ఆరోగ్యకరమైన జీవన విధానం, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని,ఒత్తిడి ఆందోళనలను నివారించే శారీరకశ్రమ, వ్యాయామం,యోగ, ధ్యానం సాధనల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు కార్యక్రమంలో కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు కుండా సత్యనారాయణ కర్రీ సూర్యనారాయణ రెడ్డి పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్ కందిబండ శ్రీనివాసరావు సభ్యులు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి బసవ కోటేశ్వరరావు ల్యాబ్ రవి గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలకు చెక్

ఏలూరు:జీలుగుమిల్లి పోలీసు సర్కిల్ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నట్లు కేసులు నమోదు కావడంతో దొంగలను పట్టుకునేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. మర్లగూడెం శివారులో ముగ్గురు ద్విచక్ర వాహనంపై వెళుతూ అనుమా నాస్పదంగా కనిపించగా బుట్టాయగూడెం ఎస్సై దుర్గామహేశ్వరరావు,
సిబ్బంది వారిని ఆపి తనిఖీ చేశారు. సంచిలో 10 కిలోల రాగి తీగ, ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టేందుకు ఉపయో గించే పరికరాలు దొరికాయి. అదుపులోకి తీసుకుని విచారించగా.. జల్సాలకు అలవాటుపడి జీలుగుమిల్లిలో స్థావరం ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొట్టి రాగి తీగలు చోరీ చేసినట్లు తెలిపారు.

# సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో

## శాశ్వతంగా నిలచిపోవాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01 సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు.కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. 210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వా పురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు.ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా,గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని,ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కూడా కట్టిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని అన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు,ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని,ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని,ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు.నీళ్ల ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని, పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని ,పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని,అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఇకు అంటే మహిళా,మహిళ అనేది ఇంటికి ఒక బాధ్యత,ఇంట్లో ప్రతి బాధ్యతలను అన్ని మహిళలకే తెలుసు కాబట్టి గతంలో పరిస్థితి ఇప్పుడు పరిస్థిది ఆలోచించి దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజల ఇబ్బందులను గమనించి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించి పేదలు కడుపు నిండా అన్నం తినే కార్యక్రమం ప్రారంభించడం



జరిగిందని, ఎంత ఖర్చు అయినా పేద ప్రజలకు కావలసింది అన్నం, బట్టలు, ఇండ్లు కావున వారి కడుపు నింపడమే ప్రభుత్వం ఒక లక్ష్యమనిఇండ్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ... పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయం అని అందుకోసం మన జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల 76 వేల 188 మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందించడం జరుగుతున్నది,దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని,ప్రభుత్వం పేద వారి కోసం ఆలోచించి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి 500 రూపాయలు బోనస్ ఇచ్చి అనేక రైతాంగాన్ని నుంచి కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క లభిధరులకు ఈ సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేయదని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్ ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత,డిఎం సివిల్ సప్లై హరికృష్ణ,సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం అవసరం.. రైతన్నకు ప్రభుత్వ చేయూత తప్పనిసరి



న్యూఢిల్లీ: వ్యాపార, పారిశ్రామిక రంగాలు ఎంతలా విస్తరిస్తున్నా ఇప్పటికీ భారత్.. వ్యవసాయ ప్రధాన ఆధారిత దేశమేనని తాజా ఆర్థిక సర్వే చెప్పకనే చెప్పింది. కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని చిన్నచూపు చూస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగం వృద్ధే.. దేశ ఆర్థిక లక్ష్యాల సాధనకు కీలకమని కుండ బద్దలు కొట్టింది. ఇంకా చెప్పాలంటే అధికారం కోసం రైతులకు ఎడాపెడా హామీలిచ్చి మోసం చేయడం.. దేశ వృద్ధిరేటును పరోక్షంగా అడ్డుకున్నట్టేనన్న సంకేతాలను ఈ సర్వే ఇవ్వడం గమనార్హం. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్న క్రమంలో ఆర్థిక సర్వే విడుదలైంది.

ముఖ్య ఆర్థిక సలహాదారు వీ అనంత నాగేశ్వరన్ నేతృత్వంలోని బృందం రూపొందించిన ఈ సర్వేను లోక్‌సభలో మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇక ఇందులో భారతీయ వ్యవసాయ రంగంలో ఆశించిన స్థాయిలో ఉత్పాదకత ఉండటం లేదన్న ఆందోళన వ్యక్తమైంది. ప్రస్తుతం దేశంలో తృణధాన్యాల ఉత్పత్తి ఎక్కువగానే జరుగుతున్నా.. ఇతర దేశాలతో పోల్చితే మాత్రం పంట దిగుబడులు తక్కువేనన్నది. పెరుగుతున్న ఆహార అవసరాల దృష్ట్యా వ్యవసాయ రంగంలో ఉత్పాదకత మరింత మెరుగుపడాల్సి ఉన్నట్టు ఈ సందర్భంగా సర్వే అభిప్రాయపడింది.

మద్దతు ధరలు ఉండాల్సిందే: రైతుల కష్టానికి తప్పక లాభం దక్కాల్సిందేనన్న ఆర్థిక సర్వే.. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర ఉండాల్సిందేనని చెప్పింది. అంతేగాక రైతులకు బ్యాంకింగ్, ఇతర సంస్థాగత రుణ సదుపాయాలను కల్పించాలన్నది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర కార్యకలాపాల దిశగా అత్యధికులు అడుగులు వేస్తున్నారన్న సర్వే.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే దీనికి పరిష్కారంగా పేర్కొన్నది. అప్పుడే అంతా మళ్లీ వ్యవసాయంలోకి దిగుతారన్నది. ఉత్పాదకత పెరగడానికి ఇది చాలా ముఖ్యమని కూడా నొక్కిచెప్పింది. దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాదాపు ఐదో వంతు వృద్ధిరేటు ఇక్కడి నుంచే వస్తున్నది మరి.

ద్రవ్యోల్బణంపై..: ఆహార ద్రవ్యోల్బణం.. కూరగాయలు, పప్పుధాన్యాల అధిక ధరలతోనే చోటుచేసుకుంటున్నదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ముఖ్యంగా టమాట, ఉల్లి ధరలు పెరిగిపోయాయని, గత కొన్నేండ్లలో ఉల్లి ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదని, దాంతో ధరలు ఎగబాకాయని పేర్కొన్నది. ఇక అననుకూల వాతావరణ పరిస్థితులు ఆహార ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయన్న సర్వే.. ఇప్పటికీ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో సాగు భూములు వర్షాధారంగా ఉండటమే దీనంతటికి కారణమని పేర్కొనడం గమనార్హం. తద్వారా సాగు నీటి ప్రాజెక్టులకు అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతనివ్వడం లేదని వాపోయినైట్టెంది. ఇక పంట దిగుబడులు వచ్చినా.. వాటిని మార్కెట్‌కు తరలించడం, నిల్వ చేయడం వంటి వ్యవస్థలు బలహీనంగా ఉన్నాయని, ఇవి కూడా ధరల పెరుగుదలకు దారితీస్తున్నాయంటూ ప్రభుత్వ అసమర్థతను ఎండగట్టింది.

ప్రత్యామ్నాయ పంటలు: కందిపప్పు, ఉల్లి, టమాట సాగు పెరగాలన్న సర్వే.. ఒకే రకం పంటలు కాకుండా రకరకాల పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ క్రమంలోనే ఉద్యానవన పంటల సాగు పెరగాలన్నది. అలాగే పశు సంపద పెరగాలని, మత్స్య, కోళ్ల పెంపకాలకు పెద్దపీట వేయాలని కూడా చెప్పింది. మొత్తానికి ద్రవ్యోల్బణం విజృంభణ, దేశ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రతికూల ప్రభావం నడుమ సర్వేలో వ్యవసాయ రంగం బలోపేతానికి పేర్కొన్న సూచనలు ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్నే సంతరించుకుంటున్నాయి. ఎగబాకుతున్న ఆహార ద్రవ్యోల్బణం.. రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలనూ పైపైకి తీసుకెళ్తోంది. ఈ పరిణామం రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలకు అడ్డం పడుతున్నది. అధిక వడ్డీరేట్లతో ఆటో, నిర్మాణ దాని అనుబంధ రంగాల ప్రగతి దెబ్బ తింటుండగా.. యావత్తు ఆర్థిక వ్యవస్థే మసకబారిపోతున్నది.

# పాంక్రియాటిక్ క్యాన్సర్‌కు ముక్కుతాడు

### ముక్కునుంచి ఔషధం అందించే విధానం అభివృద్ధి



హ్యూస్టన్, : ప్రాణాంతక పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సకు అమెరికాలోని రైస్ యూనివర్సిటీ పరిశోధకులు కొత్త విధానాన్ని అభివృద్ధి చేశారు. పాంక్రియాటిక్(క్లోమ గ్రంధి) క్యాన్సర్ కణతులు చిన్న పేగు వంటి కీలకమైన అవయవాలకు సమీపంలో ఏర్పడతాయి. దీంతో అధిక డోస్‌తో రేడియేషన్ థెరపీ చేయడం వల్ల తీవ్రమైన జీర్ణకోశ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్యాన్సర్ కణతుల సమీపంలోని ఆరోగ్యకర కణజాలానికి నష్టం కలుగుతుంది. అయితే, ఆమైఫోస్టిన్ అనే ఔషధం రేడియేషన్ థెరపీ చేస్తున్నప్పుడు ఆరోగ్యకర కణజాలానికి రక్షణనిస్తుంది. ఇప్పటివరకు సిరల ద్వారా ఇచ్చే ఈ ఔషధం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ అధికంగా ఉంటున్నందున ఎక్కువగా వినియోగించడం లేదు. నోటి నుంచి ఈ ఔషధాన్ని ఇస్తే కడుపులోని ఆమ్లాలు దాని ప్రభావాన్ని తగ్గించేస్తాయి. దీంతో రైస్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ ఔషధాన్ని ముక్కు నుంచి ఇచ్చే పద్ధతిని తయారు చేశారు. ఒక ట్యూబ్ ద్వారా నేరుగా ముక్కు నుంచి జీర్ణ వాహిక పై భాగానికి అందించవచ్చని వీరు చెప్తున్నారు. తద్వారా రేడియేషన్ థెరపీ సమయంలో ఆరోగ్యకర కణజాలానికి కలిగే నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ పద్ధతిని ఎలుకలపై ప్రయోగించగా సత్ఫలితాలు వచ్చాయని చెప్పారు.

# ముదురుతున్న వాకింగ్ వివాదం..?

విజయవాడ: విజయవాడ లయోలా గ్రౌండ్స్‌లో వాకింగ్ వివాదం ముదురుతోంది. నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది.1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 391 పాఠశాలలు, 62 కాలేజీలు, 4 యూనివర్శిటీలు ఉన్నాయి. దేశంలో నాలుగు లక్షల మంది విద్యార్థులు లయోలా విద్యా సంస్థల్లో చదువుతున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యా వ్యాప్తిలో లయోలా కాలేజీ గణనీయమైన గుర్తింపు ఉంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కాలేజీలో చదువుకున్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ కాలేజీల హవా మొదలు కాక ముందు లయోలాలో అడ్మిషన్ పొందడాన్ని గౌరవంగా భావించేవారు. దీనికి తీవ్రమైన పోటీ ఉండేది.ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది.నగరం నడి బొడ్డున ఉన్న కాలేజీకి చెందిన విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు చాన్నాళ్లుగా ఉన్నాయి. ఇప్పటికే కాలేజీ స్థలాన్ని లీజుకు తీసుకున్న సంస్థలు వాటిని ఖాళీ చేయకుండా వివాదాలు సృష్టించడంతో? కాలేజీ ప్రాంగణంలో ప్రైవేట్ కార్యక్రమాలను కట్టడి చేయడం మొదలైనట్టు లయోలా యాజమాన్యం చెబుతోంది.లయోలా కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది.ఈ క్రమంలో కాలేజీలో వాకింగ్‌కు అనుమతించాలంటూ వాకర్ల సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు. కాలేజీలోకి తమను అనుమతించాలని వాకర్ అసోసియేషన్లు కొన్ని నెలలుగా కాలేజీ ఎదుట నిరసనలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో కాలేజీ గేట్లను ధ్వంసం చేయడం, బలవంతంగా ప్రవేశించడం, కాలేజీ ఎదుట నిరసనలకు దిగడ వంటి చర్యలకు పాల్పడ్డారని కాలేజీ యాజమాన్యం చెబుతోంది.వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా చెబుతోంది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రా జకీయ రగడగా మారింది.ఆంధ్రా లయోలా గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించాల్సిందేనని విజయవాడ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు, స్థానిక రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా సంస్థ వెనక్కి తగ్గలేదు.

## కరువుపై నోరు మెదపని పాలకులు

**సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01:కరువు పై నోరు మెదపకుండా పాలకులు తప్పించుకుంటున్నారని రైతు నోట్లో మట్టి కొడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆరోపించారు.పరిహారం చెల్లించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తలాపున గోదావరి పారుతున్న రాజపేట మండలానికి నీళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి రాజపేట మండలం నిర్లక్ష్యానికి గురవుతున్నదని కరువు మండలంగా ప్రకటించి ఇన్ మంగళవారం మండలంలోని నెమల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. కరువుతో రైతులు హరగోస పడుతున్నారని ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు.ఎండిన పంట వివరాలు సేకరించి పంట నష్ట పరిహారం ఎకరాకు రూ. 25,000 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి రైతు కరువుకోరలో చిక్కుకొని అప్పుల పాలయ్యారని పరిహారం చెల్లించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తలాపున గోదావరి పారుతున్న రాజపేట మండలానికి నీళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి రాజపేట మండలం నిర్లక్ష్యానికి గురవుతున్నదని కరువు మండలంగా ప్రకటించి ఇన్ పుట్ సబ్సిడీ అందించాలన్నారు.రైతులు నష్టపోతుంటే ఓదార్చే నాయకులు లేరని ఓట్ల కోసం రైతుల కావాలే కానీ రైతుకు కష్టం వస్తే ముందుకొచ్చే నాయకులు లేరన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో కాలం గడుపుతున్న పాలకులు రైతు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పండుగ పెద్దులు, కొత్త రాంరెడ్డి,నీల నర్సయ్య,పండుగ కిష్టయ్య,పొన్నం సిద్ధులు,జిడ్డిపెల్లి రాజిరెడ్డి, డొంకెన రవి,కల్లూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

## - పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలి:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 1: సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాక గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని ,ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని, ప్రతి గ్రామంలో డ్రైన్లు వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు.జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు





రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని ,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు. కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని ,పిల్లల్ని బాగా చదివించాలని ,ఆరోగ్యంగా ఉండాలని, ఏడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట,



నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28 లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, 3 కోట్ల45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహన పనులకు, మరో 20 లక్షల రూపాయల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి తదితరులు మాట్లాడారు.నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం

# నిరుపేదల ఆత్మగౌరవ పథకం

### - పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలి

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటిపాముల రవీందర్

తెలంగాణ పత్రిక వలిగొండ ఏప్రిల్ 1: వలిగొండ మండల కేంద్రంలో ఐటిపాముల రవీందర్ మీడియాతో మాట్లాడుతూ. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహయంలో పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నారని తెలిపారు మరియు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బడ్జెట్రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉ పయోగపడతాయని మీడియాతో మాట్లాడినారు .

## 6 గ్యారెంటీ ల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని తెలియజేసిన- కొత్తగూడెం నియోజకవర్గం బి ఆర్ ఎస్. పార్టీ మాజీ శాసనసభ్యులు. వనమా. వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మున్సిపాలిటీ పరిధిలోని. వన్ టౌన్ సిఐ కి వినతి పత్రం .ఇచ్చి. మాట్లాడుతూ. 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని తెలిపిన : మాజీ మంత్రి వనమా హెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించిన : మాజీ మంత్రి వనమా హెచ్ సి యు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను, మహిళా విద్యార్థులని చూడకుండా బట్టలు చిరిగేలా కొట్టిన పోలీసుల వైఖరిని ఖండించిన : మాజీ మంత్రి వనమా. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపిన : మాజీ మంత్రి వనమా తెలంగాణలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని అని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుయ్యబట్టిన : మాజీ మంత్రి వనమా. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు. ఈ యొక్క



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వం లో అక్రమ అరెస్టు లా

### -సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడితే ఊరుకునేది లేదు.- విద్యార్థులపై పోలీసుల దాడులు, నిర్బంధాలను ఖండించాలి.-ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ డిమాండ్

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు: రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకోబోమని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి విధానాన్ని నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా తెల్లవారుజామున విద్యార్థి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు పవన్ కుమార్ మాట్లాడుతూ... సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం కాకుండా భూములను కాపాడుకోవాలని భూములను అమ్మకానికి పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇక పై అక్రమ అరెస్టులు ఉండబోవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు స్వేచ్ఛ కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారని ఇప్పుడు మాట తప్పి ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థి, యువజన నాయకులను ప్రశ్నించే గొంతులను పోలీసుల అరెస్టులతో అణిచివేయాలని చూస్తే భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత పథకాల కోసం సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకారాల భూములను వేలం వేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ పార్లమెంట్ లో బిల్లు పెట్టి పాస్ చేసిన ఏకైక సెంట్రల్ యూనివర్సిటీ గ్రీన్ హౌస్ ఆఫ్ గా పిలుస్తారని ఈభూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని అప్పటి భారత ప్రభుత్వం సూచించిందని రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ భూములను తాకట్టు పెట్టాలని చూస్తుందని ఈ విధానాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యునివర్సిటీ భూములను పరిరక్షణ కోసం అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూన్న విద్యార్థి,విద్యార్థినిలపై విచక్షణ రహితంగా దాడులు నిర్బంధాలను ఖండించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శ్రీరామ్, కృష్ణ, అనిల్, గణేష్, ప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

### ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్. ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణం లోని మాదిగ ఉద్యోగుల ( దండోరా) కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం. జిల్లా సీనియర్ నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, రాష్ట్ర సీనియర్ నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ లు మాట్లాడుతూ..... అప్పుడు ఇప్పుడు మాదిగలను ముంచింది కాంగ్రెస్సేనని అన్నారు. మాదిగలకు ఉద్యోగ అవకాశాలు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే గతంలో ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్గీకరణ అమలు చేస్తామని మోసం చేసిందన్నారు. ఈ కుట్రకు ప్రధాన సూత్రధారులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సింహనే అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి స్పష్టమవుతోందన్నారు. మాల సామజిక తరగతి నాయకుల ఆధిపత్యానికి తలొగ్గి రేవంత్రెడ్డి మాదిగలకు అన్యాయం చేశారన్నారు. మాదిగ మంత్రి అని చెప్పుకుంటున్న దామోదర రాజనర్సింహ సొంత మంత్రిత్వ శాఖలోనే ఉన్న వైద్య ఆరోగ్య శాఖలో సుప్రీం కోర్టు తీర్పు ఆగస్టులో వస్తే సెప్టెంబర్లో ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. మొదట ఇచ్చిన కమిషన్ నీనే చట్టం చేస్తున్నామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పారని వారు అన్నారు. ఎస్సీ వర్గీకరణ గౌరవ పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ పోరాటం మాదిగ అమరుల త్యాగాలు, కార్యకర్తల కృషి వల్లే వచ్చిందని చెప్పారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఈ వర్గీకరణ జరిగిందన్నారు. ఈ చట్టం ఆమోదించడంలో ప్రదాని మోడీతో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు , పాత్ర భూమిక వహించారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు రాకపోతే సాధ్యమయ్యేది కాదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గవర్నర్ దత్తాత్రేయ చాలా తోడ్పాటు అందించారని చెప్పారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులుకొత్తపల్లి సోమయ్య మాదిగ, దేపంగి రమణయ్య మాదిగ, నల్లగట్ల వెంకన్న మాదిగ,ఇసంపల్లి కృష్ణ మాదిగ, అలవాల పెరియార్ రాజా మాదిగ, చెంగల గురునాథం మాదిగ,బోవిల్ల వెంకటేశ్వర్లుమాదిగ,చాపలమాడుగు వెంకటేశ్వర్లు మాదిగ, కొలేటి పకీరయ్య మాదిగ , కొలికపోగు కాంతారావు మాదిగ, మెంతెన వసంత రావు మాదిగ, మిరియాల వెంకటేశ్వర్లు మాదిగ, చర్ల వెంకటప్పయ్య మాదిగ, నల్లగట్ల తిరుపతి మాదిగ, ఒంగూరి రామ్మూర్తి మాదిగ, గంగపూరి శ్రీను మాదిగ, ఇసుకల కొండయ్య మాదిగ, బోయిల్ల నరసింహారావు మాదిగ, కాకటి బాబు మాదిగ, నడిపింటి నరసింహ రావు మాదిగ, మంద కృష్ణమాదిగ, నారపోగు మధు మాదిగ, సాంబ శివ రావు, రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ, పిడియాల వెంకటేశ్వర్లు మాదిగ,చక్క రమేష్ మాదిగ,మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకులు నహిమియా మహాజన మహిళ సమైఖ్య జిల్లా అధ్యక్షులు మేకల లత, మాదిగ మహిళ సమైఖ్య జిల్లా అధ్యక్షులు చిట్యాల రజిత మాదిగ , ఉ పాధ్యక్షురాలు కొచ్చెర్ల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కోటయ్య గూడెం జగన్న తండా వాగుపై వంతెన నిర్మించాలి: బోరెడ్డి శ్రీనివాసరెడ్డి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1: నేరేడుచర్ల మండలం కోటయ్య గూడెం, జగన్న తండా గ్రామాల మధ్య ఏళ్ల తరబడి వంతెన రహదారి లేక ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారు దిర్శించర్ల, నరసయ్యగూడెం రెండు చెరువుల పెద్దకాలువ వరద నీరు , వాగు వంతెన లేక వర్షాకాలం వేసవికాలం ప్రజలు రైతులు నిత్యం రాకపోకలు దిర్శించర్ల చిట్టిప్పు వారి గూడెం ,ముత్యాలమ్మ కుంట, నుండి ప్రజలు రవాణా రైతులు నిత్యవసర అవసరాలు తీర్చుకోలేక ఇబ్బంది పడుతున్నారు తక్షణమే వాగుపై వంతెన ఏర్పాటు రహదారి నిర్మాణం చేయాలని బోరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు అవకాశం ఇవ్వాలి



కొత్తపల్లి సైదులు( జర్నలిస్ట్)తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 1:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మొదటిసారిగా ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన సామాజిక వర్గానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ,ప్రజలందరి నోట్లో నాలుకలాగా ఉండే ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త,వేద న్యూస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని,వారు మరిన్ని మంచి పదవులు అధిరోహించాలని,మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని ఆశిస్తున్నామని అన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులు అడ్వాన్స్ కోచింగ్ ని సద్వినియోగం చేసుకోవాలి:మాథ్స్ వినోబారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 1:పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి అన్నారు. ఎంతోమంది విద్యార్థులను జీరో నుండి హీరోగా మార్చిన మా ఆచార్య ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ లో మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్ ,ఐఐటి,జే.ఈ.ఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వారన్నారు మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 9848418201 కు కాల్ చేసి మీ యొక్క విద్యార్థిని,విద్యార్థుల పేర్లు ను నమోదు చేసుకోవాలని కోరారు.

## సన్న బియ్యం పంపిణీ



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1: నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల, కందులవారిగూడెం,నేరేడుచర్ల పదో వార్డు,సోమవారం గ్రామపంచాయతీలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్, రేషన్ డీలర్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, దిర్శించర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో మూడేళ్లు జైలు శిక్ష..:ఎస్సై రమేష్ బాబు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్1: దొంగతనం కేసులో సోమవారం కుంట తండా కు చెందిన బానోత్ నవీన్ కు జె.ఎఫ్.సి.ఎం తొర్రూరు మెజిస్ట్రేట్ ఎం. సరిత 3 సం.ల జైలు శిక్ష రూ.10వేలు జరిమాన విధించినట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు మంగళవారం తెలిపారు. 2024 లో చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కాలేరు సురేందర్ ఇంటిలో నవీన్ దొంగతనానికి ఎత్తించాడని తెలిపారు. కాగా కేసును పబ్లిక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి రేవతి దేవి, కోర్టు పిసి వీరస్వామి సంబంధిత కేసును నడిపించినట్లు ఎస్సై తెలిపారు.

## పేద ప్రజల అభివృద్ధికి రేవంత్ రెడ్డి

# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

### పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్-పటేల్ రమేష్ రెడ్డి



తెలంగాణ పత్రిక,సూర్యాపేట ఏప్రిల్ 1: సూర్యాపేట పట్టణం 48వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న,తాళ్ల ఖమ్మం పహాడ్ గ్రామంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. పేద ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అబిష్ఠానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్,వివిధ హొదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు 48వ వార్డు మహిళలు,తాళ్ల ఖమ్మం పహాడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హెచ్ సి యుతెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు..

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్....



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,1 (తెలంగాణ పత్రిక): భూములు లీజుకు ఇవ్వడం విరమించుకొని ఆ భూమిని యూనివర్సిటీ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో భూములు ఉన్నప్పటికీ కేవలం సెంట్రల్ యూనివర్సిటీ భూముల పైననే ముఖ్యమంత్రి కన్ను పడడం దారుణం ఉన్న యూనివర్సిటీలను డెవలప్మెంట్ చేయకపోగా భవిష్యత్ తరాల విద్యార్థులకు భరోసాను కోల్పోయే విధంగా ముఖ్యమంత్రి తీరు పైన ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది ఉన్న భూములను కార్పొరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వడం కోసం ప్రయత్నలు చేస్తున్నతీరు దారుణం విద్యా వ్యవస్థను ఎప్పటికప్పుడు భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తించే తీరు విద్యార్థులకు అనేక ఇబ్బందుల పాలు చేస్తుంది ఎంతో మంది ఉన్నతమైనటువంటి యువతను తయారు చేసినటువంటి సెంట్రల్ యూనివర్సిటీ ఈరోజు పోలీసుల బలగాలతో నిండిపోయి విద్యార్థుల పైన పోలీసుల ఆధీనంలోకి యూనివర్సిటీ వెళ్ళిపోయింది కారణం ముఖ్యమంత్రి ఆదేశాలు తక్షణమే పోలీసు బలగాలను వెనుక వెళ్లాల్సిందిగా అదేవిధంగా కార్పొరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వాలనుకున్నటువంటి ముఖ్యమంత్రి హెచ్ సి యు భూములను లీజు కు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని అదేవిధంగా %ఎజఖ% భూములను తక్షణమే యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాలని అప్పుడే భవిష్యత్తులో యూనివర్సిటీ భూములకు ఎలాంటి ఇబ్బందులు రావాలని ఐసాగా రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్ తరాల యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ భూములలో లీజుకిచ్చే ఆలోచన మానుకోవాలని లేదంటే తక్షణమే ఉధృతమైన ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు అదేవిధంగా బుదవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా %ూ×ూూ% విద్యార్థి సంఘంగా చలో %ఎజఖ% కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం అని పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డానియల్ శంకర్ అంకుష్ పాల్గొన్నారు

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా!!

### - అక్రమ అరెస్టులను ఖండించండి- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దు- టిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మాడిశెట్టి హేమెందర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01 హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దని పోరాటం నిర్వహిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రజాపాలన ప్రభుత్వం ఎట్లవుతదో పాలకులు సమాధానం చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మాడిశెట్టి హేమెందర్ అన్నారు. పోలీసుల దాడిలో విద్యార్థి సంఘం నాయకుల తల పగిలిందని అమ్మాయిల బట్టలు చింపారని రక్తం కారేల గీరడం,దూషించడం అప్రజాస్వామికం అని అన్నారు. విద్యార్థుల పైన విద్యార్థి సంఘం నాయకులపైన,పోలీసుల నిర్బంధాన్ని పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వెయ్యొద్దని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రజా పాలన ప్రభుత్వం ఎట్లవుతదో పాలకులే సమాధానం చెప్పాలి. ఎర్రం నవీన్ తో పాటు అరెస్టు చేసిన నాయకులను,అలాగే ధర్నా చేస్తారని ముందస్తుగా అరెస్టు చేసిన ఆలేరు మండల నాయకులు గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ జూకంటి పౌలు, మండల నాయకులు మిట్ట శంకరయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయొద్దని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘనాయకులకు విద్యార్థులకు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు ఇచ్చి భవిష్యత్ తరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, నాయకులు గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా

### - అక్రమ అరెస్టులను ఖండించండి- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దు- సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 01 హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దని పోరాటం నిర్వహిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రజాపాలన ప్రభుత్వం ఎట్లవుతదో పాలకులు సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. పోలీసుల దాడిలో విద్యార్థి సంఘం నాయకుల తల పగిలిందని అమ్మాయిల బట్టలు చింపారని రక్తం కారేల గీరడం,దూషించడం అప్రజాస్వామికం అని అన్నారు. విద్యార్థుల పైన విద్యార్థి సంఘం నాయకులపైన, పోలీసుల నిర్బంధాన్ని పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వెయ్యొద్దని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘం నాయకులు ఎర్రం నవీన్ తో పాటు అరెస్టు చేసిన నాయకులను,అలాగే ధర్నా చేస్తారని ముందస్తుగా అరెస్టు చేసిన ఆలేరు మండల నాయకులు గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ జూకంటి పౌలు,మండల నాయకులు మిట్ట శంకరయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ లను వెంటనే విడుదల



చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయొద్దని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘనాయకులకు విద్యార్థులకు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు ఇచ్చి భవిష్యత్ తరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్,నాయకులు గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

## పాలన చేతకాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం:బిజెపి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 1. సంగం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. పాలన చేతకాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని . ఈ రేవంత్ రెడ్డి సర్కార్కు పాలించడం చేతగాక ప్రభుత్వ ఆస్తులైనటువంటి యూనివర్సిటీల భూములు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వారికి ధారాధత్వం చేయడం కోసం హైదరాబాదులోని హెచ్ సి యు యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టిందే కాక, నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, బిజెపి ఎమ్మెల్యేలను, బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు జరిగింద నీ . ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట, రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ఈ కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనం అని అన్నారు.

## నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఎం నిరసనలు!



సత్తుపల్లి, ఆర్ సి, ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక):–తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి ఉద్యమాలపై గత ప్రభుత్వ పద్ధతినే కొనసాగిస్తుందని అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయటాన్ని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం సాగిస్తున్నారని పోరాటానికి నాయకత్వం వహించిన విద్యార్థిని విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని ఈ పోరాటానికి మద్దతుగా సిపిఎం పార్టీ నిలిచింది పోరాడుతుందని అన్నారు అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని యూనివర్సిటీ భూములను కాపాడాలని కోరుతూ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయటం అప్రజాస్వామిక చర్య అని అన్నారు దీనికి నిరసనగా సత్తుపల్లి డివిజన్ లోని ది 02 04 2025 బుధవారం అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో తెలంగాణ ప్రజలు అందరూ తమ పిల్లల చదువుల కోసం భవిష్యత్తు తరాల విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి నిరసనల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో: డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అయినాల రామలింగేశ్వర రావు, డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు,శీలం పకీరమ్మ తల్లాడ మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు



పినపాక, ఏప్రిల్ 1,(తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఈబీసీ/ఈడబ్ల్యూఎస్ వర్గాల యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి రూ. 50,000 నుండి రూ. 4,00,000 వరకు ఋణం లభిస్తుంది. సబ్సిడీ శాతం ఎంచుకున్న పథకంపై ఆధారపడి ఉంటుంది. ఈ పథకం ద్వారా రూ. 50,000 వరకు 100% సబ్సిడీ, రూ. 50,001–1,00,000 వరకు 90% సబ్సిడీ, రూ. 1,00,001–2,00,000 వరకు 80% సబ్సిడీ, రూ. 2,00,001–4,00,000 వరకు బలహీన వర్గాలకు 70%, ఇతరులకు 90% సబ్సిడీ కల్పిస్తారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షలు మించకూడదు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి. అర్హత కలిగిన యువతీ యువకులు ఓబీఎంఎంఎస్ %https://tgobmmsnew.cgg.gov.in% పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం

పినపాక, ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని 9వ నెంబర్ రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సీ అండ్ ఎండితో భేటీ అయిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 01 ( తెలంగాణ పత్రిక) కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి కోర్ట్ రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి 17 కమ్యూనిటీహాళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి కొత్తగూడెం : సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాల కార్యాలయంలో మంగళవారం సిఎండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఎండి చేశామన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు



ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఎండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం

## 'సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 01( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ



నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఎం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్ ఓ ఎఫ్ ఆర్ 2006) ఉల్లంఘన



పినపాక, ఏప్రిల్ 1(తెలంగాణ పత్రిక) ఏజెన్సీలో గిరిజనులకు (ఆదివాసీలకు) హక్కు కల్పించబడిన ఈ చట్టం గిరిజనులతో పాటు కొంతమంది గిరిజనేతరులకు కూడా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చి ఉన్నారు. కొంతమంది గిరిజనేతరులు అటవీ హక్కులు గుర్తింపు చట్టాన్ని ఉల్లంఘించి పోడునరకి పోడు వ్యవసాయం చేస్తున్నారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ మార్గంలో పొందిన పట్టాలను తక్షణమే రద్దుచేసి అక్రమంగా సేద్యం చేస్తున్న అటవీ భూములను తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని భూమిలేని పేద ఆదివాసి ప్రజలకు పట్టాలు ఇచ్చి పంచి పెట్టాలని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్ చేస్తోంది. పినపాక మండల కమిటీ మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య

# హెచ్ సియు భూముల్ని స్వాధీనం ఆపాలి.. విద్యార్థులపై నిర్బంధం దుర్మార్గ చర్య..

### అది ఒక విద్యాలయమే కాదు భావి భారత పౌరుల ప్రయోగశాల గౌని నాగేశ్వరరావు -సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 01( తెలంగాణ పత్రిక) దశబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉండి, అనేక రకాల వృక్షాలకు, జంతువులకు, పర్యావరణానికి నిలయంగా వున్న సెంట్రల్ యూనివర్సిటీ కంచ భూముల్ని 400 ఎకరాల్ని అమ్మడం కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దౌర్జన్య పూరిత విధానం అన్యాయమైనది, పండుగ సెలవుల్లో, రాత్రుల్లో పెద్ద ఎత్తున చెట్లను ధ్వంసం చేసే పద్ధతి కుట్ర పూరితమైనది. పైగా యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు నిరసన తెలుపుతుంటే వారిని దౌర్జన్యంగా ఈడ్చి పడేసి, వారిపై లాఠీచార్జ్ చేయడం, అరెస్టులు చేయడం, వారిపై అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వ, పోలీస్ల నిరంకుశత్వానికి నిదర్శనం. హైదరాబాద్ ఊపిరికే ఊపిరి అయినటువంటి సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలి. 5000 మంది విద్యార్థుల ప్రయోగశాలను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు. ఆడ కోర్టులో గెలిచి ఈడ బేరం పెట్టడం లో అంతర్యం ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

1) తక్షణమే స్వాధీనం చేసుకొనే చర్యను, పచ్చని చెట్లను ధ్వంసం చేయడం ఆపివేయాలి.

2) అక్రమ అరెస్టులు ఆపాలి. కేసులు ఉపసంహరించాలి. 3) యూనివర్సిటీ భూముల్ని, పర్యావరణ భూముల్ని యూనివర్సిటీ పరిధిలోనే ఉంచాలి.



4) యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్, విద్యార్థులతో ఈ విషయం పైన చర్చలు జరపాలి

5) రాష్ట్ర విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి యీ సమస్యకు ప్రత్యామ్నాయము చూడాలి.

6) హైదరాబాద్ పర్యావరణ సమతుల్యత రక్షించడానికి ప్రభుత్వం, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలి.

7) సెంట్రల్ యూనివర్సిటీ పేరు మీదనే ఆ బూముల్ని రిజిస్ట్రేషన్ చేయాలి. ఇది రాజకీయ కుట్రలకు అవకాశంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. గత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ఆదాయం కోసమని భూముల్ని తెగనమ్మారు. కంపెనీలకు అప్పగించారు.రైళ్లు రోడ్స్, కీలక వనరులనన్నింటిని అమ్మి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించారు. పాలకులందరిది ఒకే పాలసీ, ఒక్కటే దారి. ప్రతిపక్షంలో వున్నప్పుడు గోల చేస్తారు. అధికారంలో వున్నప్పుడు ఇదే పాలసీని ఇందా తీవ్రంగా అనుసరిస్తారు. విద్యార్థులు, పౌర సమాజం విద్యార్థి సంఘాలు ఐక్యంగా కదిలి ప్రభుత్వ చర్యపై బలమైన పోరాటం చేయాలని కోరుతున్నాం.

# సన్న బియ్యం పేద ప్రజలకు వరం

### - పాండురంగాపురంలో సన్న బియ్యం పంపిణిని ప్రారంభించిన.- రాష్ట్ర మార్క్ఫెడ్. మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల. శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణి. పథకాన్ని. కొత్వాల. ప్రారంభించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా,కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం,చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలను, ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని,కొత్వాల, అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణి,చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని. అన్నారు. రాష్ట్ర ప్రజలు.సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని.కొత్వాల.కోరారు. ఈ కార్యక్రమంలో,సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, మాజీ జడ్పిటిసి. సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య,



మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వై.వెంకటేశ్వర్లు, సామా వెంకట్ రెడ్డి, మల్లం వెంకన్న, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి, పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు, బానోత్ సక్రు, గుగులోత్ భద్రి, బానోత్ లీల, జక్కుల యలమంచమ్మా. తదితరులుహాపాల్గొన్నారు.

# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం

**- పండగ రోజు బిడ్డలని చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రుల కంట నీరు - జైల్లో మూలాఖత్ కన్నా అద్మానంగా ఇక్కడ పరిస్థితి- నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్ - ప్రిన్సిపాల్ టీచర్లు మాత్రం ఉగాది సంబరాలు బాగానే జరుపుకున్నారు - మీడియాపై దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్- ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి - మా కళ్ళ ముందే మూడున్నరకి భోజనం పెడుతున్నారు -తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది**

పినపాక, ఏప్రిల్ 1( తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్న టీచర్లు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన




అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉన్నది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### పతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం-కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ రామసహాయం నరేష్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 1): తిరుమలయపాలెం :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం తిరుమలయపాలెం మండల పరిధిలోని హైదర్ సాయి పేట జల్లేపల్లి గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమలొ ప్రభుత్వ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు ఆర్ఐ వీరయ్య మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు పొట్ల కిరణ్ సిరిగద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ అబ్దుల్ కలాం షేక్ సైపుద్దీన్ చిమ్లా కోటి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ తురక వేణు తదితరులు పాల్గొన్నారు.



# లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాద్ రావు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులుగా నియామకం

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ – (డి ఎల్ ఎస్ ఏ ) సభ్యులుగా ప్రముఖ సీనియర్ న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ (ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు) మరియు అనుబ్రోలు రాంప్రసాద్ రావులను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు జారీ చేసిన జీవో నెంబర్. 198 ప్రకారం, వీరు రెండు సంవత్సరాల కాలానికి ఈ పదవిలో కొనసాగుతారు. ఈ నియామకం ద్వారా న్యాయ సేవాధికార సంస్థ మరింత బలోపేతం అవుతుందని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే అన్ని కార్యాక్రమాలలో వీరు అధికారికంగా పాల్గొనవచ్చు. న్యాయ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడంలో వీరి అనుభవం, నైపుణ్యం ఎంతో ఉపయోగపడనుందని న్యాయ పరిధిలోని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ నియామకాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, మరియు పలువురు న్యాయ రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాద్ రావుల నియామకం ద్వారా



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవల విస్తరణ మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సభ్యులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, న్యాయ సేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు

## సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డిని.శాలువతో తో ఘనంగా సన్మానించిన సౌత్ సెంట్రల్ రైల్వే. ఆఫీసర్. శ్రీ మీనా



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇండియన్ రైల్వేస్ లో 36 సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేసి, సౌత్ సెంట్రల్ రైల్వే కొత్తగూడెం ఏరియా ఆఫీసర్ గా పని చేస్తూ ఇటీవల రిటైర్ అయిన రాజస్థాన్ కు చెందిన శ్రీ మీనా గారు సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి. మెంబర్ గా పలు సార్లు రైల్వే సమస్యలపై ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, నివేదికలు అందిస్తూ ప్రజా అవసరాలకి, సమస్యల పరిష్కారాని పనిచేస్తున్న సౌత్ సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి. అభినందించడం జరిగింది.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక చేయూత



కల్లూరు, ఏప్రియల్ 01 (తెలంగాణ పత్రిక):స్థానిక కల్లూరు డబుల్ బెడ్ రూమ్ నివాసి చింతకాయల నరసింహారావు బిఎస్సి మూడవ సంవత్సరం నర్సింగ్మే ధా ఇన్స్టిట్యూట్ అఫ్ నర్సింగ్ అండ్ డైగ్నస్టిక్ సైన్స్ఆరెపల్లి వరంగల్ లో చదువుతున్నాడు. తండ్రి. చింతకాయల నారాయణ 2023లో ప్రమాదంలో మరణించారు.త ల్లి సీతమ్మ డైలీ కూలి పనులకు వెళుతూ జీవనం గడుపుతున్నారు. తండ్రి మరణంతో ఆర్థిక పరిస్థితులు బాగలేక ఇయర్ ఫీజు లు కట్టలేని పరిస్థితిలో స్థానిక స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక.రామారావు ని సంప్రదించగా విద్యార్థి పరిస్థితి ని పరిశీలించి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ తో మాట్లాడి విద్యార్థి ఇయర్ ఫీజు (రూ. 65,500 ) అరవై ఐదు వేల ఐదు వందల రూపాయి ల చెక్ ను విద్యార్థికి,తల్లి సీతమ్మకి అందించారు..ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్స్ ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, సిరసాని రాంమోహన్ పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ ను అభినందించిన మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో గృహప్రవేశం సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని కనకేష్ ను అభినందించారు. ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై,వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి, తదితరులుపాల్గొన్నారు.

## నిందితులకు కచ్చితంగా శిక్ష పడాలి బిఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

ఊరుకొండ ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేటలో జరిగిన ఘోర సంఘటనపై జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఒక మహిళ శనివారం రోజు తన బంధువులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి రావడం జరిగిందని తదనంతరం ఆ యొక్క ఘటన స్థలానికి వారు వెళ్లారని. అదే అదునుగా అనుకున్న ఆ యొక్క ఏడుగురు తమపై దాడి చేసి ఆ యొక్క మహిళాపై గ్యాంగ్ రేప్ కి పాల్పడ్డారని అది చాలా బాధాకరమని, ఆ యొక్క ఏడుగురు చేసిన పనికి ఊరుకొండ మండలం మరియు తమ నియోజకవర్గం జడ్చర్ల కూడా తలవంచే విధంగా ఉందని బాధపడ్డారు. కచ్చితంగా వారికి శిక్ష పడేదాకా వదిలిపెట్టమని వాళ్లు ఎవరైనా సరే కఠినమైన శిక్ష అనుభవించే వరకు తాను కృషి చేస్తానని బాధిత మహిళకు తమ నుండి కానీ ప్రభుత్వం నుండి కానీ అండగా ఉంటామని. ఆ మహిళకు జరిగిన అన్యాయాన్ని ఎలాగైనా న్యాయం చేస్తామని అన్నారు. ఈ విషయంపై ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని ఇకముందు కూడా ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూస్తానని. ఇంతకుముందు కూడా ఇలాంటి పనులు జరిగేవని దానిపైన కూడా విచారణ జరపాలని ఎవరున్నా వారికి కఠిన శిక్ష వేయాలని అన్నారు. శ్రీ ఆంజనేయస్వామి ఇంత ప్రతిష్ట మరియు పవిత్రమైన ఆలయం సమీపంలో ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సంఘటనపై తాము గాని తమ కార్యకర్తలు కానీ గ్రామస్తులు కానీ అండగా ఉండాలని అన్నారు. పగడ్బందీగా విచారణ చేసి నిందితులకు శిక్షపడేలా చూడాలని అన్నారు.



## విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో భేటీ అయినా ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి, బండి. దీవ కొండ .

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు వేగవంతం చేయాలి. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానశ్రయాల ఏర్పాటుపై చర్చించారు.మామునూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామునూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని



కోరారు.సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్,ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు.అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## విద్యా వ్యవస్థను కూని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - నియంత పాలన వ్యవహరిస్తే ఖభర్ధార్- రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన మా నాయకులను వెంటనే విడుదల చెయ్యాలి-బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 తెలంగాణ పత్రిక: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదవ నిజాం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. గతంలో అనేక సార్లు ప్రభుత్వం భూ వేలాలను ప్రత్యక్షంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ కారణం చేత యూనివర్సిటీ భూములను వేలం వేస్తున్నారని విమర్శించారు. దేవాలయాల లాంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం కాకుండా వేలం వేస్తూ విద్యా వ్యవస్థను కూని చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న విద్యార్థులపై రేవంత్ రెడ్డి పోలీసులను పెట్టి అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా శ్రీధర్ బాబు, యూనివర్సిటీ లో ఒక్క ఇంచ్ కూడా అమ్మమని చెప్పిన వెంటనే రేవంత్ రెడ్డి, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక మతలబ్ ఏంటని ప్రశ్నించారు. వెంటనే యూనివర్సిటీ భూ వేలాన్ని ఆపి వేయాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేసి యూనివర్సిటీ భూములను



కాపాడుకునేందుకు అనేక ఉద్యమాలు చేపడుతుందని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థులను బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు ముపూరి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి త్రిశక్తి పీఠం అంబాత్రేయ క్షేత్రంలో ఏప్రిల్ 04 న గోమాత లోక కళ్యాణం

### - వనపర్తి స్వామి వివేకానంద ప్రాంగణంలో గోడపత్రికలను విడుదల

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 తెలంగాణ పత్రిక: శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి త్రిశక్తి పీఠం అంబాత్రేయ క్షేత్రం బిజ్వారం గ్రామం ఏప్రిల్ 4వ జరుగుతున్నటువంటి గోమాత కళ్యాణం లోక కళ్యాణం కొరకు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో ఈ యొక్క లోక కళ్యాణం వీక్షించి మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఆర్థిక పుష్టితో ఉండాలని అందరి క్షేమం కాంక్షించి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి ఈ క్రతువులో మీరందరూ పాల్గొనాలని ఆహ్వానిస్తూ వనపర్తి పట్టణంలోని స్వామి వివేకానంద ప్రాంగణంలో ఈ యొక్క గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త పోచా రవీందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి ,ఆర్మీ రిటైర్డ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, వేణు, కిషోర్, కంది వెంకటరమణ, పిరమిడ్ ధ్యాన నిర్వాహకులు



ఉమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అయినది బిజ్వారం గ్రామం ఉట్కూరు మండలం నారాయణపేట జిల్లా గోమాత కళ్యాణానికి అమ్మవారి ఉపాసకులు అయినటువంటి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామితో పాటు మరెంతోమంది పీఠాధిపతులు వేద పండితులు అతిరథ మహారథులు ఎందరో పాల్గొనేటువంటి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నాము.

## బహుజన వీరుడు

# సర్వాయి పాపన్న వర్ధంతి నేడే

### - సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని గ్రామ గ్రామాలలో నిర్వహించాలి - వనపర్తిలో పాపన్న వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు - వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ తెలంగాణ పత్రిక: బహుజన వీరుడు మొగల్ సామ్రాజని గడగడలాడించిన తెలంగాణ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాలలో గౌడ కులస్తులు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు, ఏప్రిల్ 2న మహనీయుని వర్ధంతిని జరుపుకుంటున్నామని వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి గౌడ సోదరులు గౌడ కుల సంఘాల నాయకులు తూచా తప్పకుండా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను నిర్వహించి జాతికి సర్వాయి సర్దార్ పాపన్న చేసిన త్యాగాలను చరిత్రను తెలియజెప్పాలని ఆయన పిలుపునిచ్చారు 1650 ఆగస్టు 18న రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న జన్మించాడని కడుపు నుండి కత్తి పట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న దళిత బహుజనుల ను ఏకం చేసి పోరాడితే రాజ్యాధికారం సాధ్యమవుతుందని నిరూపించిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన తెలిపారు, 361 ఏళ్ల క్రితం గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరవేసిన బహుజన బాంధవుడు చత్రపతి శివాజీగా పేరుగాంచిన సర్దార్ పాపన్న చరిత్రను తిరగరాస్తామని ఆయన శపథం చేశారు, అంతేకాక సర్దార్ సర్వాయి పాపన్న జయించిన కోటలను తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి సర్దార్ సర్వాయి పాపన్న జయించిన అనేక చారిత్రాత్మక కోటలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం లోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మధు యాస్కి గౌడ్ దృష్టి తీసుకుపోతామని సర్దార్ సర్వాయి పాపన్న



కోటలు శిథిలావస్థకు చేరుకున్నాయని అలాంటి కోటలను శాశ్వతంగా గుర్తుండే విధంగా తీర్చిదిద్దే ఘనత కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందని ఆయన అన్నారు, మొగల్ సామ్రాజ్యం పాలకుల దౌర్జన్యాలను నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన బహుజన వీరుడుగా జమీందారులు, జాకీర్దారుల అరాచకాలను తిప్పి కొట్టిన గొప్ప మహనీయుడుగా పేరు పొందిన తర్వాత ఆయనకే దక్కిందని అన్నారు, దళిత బహుజన విప్లవ వీరుడు మొగల్ సామ్రాజ్యవాదం తరిమికొట్టిన మడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను వాడవాడలో గ్రామ గ్రామాలలో ఆయన విగ్రహాలు ఉన్నచోట పూలమాలు వేసి విగ్రహాలు లేని ప్రాంతంలో ఆయన చిత్రపటానికి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయం కోసం ఆయన లక్ష్యం సాధించేందుకు బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు, అందుకే వర్ధంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు,

## గ్యాంగ్ రేప్ కేసులో సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఐజి



ఊరుకొండ ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట శివారులో జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఐజి. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ శనివారం రోజు సుమారు రాత్రి 10:00 నుండి 12 గంటల మధ్యలో ఏడుగురు వ్యక్తులు ఊరుకొండ పేట గ్రామానికి చెందిన వారు వివాహిత మహిళపై గ్యాంగ్ రేప్ పాల్పడ్డారని, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఈ చుట్టుపక్కల చాలా ప్రసిద్ధిగాంచిన ఆలయంగా శనివారం రోజు భజనలతో కీర్తనలతో పవిత్రంగా ఉండే ఈ ఆలయ సమీపంలో ఈ ఘటన జరిగిందని. ప్రతి శనివారం ఈ ఆలయం దగ్గరకి దూర ప్రాంతాల నుండి భక్తులు రావడం జరుగుతుందని ఇదే అదునుగా చూసుకున్న కొందరు వారిని బ్లాక్ మెయిల్ చేసే వారని ఇన్వెస్టిగేషన్లో తెలిసిందని అన్నారు. ఈ వివాహిత మహిళతో పాటు తనకు తెలిసిన మనిషితో మోటార్ సైకిల్ పై ఆలయానికి వచ్చి దాన్ని అదునుగా తీసుకొని ఈ ఏడుగురు వారిపై గ్యాంగ్ రేప్ కి పాల్పడ్డారని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్, రంగంలోకి దిగి కల్వకుర్తి డీఎస్పీ, సీఐ, ఊరుకొండ ఎస్సై తో కలిసి విచారణ మొదలుపెట్టారు. అక్కడ ఉన్న సిసి ఫుటేజ్ పరిశీలించి అనుమానితులని అదుపులోకి తీసుకోవడం జరిగింది అని అన్నారు. ఆ యొక్క యువతి వచ్చి అక్కడ జరిగిన సంఘటన మొత్తం క్షుణ్ణంగా తెలియజేశారని. ద్వారా పూర్తిస్థాయిలో దర్యాప్తు మొదలు పెట్టడం జరిగిందని ఏడుగురిని అదుపులో తీసుకున్నారని, వీక్ టీమ్స్ వాడిన మొబైల్ ఫోన్స్, సంఘటన స్థలం దగ్గర దొరికిన ఆధారాలను సేకరించి వారిపై స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోవడానికి పోలీసు రంగం సిద్ధమవుతుందని అన్నారు. నాగర్ కర్నూల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఈ దర్యాప్తు కొనసాగుతుందని త్వరలోనే ఈ విచారణ పూర్తి చేస్తామని అన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చూస్తామని అన్నారు.

## యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి



పాల్వంచ: జిల్లాలోని వివిధ క్రీడల్లో పాల్గొంటున్న యువ క్రీడాకారుల్లో నైపుణ్యాలు వెలికి తీయాలని ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. వారిలోని ప్రతిభ పాటవాలను గుర్తించి వారికి నచ్చిన క్రీడల్లో ప్రోత్సాహించాలని ఆకాంక్షించారు. వారు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మినీ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ఈ నెల 29న ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఈ క్రీడలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ క్రీడల్లో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువకులు చదువుతోపాటు వారు కోరుకున్న క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజూ సాధన చేస్తూ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, మరోసారి గెలవడానికి ప్రయత్నించాలని పేర్కొన్నారు. ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు మొదటి స్థానంలో గెలుపొందడానికి శిక్షకులు వారిలో స్ఫూర్తి నింపాలని సూచించారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, హామీ కోచ్‌లు కల్యాణ్, నాగేందర్, ఇమాం, టెన్నిస్, హాకీ అసోసియేషన్ల సెక్రటరీలు యుగంధర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## 47 ప్రాజెక్టులు.. రూ.934.35 కోట్లు

కరీంనగర్:దేశవ్యాప్తంగా వంద నగరాలను అత్యాధునికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కరీంనగర్ స్మార్ట్‌సిటీ మిషన్ పనులు తుది దశలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ ఏడాది జూన్ 30తో గడువు ముగియగా.. కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు మరోసారి గడువు పెంచింది. ప్రారంభించిన పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసుకునే వీలు కలిగింది. రోడ్లు, డ్రైనేజీలు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, అంబేడ్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, వీధి దీపాలు, కూడళ్లు, సీసీ కెమెరాలు, ( కొనసాగుతుండగా.. ఎప్పటిలోగా ఇవి పూర్తవుతాయనే విషయాన్ని మాత్రం అధికారులు సైతం చెప్పలేకపోతున్నారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ పరిధిలో అయిదేళ్లలో నిర్దేశించిన పనులన్నీ పూర్తి కావాల్సి ఉంటుంది. మొత్తం 47 ప్రాజెక్టులను ఎంపిక చేసుకోగా రూ.934.35 కోట్లు కేటాయించారు. ఇందులో 25 ప్రాజెక్టులను రూ.647.66 కోట్లతో పూర్తి చేశారు. మిగతా 20 ప్రాజెక్టులను రూ.259.69 కోట్లతో చేపడుతున్నారు.

## విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలకు చెక్

జీలుగుమిల్లి పోలీసు సర్కిల్ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతున్నట్లు కేసులు నమోదు కావడంతో దొంగలను పట్టుకునేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. మర్లగూడెం శివారులో ముగ్గురు ద్విచక్ర వాహనంపై వెళుతూ అనుమా నాస్పదంగా కనిపించగా బుట్టాయగూడెం ఎస్సై దుర్గామహేశ్వరరావు, సిబ్బంది వారిని ఆపి తనిఖీ చేశారు. సంచిలో 10 కిలోల రాగి తీగ, ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టేందుకు ఉపయో గించే పరికరాలు దొరికాయి. అదుపులోకి తీసుకుని విచారించగా.. జల్సాలకు అలవాటుపడి జీలుగుమిల్లిలో స్థావరం ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొట్టి రాగి తీగలు చోరీ చేసినట్లు తెలిపారు. తీగలను అశ్వారావుపేటలోని తోట శ్రీనివాసరావుకు అమ్ముతున్నామని, అతడు విజయవాడలో సతీష్ అనే వ్యాపారికి విక్రయించినట్లు వివరించారు. అరెస్టయిన నిందితులు: రాగి తీగ చోరీకి పాల్పడిన జీలుగుమిల్లికి చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

# గర్శకుర్తి లో అర్హులైన పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1) గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆహార భద్రత కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు పోషకాలతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషకర విషయం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండా రాజేశం చిప్ప చక్రపాణి, అన్నల్ దాస్ శ్రీనివాస్, అలువాల తిరుపతి, కొండవెని మల్లికార్జున్, కొలిపాక రాజు, చిందం గణేష్, మెరుగు నారాయణ, మామిడిపల్లి సుధాకర్, చిందము శ్రీధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**- ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ**




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1 :మంగళవారం ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాతవాహన యూనివర్సిటీ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. కార్పోరేట్ శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్ ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హింసించి రిమాండ్ చేశారు. కనీసం నిరసనను కూడా తట్టుకోలేని ప్రభుత్వం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం అత్యంత దుర్మార్గపు చర్య అని, తక్షణమే రిమాండ్ చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలని, తక్షణమే పోలీసు బలగాలను వెనక్కి పిలవాలని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొగేశ్వర్, నాయకులు సందేశ్, భారత్, కళ్యాణ్, శివ, మహేష్, దత్తు, వసంత్, కిరణ్, దీక్షిత్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో సన్నం బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1 కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి రేషన్ కార్డు పై సన్న బియ్యం పంపిణీ ని పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూతెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించింది..తెలంగాణ వ్యాప్తంగ దాదాపు 17263 రేషన్ దుకాణలలో 2 లక్షల 91 వేల రేషన్ కార్డు లకు దాదాపు లక్ష91 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిని కార్యక్రమాన్ని ఈరోజు మీ అందరి సమక్షంలో ప్రారంభం చేసుకుంటునందుకు మీ అందరి కి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు..దేశంలో ఎ రాష్ట్రంలో లేని విధంగ ఈరోజు సన్న బియ్యం పంపిణీ ప్రతి పేదవాడికి తినడానికీ సరిపోయే విధంగ సన్న బియ్యం ఇస్తున్నామని,ఉగాది పండుగ పూట మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభం చేశారు. పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,మహిళలకు %=జ% బస్సు ఉచిత ప్రయాణం,దాదాపు 60 వేల ఉద్యోగాలు,సన్న వడ్ల కు రైతులకు 500 బోనస్ , మహిళా సంఘాలకు వడ్డీలేని లేని రుణాలు ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డు ఇచ్చేకార్యక్రమం జరుగుతోంది అన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు స్కీమ్స్ ఉపయోగించుకోవాలని 50 వేల వరకు ఫ్రీ 4 లక్షలకు 70 శాతం సబ్సిడీ ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని మీ అందరి ఆశీర్వాదం తో అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామని అన్నారు.

# రేషన్ బియ్యం అందిస్తుంది కేంద్ర ప్రభుత్వమే

**- కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి, ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది..**

**- బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్..**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1:దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని , ప్రస్తుతం రేషన్ షాపుల్లో కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ. పది రూపాయలు కలిపి ఏదో ఉద్ధరించినట్టు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని , వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ విమర్శించారు. మంగళవారం రోజున కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హౌసింగ్ బోర్డ్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఈ విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలానే గొప్పలు చెప్పుకుంటూ, ప్రజలను మభ్యపెట్టేప్రయత్నంచేసిందన్నారు. వాస్తవాలు గ్రహించిన ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో కిలో బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఇస్తే , రాష్ట్ర ప్రభుత్వం. పది రూపాయలు మాత్రమే కలిపి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే అంతా తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం, ప్రచారం చేసుకోవడం పై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలతో, అవాస్తవాలతో ప్రజలను మోసం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యం అందిస్తున్న మోదీ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని , సన్న బియ్యం విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# జీవితంపై విరెక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య



గొల్లపల్లి ఎప్రిల్ 01(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో ఎనగందుల జయంతి 25 సం డిగ్రీ వరకు చదివి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నది. జయంతి గత కొన్ని రోజుల నుంచి కడుపు నొప్పితో మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో కుటుంబీకులు నిద్రిస్తున్న సమయంలో, రూమ్ లో ఐరన్ రాడు కు చున్నీతో ఉరి వేసుకొని మరణించినదని, తన మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని, తల్లి ఎనగందుల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ సతీష్ తెలిపారు తెలిపారు

# స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై పాలకులకు చిత్తశుద్ధి లేదు...

**- ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు.**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, హుజురాబాద్ /వీణవంక, ఏప్రిల్ 1.కుల గణన ఆధారంగా రాష్ట్రం లో స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఆమోదించిన బిల్లుపై పాలకులకు చిత్తశుద్ది లేదని, కేవలం రాజకీయ పబ్బం గడుపుకునే కంటి తుడుపు చర్యలు మాత్రమే నని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామా రావు ఆరోపించారు. మంగళవారం హుజురాబాద్ లో మీడియా ప్రతినిధులతో పోలాడి రామారావు మాట్లాడారు.బీసీల రిజర్వేషన్ల పై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రాష్ట్ర గవర్నర్ దగ్గర లా సెక్రటరీ, అడ్వకేట్ జనరల్ యితర న్యాయ నిపుణుల ద్వారా బలమైన డాక్యుమెంట్ తో ప్రభుత్వ పాలకులు వాదనలు వినిపించి గవర్నర్ ద్వారా ఆమోదింపజేస్తే ఇక్కడ బీసీ రిజర్వేషన్ల బిల్లు చట్ట రూపం దాల్చుదుందని ఈ చట్టం ద్వారా ముందుగా ఇక్కడ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ జారీ చేసి వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించవచ్చని రామారావు అభిప్రాయ పడ్డారు. అలా కాకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపుదామనే కాలయాపన తో కేంద్రం పై బూచీతో కుంటి సాకులు చూపడమేనని అన్నారు.గవర్నర్ ద్వారా ఆమోదింపజేసి ఇక్కడే చట్ట రూపం దాల్చిన రిజర్వేషన్లను వెంటనే ఇక్కడ స్థానిక సంస్థల్లో కేవలం గ్రామీణ ప్రాంతాలలో కాకుండా, పట్టణ ప్రాంత ఎన్నికల్లో కూడా వెంటనే అమలు చేసి ప్రభుత్వ పాలకులు నిజాయితీ గా చిత్త శుద్ధి నిరూపించుకోవాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో పాలన పడకేసిందని, కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా సకాలంలో స్తానిక ఎన్నికలు నిర్వహించనీ కారణంగా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.గవర్నర్ దగ్గర వాదనలు వినిపించక పోతే ఆయన ద్వారా కేంద్రానికి ఇట్టి బిల్లు ఇప్పట్లో చేరడం అసాధ్యమని, ఆయన న్యాయ నిపుణులతో చర్చలు జరపకుండా బిల్లుపై నిర్ణయం తీసువాలంటే ఏళ్ల తరబడి కాలయాపన జరిగి కోల్డ్ స్టోరేజ్ లో మూలన పడడం ఖాయమని నిపుణులు అభిప్రాయపుతున్నారని రామారావు అన్నారు. ఇక్కడ గవర్నర్ ద్వారా ఆమోదించి చట్ట రూపం దాల్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే ఎదురయ్యే ఇబ్బందుల పైఅవసరమైతే బలమైన డాక్యుమెంట్ల ద్వారా కోర్టుల్లో ప్రభుత్వం వాదించ వచ్చని అప్పటికే సమస్య పరిష్కారం కాకుంటే కేంద్ర ప్రభుత్వానికి పంపి బీసీ రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేయాలని రామారావు సూచించారు.దేశవ్యాప్తంగా 2011 లో నిర్వహించిన కుల గణన లెక్కలు కేంద్రం బయట పెట్టీ అట్టి కులగనణ ఆధారంగా దేశవ్యాప్తంగా బీసీ లకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించి చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం నిజాయితీని చాటాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై డిల్లీలో ఆందోళన చేస్తే సమంజసంగా ఉంటుందన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి..



గంగాధర, (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1) : గంగాధర మండలం కురిక్యల గ్రామంలో ఒగ్గరి ప్రశాంత్, అనే కౌలు రైతు మంగళవారం ఉదయం 6 గంటలకు పంట పొలానికి వెళ్ళి కరెంట్ మోటార్ ను ఆన్ చేసే సమయంలో విద్యుత్ షాక్ కొట్టి మరణించాడు. అతని భార్య ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# కొండపాకలో గీత కార్మికునికి తీవ్ర గాయాలు..

**- సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 1.వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన మ్యాడగోని మొగిలి (55) మార్చి31 సోమవారం ఉదయం 11 గంటలకు వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడిపోగా, అతనికి తీవ్రమైన దెబ్బలు తగిలినాయని,చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోవడం జరిగిందని, వీణవంక సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ..గీత వృత్తి పైన ఆధారపడి జీవించే ఒక నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి చెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉన్నాడని, కుటుంబ పోషణ కొరకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం అందించాలన్నారు.

# మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్1సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామములోని మున్నూరుకాపు సంఘం నూతన అధ్యక్షుడు ఆరే గంగారాం , ఉపాధ్యక్షులు కుసరి పోసమల్లు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పోసమల్లు,గంగారాం మాట్లాడుతూ మున్నూరుకాపు పెంబట్ల సంఘం అబివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తాను అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంగం అధ్యక్షుడు ఆరే గంగారాం, కుసరి పోసమల్లు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి 50 కిలోల బియ్యం అందజేసిన మంద రవీందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,ఏప్రిల్ 1.వీణవంక మండలం, దేశాయిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మంద వీరారెడ్డి, మంద రాజిరెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారుడు మంద రవీందర్ రెడ్డి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు నిరుపేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రతినిత్యం మేము చూస్తున్నామని మా వంతుగా వారికి 50 కిలోల బియ్యం అందజేసినామని అమ్మ ఫౌండేషన్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక, అధ్యక్షులు, కవి,గాయకులు, గోనెల గళం యూట్యూబ్ ఛానల్ అధినేత గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. గత 11 నెలలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నామని మాకు సహకరిస్తున్న దాతలందరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్ ,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, సభ్యులు అర్సం రాజయ్య,గంధం సుమన్, రాయణవేణి రాజు, రాజమల్లు, మోరె రవిందర్, ఎల్కపెల్లి నరేష్, నిమ్మల సదయ్యులు పాల్గొన్నారు.

# బొంతల రాజేష్ ఆధ్వర్యంలో" జై భీమ్ జై బాబు జై సమ్మిదాన్ " నినాదంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి బాట

**- రామగుండం నియోజకవర్గంలో 50 డివిజన్ల అధ్యక్షులతో సమావేశం**

గోదావరిఖని:ఏప్రిల్ 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఈరోజు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రామగుండం నియోజకవర్గ 50 డివిజన్ల అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్.అనంతరం బొంతల రాజేష్ మాట్లాడుతూ జై భీమ్, జై బాపు .జై సమ్మిదాన్ అనే నినాదంతో మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు మహిళా నాయకురాళ్లు డివిజన్ అధ్యక్షులు అందరూ మమేకమై అన్ని డివిజన్లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని డివిజన్లో తిరుగుతూ ప్రతి ఒక్కరూ ఇంటిలో ఉన్న వారి ఫోన్ నెంబర్లు



తీసుకొని ప్రతి ఒక్క సోదర సోదరమణులు.చదువుకున్న వారి యొక్క డాటా ను ఇచ్చిన పేపర్లో రాసి ఇవ్వగలరని ప్రతి ఒక్కరిని విన్నపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం...

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్నబియ్యం పథకం**

**-యాచారం మండల ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వన్నాడపు శ్రీకాంత్**



యాచారం ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక):-సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం అని యాచారం మండల ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వన్నాడపు శ్రీకాంత్ అన్నారు.దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది అన్నారు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ది ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని అన్నారు.రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- యూనివర్సిటీల భూముల జోలికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం**

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం రోజున ఉదయం 4 గంటల ప్రాంతంలో రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లోకి తరలించారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం



చూస్తుందన్నారు విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్లలో ఘనంగా సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

మంచాల ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరం లాంటిదని పేదలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఆరుట్ల గ్రామంలోని మూడు రేషన్ షాపుల వద్ద లబ్దిదారులకు స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు చేసుకుంటూ సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల వల్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ ఎంపిటీసీలు కావలి శ్రీనివాస్,లాలగారి



శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా,బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,కోరే బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,ఎన్నిదుల సురేష్,వస్పరి కుమార్,సుంకరి ప్రవీణ్,మద్దెల గోపాల్,దాసరమోని అశోక్,భాస్కర్,రైనా,ఎండి అశ్రఫ్,కావలి దర్శన్,ఇంద్రోజు సుకేశ్వర్,గడ్డం సత్తయ్య,గడ్డం మల్లేష్,మారగోని శివ,ఎన్నిదుల మహేష్,డాక్టర్ దశరథ,ఎండి జాఫర్,ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# 72 సం, వృద్ధురాలు ఆత్మహత్య...

గొల్లపల్లి ఎప్రిల్ 01(తెలంగాణా పత్రిక) గొల్లపల్లి మండలము లోని గోవింద పల్లె గ్రామానికి చెందిన చెందిన బింగి వెంకటమ్మ 72 సం వృద్ధురాలు కొంతకాలం నుండి థైరాయిడ్ షుగర్ సంబంధిత వ్యాధులతో బాధ పడుతూ డాక్టర్ల సలహా మేరకు మందులు వాడుతున్నప్పటికీ 20 రోజుల క్రితం వెంకటమ్మకు కడుపులో నొప్పి రాగా, కొడుకు ప్రైవేట్ హాస్పిటల్ చూపించగా, వైద్యులు ఆమెకు కడుపులో క్యాన్సర్ అని చెప్పగా, మెరుగైన వైద్యం కోసం చల్మెడ ఆనందరావు హాస్పిటల్ చేర్పించారు మంగళవారం రోజున డాక్టర్లు ఆపరేషన్ చేస్తామని చెప్పగా, ఆపరేషన్ కు భయపడి, వెంకటమ్మ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తెల్లవారుజామున గోవింద్ పల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావిలో పడి మృతి చెందిందని మృతురాలి



కొడుకు బింగి వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# రామంజపూర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గడ్డం శేఖర్ యాదవ్...

శంషాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 01, తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నాడు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా పేద ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేణికుంట శంకర్ రాష్ట్ర స్థాయి బీడీ కార్మిక సంఘం కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక..

గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1)తెలంగాణ స్టేట్ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రేణి కుంట శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గతంలో గంగాధర మండలంగర్శకుర్తికి చెందిన బీడీ కార్మిక సంఘం మండల నాయకుడిగా మరియు జిల్లా కార్యదర్శిగా



పనిచేసిన ఇతనిని సంఘం గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యత ఇవ్వడం జరిగింది పలువురుమహిళాలు కార్మికులు అభినందనలు తెలిపారు, రేణి కుంట శంకర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకుగాను జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతు బీడీ కార్మిక సంఘం కు బీడీ కార్మికుల సేవ చేస్తానని తెలియజేశారు

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థుల భూములు అమ్మడం సిగ్గుచేటు...

**- కే వై ప్రణయ్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు.**

శంషాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 01,తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ ను సిపిఎం జిల్లా అధ్యక్షుడు నీరటి మల్లేష్ ను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం అరెస్టులు చేయిస్తుందని తీవ్రంగా మండిపడ్డారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురులప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ అన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ, సి పిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్




రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థుల భూములు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సామెల్, పవన్ కుమార్, విజయ్ తదితరులు ఉన్నారు.

# ఎల్బాక లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...



**- సన్న బియ్యం పంపిణీ.. సకలజనుల్లో ఆనందం..**

**- జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్. నల్లగొని సతీష్ గౌడ్.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 1. వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించగా,వీణవంక ఎల్బాక, మల్లారెడ్డి పల్లి గ్రామాలలో సన్న బియ్యం పంపణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కన్నుల పండుగవలే జరిపారు. ఎల్బాక గ్రామంలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని



చేయడం జరిగింది. అనంతరం రేషన్ షాపులలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమనికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాన్ని వేగంగా అమలు చేస్తుందని, పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం హర్షనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని, పేదల గుండె చప్పుడే కాంగ్రెస్ అని, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు ఉచిత బస్సు, మహిళా సాధికారత పై రుణాలు, ఇలాంటి పథకాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా ప్రభుత్వమే కాంగ్రెస్ అని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ఎల్బాక గ్రామంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్, గ్రామసభ అధ్యక్షులు తోకల సంపత్ రెడ్డి, మాడ కొండల్ రెడ్డి, డానియల్ , రవీందర్ రెడ్డి, రమేష్, పోలు రాకేష్, కిషోర్, మల్లారెడ్డి, కుమార్, రాజిరెడ్డి, రజిత, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటిసి యాదయ్యని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం తొమ్మిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య తల్లి నాగిళ్ల లక్ష్మమ్మ ఇటీవల కాలంలో మరణించగా, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యాదయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు, కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, నాయకులు నాగిళ్ళ వెంకటేష్, విలేజ్ ప్రెసిడెంట్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఫైజాన్, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, యాదగిరి, భాస్కర్, కృష్ణ, మంగలి కృష్ణ, కావాలి రాములు, బాలయ్య తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలి కంచె 400,అని తీసుకున్న నిర్ణయాన్ని వెన్నక్కు తీసుకోవాలి..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్ధులకు మద్దతుగా విశ్వవిద్యాలయ ప్రాంగణం లో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా (ఏ ఐ ఎస్ఎఫ్) శేరిలింగంపల్లి మండల సెక్రటరీ ధర్మ తేజ్, మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, ప్రజాపాలన పెరూతో అధికారం లోకి వచ్చి ప్రజలను వచించే కార్యక్రమాలు చేస్తున్నాడు అని విమర్శించారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమలను అమ్మకానికి పెట్టడం హేయమైన పని అడ్డు అదుపులేని లేని హామీలు ఇచ్చి హామీలను నెరవేర్చుకోవడానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై కన్నేసి అక్కడ ఉన్న వన్యప్రాణులపై కనీసా మానవత్వం లేకుండా జేసీబీ లు పెట్టి చదును చేపిస్తూ అడ్డు మాట్లాడిన విశ్వవిద్యాలయ విద్యార్ధులను అరెస్ట్ చేస్తూ కెసిఆర్ ను మించిన నిరాకుశత్వాన్ని ప్రదర్శున్నారు విద్యార్ధుల న్యాయమైన డిమాండ్ పరిగణనలో తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం గచ్చిబౌలి కంచె 400,అని తీసుకున్న నిర్ణయాన్ని వెన్నక్కు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ విద్యార్థులకు మద్దతుగా నిలిచి నా. టి నితీష్, ఏ ఐ ఎస్ ఎఫ్ ప్రెసిడెంట్. ధర్మ తేజ్, ఏ ఐ ఎస్ ఎఫ్ సెక్రటరీ..

## పెద్ద తుప్పర తండాలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర తండా గ్రామంలో శంషాబాద్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్,స్వత్విక్ తండ్రిగారైన కీర్తిశేషులు మాజీ సర్పంచ్ నర్సింగ్ నాయక్ ప్రథమ సంవత్సరం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తో కలిసి శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, యువకులు క్రీడలలో పాల్గొని శరీర దృఢత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాములు నాయక్, బంగారం కుమార్,సురేష్ గౌడ్,రవి నాయక్ ,రాకేష్,వినోద్, వర్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్యూసీకి భారీగా చేరుకున్న బీజేవైఎం నాయకులు

**- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో విజయవంతమైన "చలో %ఎజఖ%"**


**- యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం నిరసన ప్రదర్శన**

**- బీజేవైఎం నాయకులపై పోలీసుల లాటీ చార్జ్, దాడి**

**- "కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని ప్రణాళికలు చేస్తున్నది"సెవెళ్ళ మహేందర్:**

**- భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతాం**

తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా బ్యూరోతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తున్న భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) శుక్రవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో (%ఎజఖ%) నిరసన ప్రదర్శన నిర్వహించింది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, యూనివర్సిటీ భూములను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరారు. "చలో %ఎజఖ%" కార్యక్రమాన్ని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని ప్రణాళికలు చేస్తున్నది. దీనికి విరుద్ధంగా భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైనా చేయడానికి సిద్ధంగా ఉంది" అని స్పష్టం చేశారు. బీజేవైఎం



కార్యకర్తలపై పోలీసుల లాటీ చార్జ్, యూనివర్సిటీ ప్రాంగణంలో బీజేవైఎం కార్యకర్తలపై పోలీసులు లాటీ చార్జ్ చేసి, దాడి చేసిన సంఘటన సంభవించింది. దీనిపై స్పందిస్తూ, బీజేవైఎం నాయకులు ఈ చర్యను "సిగ్గుచేటు" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని, బీజేవైఎం తెలంగాణ నేతృత్వం యూనివర్సిటీ భూములను కాపాడుకోవడానికి మరిన్ని ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు,సెవెళ్ళ మహేందర్ తెలియజేశారు.

# శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం...

**- ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల నిరసన పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నది..**

**- ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే ప్రజా పాలననా..**

**- నియంతల వ్యవహరిస్తే కేసీఆర్ కి పట్టిన గతే మీకు పడుతుంది..**

**- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు, వన్యప్రాణులకు హాని కల్పించే ప్రభుత్వ చర్యలను - బిజెపి పార్టీ నిలదీస్తుంది.. రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస రెడ్డి..**

**- ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా..**

**- హామీలు కొండంత అమలు చేయడంలో గోరంత.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..**

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని.. లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుంది.. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 01,(తెలంగాణ పత్రిక)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు పాటుపడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకోవడం,యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకించడం కోసం బయలుదేరిన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, బీజేవైయం నాయకులు,ప్రజా ప్రతినిధులకు సంఘీభావం తెలిపేందుకు ప్రయత్నించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ని ప్రభుత్వం గోపనపల్లిలో వారి నివాసాల్లో ప్రభుత్వం హౌస్ అరెస్టు దురదృష్టకరమైన చర్య. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ







ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకం ప్రయత్నాలను అడ్డుకున్న విద్యార్థులను ఉగాది పండగ రోజున అక్రమంగా నిర్బంధించడం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం పడుతున్నది. ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం బట్టబయలైంది. అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నది. వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి. గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400










ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది తెలిపారు. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది. ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా. విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభం

**- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**

**- రామాంజపూర్‌లో ఉచిత సన్నబియ్యం పంపిణీ ప్రారంభం**

**- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభోత్సవం**

**- పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - గడ్డం శేఖర్ యాదవ్**

**- తెలంగాణలో కాంగ్రెస్ హామీలు నెరవేరుతున్నాయి - జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

తెలంగాణ పత్రిక/రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం, రామాంజపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి తో కలిసి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ పేద ప్రజలకు సన్నబియ్యం అందించడం వారి జీవితాలలో ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో ఉచిత సన్నబియ్యం పథకం కీలక పాత్ర పోషిస్తుందని, తెలంగాణ ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికీ సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, హమాలీలు,




కార్మికులు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాష్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01 తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉగాది పండుగ చరిత్ర పుటలో నిలిచిపోతుందని అన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో మన సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ నార్సింగ్ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా , మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ మురళి తాజ్ బాబా, కోఆప్షన్ సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# నేడు జంతర్ మంతర్ ఢిల్లీలో బీసీల మహా ధర్నా

## -మంత్రి, టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే.



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 01, తెలంగాణ పత్రికపత్రిక..పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీల రిజర్వేషన్లు పెంచే విధంగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం (నేడు) జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమానికి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శ్రీహరి, ఇతర బిసి ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిల్లీ బలయడేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో బిసిలకు 42 రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో నేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పెద్దఎత్తున్న పాల్గొని విజయశంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

# రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి-ఏప్రిల్ 01:- బోథ్,ఇచ్చోడ మండలం లోని కోకస్ మన్నూరు గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల ఉపాధ్యక్షుడు గోపుల శివకుమార్ మాట్లాడుతూ.. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆడే మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, మాజీ సర్పంచ్ బత్తులగంగారాం, నరాల శ్రీనివాస్, కృష్ణంరాజు,రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ పోషణ అందించడమే రాష్ట్ర ప్రభుత్వ

# ధ్యేయం సోనాల మండల కాంగ్రెస్ నాయకులు





తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి -ఏప్రిల్ 01 బోథ్,సోనాల మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా సోనాల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఎక్కడలేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం లాంటిదని పెద్దోడితో సమానంగా పేద ప్రజలు కూడా సన్న బియ్యం తోనే పోషణ అందించాల్లన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చిందని ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి, పౌర సరఫరాల మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి,అదిలాబాద్ ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్కకి అలాగే బోథ్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల,బీసీ సెల్ అధ్యక్షులు భోజన్న సీనియర్ నాయకులు గాజుల పోతన్న , గంగారెడ్డి, పోశెట్టి, విజయ్ భాస్కర్ రెడ్డి,కసిరె పోతన్న,రామాయ్ రాము , మాజీ సర్పంచ్ నరోత్తమ్ రెడ్డి సాగర్, బా శెట్టి సుదర్శన్, అమృత రావు పాటిల్ , చిలుకూరి నరేందర్,సద్దాం,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధి దారులకు రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం



తెలంగాణ పత్రిక-బోథ్ఆర్సి- ఏప్రిల్ 01:- బోథ్,ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక 2 వ రేషన్ షాప్ లో ఇచ్చోడ మండల తాసిల్దార్ సత్యనారాయణ రావు చే ప్రారంభించబడింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురం కోటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ధనిక వర్గాలు అని తారతమ్యం లేకుండా పేదలకు సన్నబియ్యం మంగళవారం ఏప్రిల్ 01వ తేదీ నుండి పంపిణి చేయడం ఒక గొప్ప విషయం అని..పేద కుటుంబాలు కూడా చక్కటి లబ్ధి పొంది సన్నబియ్యం ఉపయోగించుకోవాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కళ్లెం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలై జాకు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేషారావు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు..తాజా మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్.. విడిసి కమిటీ నాయకులు రేషన్ కార్డు లబ్ధి దారులు పాల్గొన్నారు...

# ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే...



బోథ్,ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అర్ధరాత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఓ రోగి ఆరోగ్యం కొంత విషమంగా ఉండటంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం ఆ రోగిని అంబులెన్స్ ద్వారా ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి రోగుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, వైస్ చైర్మన్ మారుతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి- ఏప్రిల్ 01 :- బోథ్,ఆదిలాబాద్ ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల ఆధ్వర్యంలో మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో 32వ షాప్ నంబర్ లో సన్నబియ్యం కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు.సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. అటు మావలలో సన్న బియ్యం పంపిణీ నీ మావల మండల అధ్యక్షుడు ధర్మపురి శేఖర్ ఆధ్వర్యంలో షాప్ నెంబర్ 7 లో ప్రారంభం చేయగా రేషన్ కార్డు లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తామని కేవలం హామీలతో సరిపెట్టిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని మండల అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇందులో ఆ అధికారులు ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1 దండేపల్లి దండేపల్లి మండలం రాజుగూడ గ్రామపంచాయతీ జైతుగూడకు చెందిన బోయిడి లక్ష్మి ఐదు రోజుల కృతం అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,తాళ్లపేట మాజీ ఎంపీటీసీ కంది సతీష్ కుమార్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి కుటుంబ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త బోయిడి. కన్నయ్యకు 4000/- నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతు ఆపదలో ఉన్నా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నక జంగు, మాజీ సర్పంచ్ కాంతారావు, కుందారపు చంద్రయ్య, మారినేని రవీందర్, రాజన్న, బట్టు రాజన్న, భీమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బుధవారం భైంసా ఎస్పీ కార్యాలయంలో పిర్యాదుదారులకి అందుబాటులో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక ఏప్రిల్ 01:- నేడు అనగా బుధవారం రోజున 02/04/2025ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ భైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు. భైంసా సబ్ డివిజన్ లో ఉన్నటువంటి పిర్యాదు దారులు ఎస్పీకి నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.

# దండేపల్లి మండల గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ





## - తెలంగాణ లో ఈ పథకం దేశానికే ఆదర్శం అంటున్న జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 1 దండేపల్లి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశానుసారం దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ షాపులలో సన్న బియ్యం పథకం అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగారాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అమలు పథకాన్ని దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని కొనియాడారు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాలన దక్షితతో రాష్ట్రంలోనే మంచిర్యాల నియోజకవర్గం మొదటి స్థానం లో నిలుస్తుంది అని అన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల కళ్ళలో ఆనందం నింపిందని అన్నారు. ఈ సందర్భంగా దండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు గ్రామ గ్రామాన ప్రజలు ఇట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం ఇన్చార్జులుగా లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చాంద్ మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ జాబు కాంతారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాండ్ల విజయ్ కట్కూరి రాజన్న దండేపల్లి మండలం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,,

# సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 01:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో ఖానాపూర్ మండల కేంద్రంలో వెడ్మ బొజ్జు పటేల్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డ్ దారులకు అందించారు. ఎమ్మెల్యే తో పాటు అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల వద్ద సంబరాలు



మందమర్రి టౌన్ ఏప్రిల్01 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ ఏరియాలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాప్ వద్ద నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొత్తుకు సుదర్శన్ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఎంతోమంది సీఎంలు వచ్చి పోయారు కానీ ఏ సీఎం కూడా సన్నబియ్యం ఇవ్వలేదని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి మాట నిలుపుకున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పుల్లూరి లక్ష్మణ్,గడ్డం రజిని,మంకు రమేష్,నెరవేట్ల శ్రీనివాస్,మంద తిరుమల్ రెడ్డి,ఎండి సుకూర్,జమీల్, రాజు,రాచర్ల రవి,బుర్ర ఆంజనేయులు,సోతుకు ఉదయ్,సట్ల సంతోష్, రాచర్ల గణేష్,రాయబారపు కిరణ్,మాయ తిరుపతి, బండి శంకర్,వీరన్న, నరసయ్య రావుల శ్రీనివాస్,రాజయ్య లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణార్థం శబరి మాత భక్తుల పాదయాత్రకు స్వాగత పలికిన బలరాం జాదవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 01:-బోథ్,నేరడిగొండ మండలం ధార్మిక్ నగర్ నందు శ్రీరామనవమి పురస్కరించుకొని ప్రతియేట బోథ్ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన శబరి మాత భక్తులు నిర్వహించే పాదయాత్రలో మార్గమధ్యంలోని బలరాం జాదవ్ ఇంట్లో సేదతీరారు.లోక కళ్యాణార్థం భక్తులు కాలినడకన కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో వెలసిన శబరిమాత ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారి ఆశిస్సులు పొందుతారు.ఎప్పటిలాగానే ఈసారి కూడా వీరికి తెలంగాణరాష్ట్ర అధ్యాపకసంఘం ప్రధానకార్యదర్శి బలరాం జాదవ్ తన స్వగ్రామంలో పండ్లు,మజ్జిగతో తేనేటివిందు ఏర్పాటు చేసారు.దాదాపు 300 మంది భక్తులు బలరాం ఇంట్లో సేదదీరిన తరువాత వారితో పాటు తానుకూడా కొద్ది దూరం అడుగులో అడుగు వేసారు.శబరిమాత చిన్న నాటి నుండే రాముని మీద మక్కువతో పాటలు పాడేదని,రాముని మార్గంలోనే నడవాలని భక్తులకు హితబోధ చేసేదని అందుకే శబరమ్మ రామ భక్తురాలిగా పేరుగాంచిందని మాట్లాడుకుంటు వారికి వీడ్కోలు పలికారు.బలరాంకు తమపై ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు.

# సన్నబియ్యం పంపిణిలో కేంద్రానిదే 90%వాటా

- ఎమ్మెల్యే రామారావు పాటిల్
- ఇస్తానన్న నల్లడబ్బు 15లక్షలు ముందు ప్రజలకి ఇవ్వండి-మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్
- ముధోల్ బీజేపీ-కాంగ్రెస్ పార్టీల పరస్పర మాటలు
- సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఇరుపార్టీల నాయకులు









నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉగాది పండగ సందర్భంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి రేషన్ కార్డ్ దారులకి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపిన విషయం అందరికీ తెలిసిందే.. అందులో భాగంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పేదలకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి మంగళవారం ఉదయమే నియోజకవర్గాల వారిగా మరియు మండల వారీగాను గ్రామాలలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు మరోవైపు నాయకులు ప్రారంభించారు. ఇదే కార్యక్రమం నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని భైంసా పట్టణంలోని అనసూయ పవర్ నగర్ కాలనీలో సన్న బియ్యం కార్యక్రమాన్ని అధికారులు, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పాటిల్ పలువురు అధికారులతో పాటు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య కార్యక్రమం ప్రారంభమైంది. అక్కడి వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ. సన్న బియ్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ స్థలంలో సమావేశం సైతం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రామారావు పాటిల్ మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయడం శుభసూచికమని తెలుపుతూనే ఇందులో కేంద్రం వాటా 90% ఉందని మిగిలిన 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. అలా సమావేశంలో బిజెపి పార్టీ నుండి ఎన్నికైన ఎమ్మెల్యే రామారావు పాటిల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాల విషయంలో వెనకడిగేస్తోందని అందుకు కారణం హామీలలో ఇప్పటివరకు సరైన రీతిలో రైతులకు రుణాల చెల్లింపు ప్రక్రియ జరగలేకపోవడం 4000 రూపాయల పెన్షన్ సైతం అందించలేకపోవడం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలకి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తాం అనే పలు అంశాలను లేవనెత్తారు. అందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. భైంసా పట్టణ అభివృద్ధి కొరకు 16 కోట్ల రూపాయలను తీసుకొచ్చానని త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆ సమావేశంలో పాల్గొన్న ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పాటిల్ సైతం మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే నల్లధనాన్ని దేశ ప్రజలకి పంచుతామని హామీ ఇచ్చిన వారు మూడుసార్లు ఎన్నికైనప్పటికీ ఇప్పటికీ జన్ ధన్ ఖాతాలలో వేయాల్సిన 15 లక్షల రూపాయలు ఎందుకు వేయడం లేదో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మూడుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ దేశ ప్రజలకి అందాల్సిన నల్లధనం డబ్బులు ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదు చెప్పాలన్నారు. దేశాన్ని పరిపాలించే పార్టీ ఇచ్చిన మాట మీద కట్టుబడి లేకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అలాంటిది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పోతూ ఉంటే ప్రజలు గమనిస్తున్నారు అన్న విషయం మరిచిపోవద్దని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకి చేరువై అభివృద్ధి పనులను ప్రజల వద్దకు చేర్చే ప్రయత్నం తప్పకుండా తన వంతు బాధ్యతగా చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నారాయణరావు పాటిల్ అదే సమావేశంలో అనడం చర్చనీయాంశమైన అంశంగా పలువురు చర్చించుకుంటున్నారు. హాలో సమావేశం పూర్తయ్యాక ఎక్కడి వారు అక్కడికి వెళ్లి పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఒకటిగా పేదలకు సన్నబియ్యం అందించాలని ఉద్దేశంతో ఏప్రిల్ ఒకటి నుండి మొదలుపెట్టిన ఈ కార్యక్రమం రానున్న రోజుల్లో పేద ప్రజల పార్టీగా కాంగ్రెస్ పార్టీ అన్ని పథకాలను అందిస్తుందని అందుకు తన వంతుగా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అంతకు మునుపు ఎమ్మెల్యే రామారావు పార్టీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకం ఉంచి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తారని నమ్మకంతోనే తనను గెలిపించుకున్నారని అందుకు తప్పకుండా ప్రజలకు ఒక ఎమ్మెల్యేగా తన వంతు బాధ్యతగా పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం సన్నబియాన్ని పంపిణీ చేసి ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు అక్కడి నుండి వెళ్లిపోయారు. కానీ అక్కడే ఉండి గమనించిన మరికొంతమంది పలు సంఘాల నాయకులు స్పందిస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం పేదోని దగ్గరే లాక్కుని మళ్ళీ పేదలకే పంచుతున్నట్లు చేసి గొప్పలు చెప్పుకోవడం దేనికని అదే సోషల్ మీడియాలో బహిరంగంగానే తమలోని ఆలోచనలను ప్రజలతో పంచుకునే ప్రయత్నం చేశారు. ఏదేమైనాప్పటికీ ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు కావడంతో పేదల్లో ఆనందం మొదలైందని సన్నబియ్యాన్ని అందుకున్న పలువురు అంటున్నారు. మరోవైపు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందుకున్న ప్రజలు డబ్బులు చెల్లించి ప్రజల నుండి సన్నబియ్యాన్ని సైతం కొనుగోలు చేసే ప్రమాదం లేకపోలేనందున సన్నబియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దళారుల చేతికి అందకుండా ఉండేలా ఎవరు రేషన్ బియ్యాన్ని అమ్మ వద్దని అధికారులు తెలుపుతున్నారు.

# చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

- రాయపూర్ కాండ్లీలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో మోతిరాం
- పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 01 (తెలంగాణ పత్రిక): ఉగాది పర్వదినాన రాష్ట్రం లో తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టటం జరిగింది అదే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పథకం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలిసి ప్రజాపాలనలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఇదివరకు రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యానికి బదులు ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. దీంతో ఈనెల ఏప్రిల్ 1 నుంచి ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లిలోని చౌక ధరల దుకాణంలో స్థానిక ఎమ్మార్వో మోతీరామ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమ్మది షఫీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు కానీ సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అమలవుతున్నాయని కొనియాడారు. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దొడ్డు బియ్యం తినడానికి ప్రజలు ఎవరు ఆసక్తి చూపకపోవడమే కాకుండా కొందరు అక్రమార్కులు వాటిని దొడ్డు దారిన అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న విషయాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గ్రహించి ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పేద ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని కొనియాడారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్ష ప్రసాద్, రేషన్ షాపు డీలర్ సాయరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణ, గిర్దావర్ ప్రమోద్ మాజీ సర్పంచ్ భూమన్న, మాజీ ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు నాలం గంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లింగాపూర్ సేవాలాల్ భక్తులు మాలా ధారుల పూజా కార్యక్రమం





కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ ఏప్రిల్ 01,తెలంగాణ పత్రిక లింగాపూర్ మండల కేంద్రంలో శ్రీ జగదంబా దేవి మందిరం లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష మాలా ధారులు 151 మంది తో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు జగదంబా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1993 నుండి ఎంతో చరిత్ర కలిగిన శ్రీ సంత్ సేవాలాల్ దీక్ష యావత్ భారత్ దేశంలో లో ఉన్నా బంజారాలు ఎంతో ప్రతిష్ట తో పాటిస్తూ వస్తున్నారు,దీక్ష గురూ శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో మహా శివ రాత్రి రోజు మొదలు అయ్యే ఈ దిక్ష శ్రీ రామనవమి తో ముగుస్తుంది,అదే విధంగా ఉగాది పర్వ దినానా శంకర్ లొద్ది లో ప్రత్యేక పూజా కార్యక్రమం దీక్ష గురూ శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పిదప పాదయాత్ర (దళ్ )పోవరా దేవి మహారాష్ట్ర వరకు సేవాలాల్ దీక్ష ధారులు నడచి వెళ్లి శ్రీరామనవమి రోజు తమ ఉపవాసం దీక్ష విరమింప చేస్తారు. అదే విధంగా కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని లింగాపూర్ మండల్ కేంద్రం లో ఈసారి భారీ ఎత్తున చిన్న పేద్ద తేడా లేకుండా శ్రీ సంత్ సేవాలాల్ దీక్ష మాలా ధారణ చేయడం ఎంతో సంతోషకరం అని ఏఐబిఎస్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు - రాథోడ్ రవీందర్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బంజారా సమాజం లో అందరిని భక్తి మార్గంలో దిశా నిర్దేశం చేయడానికి దీక్ష గురూ శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ తన జీవితాన్ని సమాజం కోసం అంకితం చేసారని బంజారా యువకులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి దీక్ష గురూ శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ ఆసిస్సులు తో సద్మార్గంలో నడవాలని బంజారా జాతి ఐక్యత తో అన్ని రంగాలో ముందుకు వెళ్లాలని చెప్పారు, అనంతరం లింగాపూర్ సేవాలాల్ దిక్ష ధరించిన భక్తులుకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాథోడ్ మంగులాల్ మహారాజ్, లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ రాథోడ్ సుమలత ఈశ్వర్ నాయక్, లింగాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ - రాథోడ్ శోభా బళిరాం నాయక్, ఆడే హసీరాం, జాధవ్ పృథ్వీరాజ్ , రాథోడ్ అంబాజీ , జాధవ్ భిక్కు , జాధవ్ రమేష్, జాధవ్ సత్యపాల్ , జాధవ్ విజేష్, ఆడే కవిందర్ ,ఆడే కిషన్ తదితరులు ఉన్నారు.

# రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దు





**- సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుంది**
**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- మగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

**- గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకాలు**



బోథ్,ఏప్రిల్ 1తెలంగాణ పత్రికతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే మొదటిసారి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ అట్టహాసంగా బోథ్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారనిఆనాడు సోనియా గాంధి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేశారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో సన్న బియ్యం పంపిణీ చేసి ప్రజల మనలను పొందుతుందని పేదలు తినే సన్న బియ్యం మీద రాజకీయం చేసే బిజెపి బీఆర్ఎస్ పార్టీలు వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎందుకు పంపిణీ చేయలేదు ప్రజలకు చెప్పాలని, బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రధానమంత్రి మోడీని కోరాలని డిమాండ్ చేశారు. సమీప భవిష్యత్తులో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను కూడా ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ల ద్వారా అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రార్, షేక్ నాజర్ అహ్మద్, షేక్ షాకీర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, జక్కుఅభిరెడ్డి, అడెల్లు, రహీముద్దీన్, హసీఫ్, యూసఫ్, అబుద్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం మన ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం..

**- ఈ పథకంపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు లేదు-**
**ఎంబరి గంగాధర్**



నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ అన్నారు. బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని ఉద్దేశించి సూటిగా ఒక విన్నపము అంటూ మీ బీజేపీ పార్టీ పరిపాలిస్తున్న ఏ రాష్ట్రములో కూడా సన్న బియ్యం పంపిణీ చేయని మీకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వము పంపిణీ చేస్తున్న సన్న బియ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు గాని మీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లేదని అన్నారు. కాబట్టి ఇంతటి గొప్ప సంక్షేమ పథకాలపై బురదజల్లే ప్రయత్నాలు మానుకుంటే బాగుంటుంది అని నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ అన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు కేవలం ఆఫ్ లైన్ లోనే చేయాలి

**- ఎంపిడిఓ లక్ష్మణ్**



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి -ఏప్రిల్ 01 :-రాజీవ్ యువ వికాసం కొరకు మరి గతంలో అప్లై చేసుకున్న వాళ్లు మంగళవారం వరకు అది అప్లై చేసుకోకూడదు పార్టీ శ్రేణుని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఎందుకంటే ఆన్లైన్ లో అప్లికేషన్ చేయకూడదు.ఆఫ్ లైన్ లోనే అప్లై చేసుకోవచ్చు. మంగళవారం నుంచి మొదలుపెడితే 14-4- 2025 వరకు అంటే అంబేద్కర్ జయంతి వరకు మండల ఆఫీసులు అప్లికేషన్ మండల ఆఫీస్ లో ఉంటది..గ్రామాలలో అయితే గ్రామపంచాయతీలో ఉంటుంది అని ...అప్లికేషన్ ఫామ్ తీసుకొని దానికి ఫోటో అతికించి దాంట్లో వివరాలన్నీ నింపి తర్వాత వివరాలను నింపకుంటే గ్రామం, మండల ఆఫీస్ లో హెల్ప్ డేస్ ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది.వారే అప్లికేషన్ ఫామ్ నింపి ఇస్తారు. ఈ అప్లికేషన్స్ అన్ని కూడా మండల ఆఫీసులో లేదా వాళ్ళ గ్రామపంచాయతీలో ఇస్తే వాళ్ళు తెచ్చి మల్ల మండల్ ఆఫీస్ లో ఇస్తారు దాని ద్వారా మళ్లీ మనకు టార్గెట్స్ ఇవ్వడం జరుగుతుంది దాన్ని స్క్రూటీనీ చేసిన తర్వాత 15 ౦4- 2025 నుంచి 15-05- 2025 వరకు అంటే దాదాపు 1 నెల రోజులు వరకు దాన్ని స్క్రుటిని చేసి డిఆర్డిఓ ఆఫీస్ కు పంపించడం జరుగుతుంది. ఎవరైతే ఆసక్తి గల వారు వారి ఇన్కాం సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ,రేషన్ కార్డు... రేషన్ కార్డు లేకపోతే ఇన్కమ్ సర్టిఫికెట్ పెట్టవచ్చు... ఇన్కమ్ సర్టిఫికెట్ లేకపోతే భయపడవద్దు...రేషన్ కార్డు పెట్టవచ్చు...ఎవరైనా రైతులు దరఖాస్తు చేసుకొని ఉంటే పట్టా పాస్ బుక్ పెట్టవచ్చు..బ్యాంకు డిటైల్స్ ఇవన్నీ డాక్యుమెంట్లు పెట్టి మండల ఆఫీస్ లోనైనా.. గ్రామపంచాయతీలోనైనా అప్లై చేసుకోవాలి.. గ్రామపంచాయతీలో అప్లై చేసుకున్న తర్వాత దరఖాస్తులన్నీ సంబంధిత సెక్రటరీ మండల్ ఆఫీస్ కు తీసుకొని వస్తాడు...మండల్ ఆఫీస్ లో తగినన్ని అప్లికేషన్ ఫామ్స్ దొరుకుతాయని కాబట్టి బయట ఎవరు కూడా అప్లై చేయవద్దని ఓన్లీ ఆఫ్ లైన్ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని... మండల ఆఫీస్ లో ఒకరోజు క్యాస్ట్ వైస్ వారిగా కుల సంఘాలతో ఎంఆర్ఓ ఆఫీస్ లో అయినా సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇది అవగాహన కోసం..మరియు గతం లో అప్లికేషన్ చేసుకున్నవారికి తమ తమ అప్లికేషన్ ను మాడిఫై చేసుకోవడానికి మార్చుకోవడానికి ఆప్షన్ కూడా ఇవ్వడం జరిగింది..ఒకే ఆప్షన్ ను అందరు అప్లై చేసుకోవచ్చు యూనిట్ తక్కువగా ఉండవచ్చు కాబట్టి ఇప్పుడు మార్చుకునే అవకాశం ఉంది...అని ఇచ్చోడ ఎంపిడిఓ లక్ష్మణ్ తెలిపారు

# ఇచ్చిన హామీలను ముందు అమలుపరచండి

**- ముందు రైతుల 2 లక్షల రుణాలని పూర్తిగా మాఫీ చేయండి**
**- రైతు సంఘం నాయకులు గైని మురళి మోహన్**



నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలని కోరుతూ ముధోల్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ , తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ మాట్లాడుతున్నదొకటి చేస్తున్నది మరొకటని ఎద్దేవచేశారు. రైతులందరికీ రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేస్తామని మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని రెండు లక్షల పైగా ఉన్న రైతులందరికి కూడా రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మేము రెండు లక్షల వరకు రుణమాఫీ చేసాం. ఇక చేయడం కుదరదు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేయడంలో విఫలం అవుతున్న సర్కార్ రైతులకు ఇచ్చిన మాటను దాటివేయడం మోసగించడమే కాబట్టి రైతుల రుణాన్ని మాఫీ చేయకపోతే రైతులు పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొడిశారం సాయన్న, గైని భూమేష్, అన్నమొల్ల రాజు, సురేష్, సాయన్న, రమేష్ లు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి

**- కేవలం భూమి పూజకే పరిమితమైన వైనం**



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 1 (తెలంగాణ పత్రిక) :భారత మజీ ఉప ప్రధాని, సమతవాది,పూజ్యశ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో వెంటనే ఏర్పాటు చేయాలని గత పదకొండు సంవత్సరాలుగా భూమి పూజతోనే సరిపెట్టుకోవడం సబబుగా లేదని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మంగళవారం జరిగిన మాదిగ సంఘాల సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదిన దేశ వ్యాప్తంగా అధికారికంగా జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాలను పురస్కరించుకోని జిల్లా కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. గత పదకొండు సంవత్సరాల క్రితమే జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి చౌరస్తాలో విగ్రహం ఏర్పాటుకు అధికారికంగా భూమి పూజ చేశారని, మున్సిపల్ పాలక పక్షం సైతం ఏకగ్రీవ తీర్మానం చేసిందని, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం తీసుకవచ్చి రోజులు గడుస్తూ మూలన మగ్గుతున్న దాన్ని నెలకొల్పడంలో చలనం లేదని ఇకనైనా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని విగ్రహ ఏర్పాటులో అడ్డుతగులుతున్న అక్కడి ప్రాంత వాసులను సమన్వయం చేసి ఈనెల 5న జరగబోయే జయంతోత్సవాలకు విగ్రహం నెలకొల్పాలని అక్కడే జయంతి కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించడమైఃది. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, జయంతోత్సవాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం...

**-ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం. నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని భీమ్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ



కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపీపీ విలాస్ ,కుంట పద్మాకర్ , నీలాయిపేట మాజీ సర్పంచ్ సాయన్న ,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**- అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి**
**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు**

మెట్టుపల్లి, ఏప్రిల్ ,01,( తెలంగాణ పత్రిక) నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 14 వరకు ప్రభుత్వం పొడిగించిందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు కోరారు. మంగళవారం స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యం పెట్టుకుందని, ఈ పథకానికి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 17 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని, దరఖాస్తు కోసం రేషన్‌కార్డులేని వాళ్లకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరయ్యాయని, వీటి జారీలో సాంకేతికపరమైన ఇబ్బందులతో పాటు సిబ్బంది కొరత వల్ల తహసీల్దార్ కార్యాలయాల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఇలాంటి విషయాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం గడువు పెంచిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలుకొని గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని మండల, పురపాలక కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను భట్టి ఆదేశించారన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ ద్వారా అవగాహన కల్పించి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కోరుట్ల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రావాలని పిలుపు

**-డీసీసీ అధ్యక్షు శ్రీహరి రావుకి ఆహ్వాన పత్రిక అందుజేత**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-ఏప్రిల్ 01:- ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో గల సీతారామచంద్రస్వామి దేవస్థానం 23వ వార్షికోత్సవం, స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కి జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈనెల 6న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో వీడిసి చైర్మన్ శంకర్, కోశాధికారి లక్ష్మణ్, మాజీ



సర్పంచ్ భీమన్న, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు గజేందర్ తదితరులున్నారు.